Published from Vijayawada
PRGI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపశకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

విజయవాడ | సంపుటి:14 | సంచిక:216 | సోమవారం | డిసెంబరు 29, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Vijayawada | Vol.No.14 | Issue No.216 | Monday | 29, December 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages:12 | Rs 3\-

published from Vijayawada, Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Tirupathi Circulated at AndhraPradesh & Telangana

## దివ్యాంగుల పింఛన్లపై బ్లూ మీడియా దిగజారుడు రాతలు సిగ్గుచేటు

- అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛను ఇస్తున్నాం
- దివ్యాంగుల పింఛన్ రూ.3 వేల నుంచి రూ. 6 వేలకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబు దే
- పింఛన్ల కోసం జగన్ ప్రభుత్వం 5 ఏళ్ళలో రూ.84 వేల కోట్లు ఖర్చు చేస్తే కూటమి ప్రభుత్వం18 నెలల్లోనే రూ. 50 వేల కోట్ల ఖర్చు చేసింది
- పింఛన్ల పెంపుపై మాట తప్పి, మడమ తిప్పి దివ్యాంగులను సైతం మోసం చేసిన ఘనుడు జగన్ రెడ్డి
- మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి

2 లో





## సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్ మార్క్

- దేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా అయోధ్య
- అయోధ్యలో శ్రీరామచంద్రుణ్ని దర్శించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

2 పేజీలో

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం నాడు అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాలరాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి వెంట పలువురు నేతలు ఉన్నారు.దర్శనం అనంతరం ఆలయ నిర్వాహకులు చంద్రబాబుకు ఆల య నిర్మాణ శైలి, ఇతర విశేషాలను వివరించారు. ఆయన న ఆసక్తిగా ఆలయ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటన తనకు ఎంతో ప్రశాం తమైన, ఆధ్యా త్మిక అనుభూతిని ఇచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు.



## కల్వరి శ్రేణి జలాంతర్గామిలో ప్రయాణించిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ : కల్వరి క్లాస్ సబ్‌మెరైన్ ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం ప్రయాణించారు. త్రివిధ దళాలకు సుప్రీం కమాండర్ కూడా అయిన రాష్ట్రపతి కర్ణాటకలోని కార్వార్ నౌకాదళ స్థావరం నుండి ఈ జలాంతర్గామిలో బయలుదేరారు. రాష్ట్రపతితో పాటు నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి కూడా ఉన్నారు. కల్వరి శ్రేణి జలాంతర్గామిలో రాష్ట్రపతి ప్రయాణించడం ఇదే మొదటిసారి. గతంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కల్వరి శ్రేణి సబ్‌మెరైన్‌లో ప్రయాణించారు.



## పార్టీ నాయకులంతా ఫోకస్‌తో పనిచేయాలి



ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:- వైఎస్సార్‌సీపీ కమిటీల నిర్మాణంపై నాయకులంతా సీరియస్‌గా దృష్టిపెట్టాలని పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో జూమ్ లో మాట్లాడుతూ" ఇది ఒక స్పెషల్ డ్రైవ్ లా ముందుకు తీసుకెళ్ళాలి. అందరూ ఫోకస్‌తో పనిచేయాలి. పార్టీ కార్యక్రమాలతో పాటు కమిటీల నిర్మాణం అనేది కూడా అత్యంత ప్రాధాన్యమైనదని మన నాయకుడు జగన్ ప్రత్యేకంగా చెప్పారు. కమిటీలలో నియామకాలు నిర్మాణాత్మకంగా జరగాలి, మొక్కుబడిగా ఉండకూడదని అధినేత జగన్ చెప్పారు. ఫిబ్రవరి మొదటి వారంకల్లా కమిటీలన్నీ నియామకాలు పూర్తి అవ్వాలి.

మిగతా 2లో..

- ఫిబ్రవరి మొదటివారం కల్లా కమిటీల నియామకాలు పూర్తవ్వాలి
- డేటా ప్రొఫైలింగ్ పక్కగా జరగాలి
- కమిటీల నియామకంపై పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ టీమ్ అందుబాటులోకి వచ్చింది
- కమిటీల నియామకం కార్యక్రమం స్పెషల్ డ్రైవ్ లా ముందుకు తీసుకెళ్ళాలి
- వైఎస్సార్సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి



## కేరళలో బిజెపి ఎదుగుదలను సులభతరం చేస్తున్న కాంగ్రెస్ : విజయన్

తిరువనంతపురం : రాష్ట్రంలో బిజెపి ఎదుగుదలను కాంగ్రెస్ సులభతరం చేస్తోందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు. ఇటీవలి రాజకీయ పరిణామాలపై త్రిసూర్ జిల్లాలోని మట్టత్తూర్ పంచాయితీలో ఆదివారం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ సంస్థాగత క్షీణత బిజెపికి మార్గంగా మారిందని అన్నారు. మట్టత్తూర్‌లో ఎనిమిది మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు తమ పార్టీకి రాజీనామా చేసి, బిజెపితో చేతులు కలిపారని అన్నారు. అధ్యక్ష పదవికోసం స్వతంత్ర అభ్యర్థికి మద్దతు ఇచ్చారని అన్నారు. స్థానిక సంస్థల్లో ఎల్‌డిఎఫ్‌కి అధికారం లేకుండా చేశారని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఖర్చుతో బిజెపి అత్యధికంగా లాభపడిందని పేర్కొన్నారు. "మట్టనూర్ మోడల్" లౌకిక, ప్రగతిశీల కేరళకు కొత్తదని అన్నారు. అరుచణా ప్రదేశ్‌లో ఇదే ప్రహసనం కొనసాగిందని, ముఖ్యమంత్రితో సహా 44 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో 43 మందిపార్టీని వీడి బిజెపిలో చేరారని విజయన్ పేర్కొన్నారు. 2019లో గోవాలో, ఆ తర్వాత 2021లో పుదుచ్చేరిలో మళ్లీ అరుణాచల్ ప్రదేశ్ మోడల్‌ను పునరావృతం చేసిందని, 2019లో గోవాలో కాంగ్రెస్ పార్టీ బిజెపిలో పూర్తిగా విలీనమైందని అన్నారు.

మిగతా 2లో..

## అలిపిరి మెట్లమార్గంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ప్రారంభం

2






## సినిమాలకు గుడ్ బై...

తమిళ సూపర్‌స్టార్, 'దళపతి' విజయ్ తన సినీ జీవితానికి ముగింపు పలుకుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. పూర్తి స్థాయి రాజకీయాలపై దృష్టి పెట్టేందుకు నటన నుంచి తప్పుకుంటున్నట్లు స్పష్టం చేశారు. మలేషియాలోని కౌలాలంపూర్‌లో ఉన్న బుకిట్ జలీల్ నేషనల్ స్టేడియంలో, దాదాపు 90,000 మంది అభిమానుల మధ్య జరిగిన 'జన నాయగన్' చిత్ర ఆడియో విడుదల వేడుకలో ఆయన ఈ సంచలన ప్రకటన చేశారు.ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, ప్రజాసేవ కోసమే తాను ఈ కఠిన నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. "నా కోసం థియేటర్లలో నిలబడిన అభిమానుల కోసం, రాబోయే 30-33 ఏళ్లు నేను నిలబడతాను. ఈ విజయ్ ఫ్యాన్స్ కోసమే నేను సినిమాను వదిలేస్తున్నాను" అని ఆయన భావోద్వేగంగా ప్రసంగించారు. తన మూడు దశాబ్దాల సినీ ప్రయాణంలో అభిమానులు అండగా నిలిచారని, వారి రుణం తీర్చుకుంటా నని అన్నారు. "నేను ఇసుకతో చిన్న ఇల్లు కట్టుకుందామని సినిమాలోకి వస్తే, మీరంతా నాకు ఒక రాజమహల్ ఇచ్చారు. మీ అందరికీ నా కృతజ్ఞతలు" అని విజయ్ పేర్కొన్నారు.

2

- సినిమాలకు వీడ్కోలు పలుకుతున్నట్టు అధికారికంగా ప్రకటించిన విజయ్
- పూర్తి స్థాయి రాజకీయాలకే తన సమయం కేటాయిస్తానని వెల్లడి
- మలేషియాలో 'జన నాయగన్' ఆడియో వేడుకలో కీలక ప్రకటన
- 'జన నాయగన్' తన చివరి చిత్రమని స్పష్టం చేసిన దళపతి
- 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా TVK పార్టీతో ముందుకు

# సంపాదకీయం

## ఇంటా.. బయటా.. సవాలే! భారతీయ వలసల 'అంపశయ్య' ఆట



ముందు చూస్తే నుయ్యి.. వెనుక చూస్తే గొయ్యి.. దేశంలో తమ టాలెంట్ కు తగ్గ జాబులు లేవని వలసల బాట పడుతున్నారు మన భారతీయులు.. పోనీ విదేశాల్లో నిరూపించుకుందామంటే ఇప్పుడు వలసవాదులు ఎక్కువైపోయి ఆయా దేశాల్లోనే అసమ్మతి మొదలైంది. విదేశీయులు వద్దంటూ అమెరికా, యూరప్, కెనడాలాంటి దేశాల్లో ఆందోళనలు మొదలవుతున్నాయి. రాజకీయ నాయకులు ఈ పరిస్థితిలో చలి కాచుకుంటూ విదేశీ ఉద్యోగార్థులకు చుక్కలు చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇంట భవిష్యత్తు లేదు.. రచ్చ నిలవలేని పరిస్థితి ప్రవాస భారతీయులకు నెలకొంది.నిజంగానే ఇప్పుడు భారతదేశం నేడు ఒక వింతైన సామాజిక పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఒకవైపు దేశం ఆర్థికంగా దూసుకుపోతోందని గణాంకాలు చెబుతుంటే.. మరోవైపు లక్షలాది మంది మేధావులు, యువత దేశాన్ని వీడి పరాయి గడ్డపై పౌరసత్వం కోసం క్యూ కడుతున్నారు. మరికొందరు ఎన్నో ఆశలతో విదేశాలకు వెళ్లి, అక్కడి నిబంధనలకు బలై 'డిపోర్ట్' అవుతూ వెనుతిరుగుతున్నారు. ఈ రెండు విరుద్ధ ధోరణు లు ఒకే ప్రశ్నను సంధిస్తున్నాయి. భారతీయుడికి ఇంటా భవిష్యత్తు లేదా? బయట భద్రత లేదా? అన్న ప్రశ్న ఉదయిస్తోంది.ఏటా దాదాపు 2 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకోవడం చిన్న విషయం కాదు. ఇది కేవలం దేశం మీద ప్రేమ లేక కాదు.. మెరుగైన జీవితం కోసం చేసే ఒక అనివార్యమైన త్యాగం. అభివృద్ధి చెందిన దేశాల్లో గాలి, నీరు, ట్రాఫిక్ వంటి కనీస సౌకర్యాల నుండి సామాజిక భద్రత వరకు అన్నీ ఒక క్రమపద్ధతిలో ఉండటం ప్రధాన ఆకర్షణ. పిల్లల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్య, ఖరీదు లేని ప్రభుత్వ వైద్యం దొరికే దేశాల వైపు మధ్యతరగతి చూపు మళ్లుతోంది. కష్టానికి తగ్గ ప్రతిఫలం, డాలర్లు లేదా పౌండ్లలో ఆదాయం, రిటైర్మెంట్ తర్వాత ప్రభుత్వ ఆసరా వంటివి భారతీయులను పరాయి గడ్డకు శాశ్వత బానిసలను చేస్తున్నాయి.ఒకవైపు పౌరసత్వాలు పెరుగుతుంటే.. మరోవైపు ఈ ఏడాది దాదాపు 24,600 మంది భారతీయులు వివిధ దేశాల నుండి వెనక్కి పంపబడ్డారు. ముఖ్యంగా అమెరికా, సౌదీ అరేబియా వంటి దేశాల నుండి ఈ సంఖ్య ఎక్కువగా ఉంది. ఎలాగైనా విదేశీ గడ్డపై అడుగు పెట్టాలనే ఆత్రుతతో ఏజెంట్లను నమ్మి అక్రమంగా సరిహద్దులు దాటుతూ పట్టుబడుతున్నారు.స్టూడెంట్ వీసాపై వెళ్లి పార్ట్ టైం ఉద్యోగాల పరిమితి మించడం, లేదా విజిటర్ వీసాపై వెళ్లి పనుల్లో చేరడం వంటి కారణాలు డిపోర్టేషన్‌కు దారితీస్తున్నాయి. పెరుగుతున్న నిరుద్యోగం కారణంగా స్థానిక దేశాలు తమ పౌరులకే ప్రాధాన్యతనిస్తూ, వలసదారులపై ఉక్కుపాదం మోపుతు న్నాయి. భారతీయుల ఆశలు ఆకాశాన్ని తాకుతున్నాయి.. కానీ ప్రపంచ దేశాల తలుపులు మాత్రం ఇరుకవుతున్నాయి. ఒకప్పుడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు ఎర్రటి కార్పెట్ పరిచిన దేశాలు .. నేడు అడుగడుగునా నిబంధనల గోడలు కడుతున్నాయి. అంటే.. భారతీయుడికి ఇటు స్వదేశంలో సరైన గుర్తింపు ఉపాధి దొరకక.. అటు విదేశాల్లో చట్టబద్ధమైన రక్షణ లేక 'అంపశయ్య'పై ఉన్నట్లుగా సతమతమవుతున్నాడు. దీన్ని బట్టి చూస్తే.. వలస అనేది ఒక 'అవకాశం'గా ఉండాలి తప్ప.. అనివార్యత కాకూడదు. దేశంలోనే గౌరవప్రదమైన జీవితం, భవిష్యత్తుపై నమ్మకం కలిగినప్పుడు.. భారతీయుడు పౌరసత్వాన్ని వదులుకోవాల్సిన అవసరం ఉండదు. అలాగే చట్టబద్ధమైన వలసలను ప్రోత్సహించడం ద్వారా విదేశాల్లో భారతీయుల గౌరవాన్ని కాపాడుకోవచ్చు.

## సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్ మార్క్

అయోధ్య:- సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్ మార్క్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంచి పరిపాలనను రామరాజ్యంతోనే పోల్చుకుంటామని అన్నారు. ఆదివారం అయోధ్యలో శ్రీరాముడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అత్యుత్తమ పాలనకు రాముడి పాలనే కొలమానంగా తీసుకుంటామని అన్నారు. అయోధ్యలో నిర్మించిన రామమందిరం మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఎన్నో వివాదాల అనంతరం ఆలయం నిర్మితమై దేశ ప్రజల కల సాకారమైందన్నారు. భారత్‌లో ఆధ్యాత్మిక కేంద్రంగా అయోధ్య రామాలయం మారిందని అన్నారు. ఆలయ నిర్మాణంతో పాటు యూపీలో సుపరిపాలన అందిస్తున్న యోగీ ఆదిత్య నాథ్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. దేశంలోని ఇతర దేవాలయాలకు అయోధ్య రామాలయం మార్గదర్శకంగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. సాంకేతికంగా ముందుడుగు వేస్తున్న భారత్‌ను ఎవరూ నిలువరించలేరని స్పష్టం చేశారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంలో యూపీ, బీహార్‌లు కూడా కీలక పాత్ర పోషించాలని అన్నారు. శ్రీ రాముడి దర్శనం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో స్పందించారు. 'శ్రీ రాముడు పాటించిన విలువలు కాలానికి అతీతంగా ఎప్పు డూ స్ఫూర్తినిస్తుంటాయి. రాముడు పాటించిన విలువలు సుపరిపాలనకు నిరంతరం మార్గదర్శంగా నిలుస్తాయి. అయోధ్యలో శ్రీరామ దర్శనం నాకు నూతన శక్తిని ఇచ్చింది' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.





## దివ్యాంగుల పింఛన్లపై బ్లూ మీడియా దిగజారుడు రాతలు సిగ్గుచేటు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

దివ్యాంగుల పింఛన్లపై బ్లూ మీడియా దిగజారుడు రాతలు సిగ్గుచేటని రాష్ట్ర దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. ఆదివారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం 5 లక్షల పింఛన్లు తొలగించిందని జగన్ అండ్ కో బ్లూ మీడియా ద్వారా విష ప్రచారం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అర్హులైన ఏ ఒక్కరి పింఛను తొలగించలేదు.సదరం సర్టిఫికెట్ల పరిశీలన మాత్రమే జరుగుతోంది, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇస్తున్నాం. దివ్యాంగుల పింఛన్ రూ.3 వేల నుంచి రూ. 6 వేలకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుదే. పింఛన్ల కోసం జగన్ ప్రభుత్వం గత 5 ఏళ్ళలో రూ.84 వేల కోట్లు ఖర్చు చేస్తే కూటమి ప్రభుత్వం18 నెలల్లోనే రూ. 50 వేల కోట్ల ఖర్చు చేసింది. దివ్యాంగులకు సీఎం చంద్రబాబు నాయుడు 7 వరాలు ప్రకటించడంతో వారంతా రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తూ సంబరాలు జరుపుకుంటున్నారు. అది చూసి ఓర్వలేకనే జగన్ అండ్ కో దివ్యాంగుల పింఛన్లపై విష ప్రచారం చేస్తున్నారు. పింఛన్ల పెంపుపై నాడు మాట తప్పి దివ్యాంగులను సైతం మోసం చేసిన ఘనుడు జగన్ రెడ్డి. వైసీపీ హయాంలో అర్హులను పక్కనపెట్టి అనర్హులకు ఫేక్ సర్టిఫికెట్లతో పింఛన్లు ఇచ్చి ప్రభుత్వ సొమ్ము దిగ మింగారు. తప్పుడు రాతలు, అసత్య ప్రచారాలతో పత్రిక విలువల్ని కాలరాస్తున్న వైసీపీ బ్లూ మీడియాని ప్రజలు చీత్కరిస్తున్నారని మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## సినిమాలకు గుడ్ బై...

చెన్నై : అభిమానుల కోసం సినిమాలను వదిలివేస్తున్నట్లు ప్రముఖ నటుడు విజయ్ ప్రకటించారు. ఇటీవల ఆయన తమిళగ వెట్రి కజగం (టివికె) పార్టీని స్థాపించి రాజకీయాల్లోకి ప్రవేశించిన సంగతి తెలిసిందే. వచ్చే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. శనివారం కౌలాలంపూర్‌లో నిర్వహించిన 'జన నాయగన్' సినిమా ఆడియో లాంచ్ వేడుకలో అభిమానుల సమక్షంలో విజయ్ ఈ ప్రకటన చేశారు. "నాకోసం ఎంతో మంది అభిమానులు థియేటర్‌కి వచ్చి సినిమాలు చూశారు. రానున్న 30 ఏళ్లు వారి కోసం నేను నిలబడతాను. అభిమానులకు సేవ చేసేందుకు సినిమాల నుండి తప్పుకుంటున్నాను" అని ప్రకటించారు. "సినిమాల్లోకి వచ్చిన మొదటి రోజు నుండి అన్ని రకాల విమర్శలను ఎదుర్కొన్నాను. అది పాత కథ. కానీ నా అభిమానులు మొదటి నుండి నాకు అండగా నిలిచారు. చిన్న ఇల్లు కట్టుకోవాలనుకున్నాను, కానీ నాకు మీరు ఒక ప్యాలెస్‌ను ఇచ్చారు. అందుకే నాకు అండగా నిలిచిన అభిమానుల కోసం వారికి అండగా ఉండాలని నిర్ణయించుకున్నాను. ఈ విజయ్ కృతజ్ఞతలతో రుణం తీర్చుకుంటాడు" అంటూ కొంత భావోద్వేగానికి గురయ్యారు. "జీవితంలో విజయం సాధించాలనుకుంటే.. నీకెప్పుడూ మంచి స్నేహితులే అవసరం ఉండకపోవచ్చు. నీకు బలమైన శత్రువు అవసరం. నీ శత్రువు ఎంత బలంగా ఉంటే నువ్వు అంత స్ట్రాంగ్‌గా ఉంటావ్. నువ్వు చేసేది చిన్న సాయమైనా భవిష్యత్తులో అది ఉపయోగపడుతుంది. ఎవరినీ ఇబ్బంది పెట్టవద్దు. బాధ పెట్టవద్దు " అని అభిమానులకు సూచించారు.

ఈ సందర్భంగా జన నాయగన్' సినిమా బృందంపై విజయ్ ప్రశంసలు కురిపించారు. సంగీత దర్శకుడు అనిరుధ్ ఎప్పుడు కావాలంటే అప్పుడు సాంగ్స్, నేపథ్య సంగీతం ఇస్తుంటారని, అందుకే ఆయన్ను 'మ్యూజికల్ డిపార్ట్‌మెంటల్ స్టోర్' అని పిలుస్తుంటానని అన్నారు. హెచ్.వినోద్ సామాజిక బాధ్యత కలిగిన దర్శకుడని, ఇటువంటి మంచి సినిమాతో మా కాంబినేషన్ సెట్ అవడం ఆనందం కలిగించిందని అన్నారు. ఈ సినిమాలో మమితా బైజు పాత్ర అందరికీ గుర్తుండిపోతుందని అన్నారు. సాధారణంగా హీరో- హీరోయిన్స్ మధ్య కెమిస్ట్రీ ఉంటుందని, కానీ తన విషయంలో మాత్రం హీరోయిన్ స్థానంలో ప్రకాశ్‌రాజ్ ఉంటారని అన్నారు. 'ఘిల్లి' (2004) సినిమా నుండి తమ ప్రయాణం కొనసాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన అభిమానులతో కలిసి సెల్ఫీ తీసుకున్నారు. ఈ ఆడియో లాంచ్‌కి సుమారు 90,000 మంది హాజరయ్యారు. 'జన నాయగన్' సినిమా 2026 జనవరి 9న విడుదల కానుంది.

## అలిపిరి మెట్లమార్గంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ప్రారంభం

ప్రజాభూమిప్రతినిధి,తిరుమల:

శ్రీవారి యాత్రికుల సౌకర్యార్థం టీటీడీ అలిపిరి మెట్ల మార్గంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను నేడు ప్రారంభించింది. తిరుమల అలిపిరి మెట్లమార్గంలో 7వ మైలు వద్ద ఏర్పాటు చేసిన ఈ ఫస్ట్ ఎయిడ్ కేంద్రాన్ని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీవారి దర్శనానికి మెట్ల మార్గంలో వచ్చే యాత్రికుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడ టీటీడీ, అపోలో వైద్యులతో పాటు శిక్షణ పొందిన పారామెడికల్ బృందం సేవలందిస్తుందని తెలిపారు. ఈసీజీ యంత్రం, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్, నెబ్యులైజర్‌తో పాటు అవసరమైన మందులు కూడా అందుబాటులో ఉంటాయన్నారు.

## రెండు బైకులు ఢీ.. ఒకరు మృతి,ఒకరికి తీవ్రగాయాలు

పెద్ద దోర్నాల ప్రజా భూమి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంకటరామిరెడ్డి

నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం,ఆత్మకూరు గ్రామానికి చెందిన వి.వెంకటరామిరెడ్డి , ఎర్ర గూడూరు గ్రామానికి చెందిన నాగేశ్వర్ రెడ్డి లు మోటర్ బైక్ పై శ్రీశైలం వెళ్తుండగా పెద్ద దోర్నాల మండలం,దోర్నాల పెద్ద మూల మలుపు వద్ద శ్రీశైలం నుండి వస్తున్న బైకు,దోర్నాల వైపు నుండి శ్రీశైలం వెళ్తున్న బైకు రెండు ఢీకొనడంతో వి.వెంకటరామిరెడ్డికి,నాగేశ్వర్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను108 అంబులెన్స్ లోదోర్నాల ప్రభుత్వ వైశాలకు తరలించగా వెంకటరామిరెడ్డికి నాగేశ్వర్ రెడ్డి కి వైద్యాధికారులు వైద్య పరీక్షలు నిర్వహించి. వి వెంకటరామిరెడ్డిని, నాగేశ్వర్ రెడ్డిని కర్నూలు ప్రభుత్వ వైశాల కు తరలిస్తుండగా మార్గమధ్యంలోవి.వెంకటరామిరెడ్డి మృతి చెందారు. దోర్నాల పోలీసులు కేసు నమోదు చేశారు.

మొదటిపేజీ తరువాయి

## పార్టీ నాయకులంతా ఫోకస్‌తో పనిచేయాలి

విలేజ్, వార్డు కమిటీలు త్వరగా పూర్తిచేయాలి, డేటా అంతా ఎలాంటి తప్పులు లేకుండా సరిగా ఉండాలి. డేటా ప్రొఫైలింగ్ సరిగా ఉంటే మనకు భవిష్యత్ లో అనేక ఉపయోగాలు ఉంటాయి, పార్టీ కేంద్ర కార్యాలయంతో అనుసంధానం జరుగుతుంది. దాదాపు 15 లక్షల మంది వైఎస్సార్సీపీ సైన్యానికి కేంద్ర కార్యాలయం నుంచి సమాచారం నేరుగా అందేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ఇదంతా కూడా ఆర్గనైజ్డ్ సోల్జర్స్ ను రెడీ చేసే కార్యక్రమంలో భాగమే. ఇప్పటికే ప్రతి నియోజకవర్గం నుంచి డిజిటల్ మేనేజర్లు కూడా అందుబాటులో ఉన్నారు. కమిటీల నియామకంపై నాయకులకు అవసరమైన ఓరియెంటేషన్ కూడా ఇప్పటికే ఇస్తున్నాం. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో సైంటిఫిక్‌గా కమిటీల నియామకాలు పూర్తి అయ్యాయి. కడప పార్లమెంట్, వేమూరు, పుంగనూరు, మడకశిర ఇలా కొన్ని నియోజకవర్గాల్లో పైలెట్ ప్రాజెక్ట్ గా మైక్రో లెవల్ లో కూడా అన్ని కమిటీలు పూర్తయ్యాయి. కమిటీల నియామకంపై పార్టీ సీనియర్ నాయకులు కొందరితో టాస్క్ ఫోర్స్ టీమ్‌ను కూడా ఏర్పాటు చేశాం, వారంతా కూడా అవసరమైన సమావేశాలు నిర్వహించుకుని ఇది ఒక డ్రైవ్ లాగా చేయాలని నిర్ధేశించాం. కమిటీల నియామకాలు అన్నీ పక్కాగా జరిగితే ఏ ఎన్నికలు జరిగినా గెలుపు సులభతరమవుతుంది. పార్టీ అనుబంధ విభాగాల కమిటీలు పక్కగా ఉంటే పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా విజయవంతం చేయవచ్చని"సజ్జల సూచించారు.

## కేరళలో బిజెపి ఎదుగుదలను సులభతరం చేస్తున్న కాంగ్రెస్ : విజయన్

పుదుచ్చేరిలో ఒక్క ఎమ్మెల్యే కూడా లేని బిజెపి బేరసారాలు నిర్వహించిందని, కాంగ్రెస్ పార్టీని వీడిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి అధికారంలోకి వచ్చిందని అన్నారు. కేరళలో ఈ నమూనాను పునరావృతం చేసేందుకు బిజెపి యత్నిస్తోందని, మట్టనూర్ కేవలం నమూనా మాత్రమేనని అన్నారు. గ్రామ పంచాయితీలో ఎల్‌డిఎఫ్ పాలనను అడ్డుకునేందుకు కాంగ్రెస్ బిజెపితో జత కట్టింది. ఒక్కదెబ్బకి, కేరళలో కాంగ్రెస్ బిజెపికి లంగిపోయేలా చేసిందని అన్నారు. మట్టనూర్ కేవలం ప్రారంభం మాత్రమేనని అన్నారు.ఎన్నుకోబడిన కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపిలోకి ఫిరాయించడం త్వరలో ఒక ప్రవాహంలా మారుతుందని సూచించారు. కాంగ్రెస్‌కు వేసిన బిజెపికి వేసిన ఓటుగా స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. కాంగ్రెస్‌ను కొనుగోలు చేయగల వస్తువుగా బిజెపి భావిస్తోందని అన్నారు. ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఆర్ఎస్ఎస్‌లోకి చేర్చుకోవడం ద్వారా ప్రజల తీర్పుని దెబ్బతీయవచ్చని బిజెపి చూస్తోందని హెచ్చరించారు.

## ఈనెల30 తేదీన పవిత్రమైన ముక్కోటి ఏకాదశి

పెద్ద దోర్నాల ప్రజాభూమి



మండల కేంద్రమైన పెద్ద దోర్నాలలో ప్రేమ సాయి మందిరంలో ఈనెల30వ తేదీన ధనుర్మాసంలోవచ్చే ముక్కోటి ఏకాదశి పండుగ ముఖ్యమైనది. ఈ సందర్భంగాప్రేమ సాయి మందిరం ప్రెసిడెంట్ మేడా.లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఉదయం 8-30 గంటలకుసామూహికంగా నిర్వహించబడును.వ్రతాలు చేయించుకోదలచిన భక్తులురు100/రూపాయలు చెల్లించి తగిన రసీదు పొంది ముందుగానే మీ పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు.పూజా సామాగ్రి భక్తులే తెచ్చుకోవలెను అన్నారు. సత్యనారాయణ స్వామి విగ్రహం సాయి మందిరంలోనే ఇవ్వబడును అన్నారు.కొబ్బరికాయ కర్పూరం పూలు పండ్లు,దీపం.భక్తులు తెచ్చుకోవాలని అన్నారు.

## ప్రతి సోమవారం డయల్ మి కలెక్టర్

### మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

### డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు

ప్రజాభూమి, కడప సిటీ :

ప్రతి సోమవారం డైల్ మి కల క్టర్ ప్రోగ్రాం లో జిల్లా సభ్యులు తమ సమస్యలను నేరుగా ఉదయం 9.30 నుంచి ఉ.10గం టల వరకు ఫోన్ ల్యాండ్ లైన్ నెం.08562-244437 నేరుగా ఫోన్ చేసి కలెక్టర్తో మాట్లాడి సమస్యలు తెలియపరచవచ్చు అన్నారు.ప్రజా సమస్యల పరి ష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను విని యోగించు కోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలియపరి చ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, సం బంధించిన సమాచారం తెలు సుకోవడానికి 1100 నెంబర్ కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజ లు ఈ అవకాశాన్ని సద్వినియ యోగం చేసుకొని తమ సమ స్యలకు పరిష్కారం పొందాలని ఆయన కోరారు.ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటి ని పరిష్కరించే ప్రజా ఫిర్యాదు ల పరిష్కార వ్యవస్థను ఈ సో మవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీ లు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్నందు వా రి యొక్క అర్జీలు నమోదు చే సుకోవచ్చు అన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అ ర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జి ల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపం లోని మండల కార్యాలయాలు మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చు అ న్నారు.ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని డిఆర్ ఓ ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశా రు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి 25 వ పెళ్లిరోజు వేడుకలు

ప్రజాభూమి పురుమామిళ్ల :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి శ్రీమతి సునంద రెడ్డి 25వ పెళ్లిరోజు (సిల్వర్జూబిలీ) వేడుకలు ఆత్మీయత, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడినాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ డీ.సీ. గోవింద రెడ్డి పాల్గొని దంపతులను శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరస్పర గౌరవం, ప్రేమ, సహనం, అవగాహనలతో 25 సంవత్సరాల పాటు ఆదర్శవంతమైన దాంపత్య జీవితం కొనసాగించడం నిజంగా అభినందనీయమని కొనియాడారు.

కుటుంబ విలువలు, సంప్రదాయాలను కాపాడుతూ సమాజంలో మంచి గుర్తింపుసంపాదించుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.అలాగే వారి దాంపత్య జీవితం ఆరోగ్యం, శాంతి, ఐక్యత, సుఖసంతోషాలతో నిండి మరెన్నో సంవత్సరాలు ఇలాగే సుస్థిరంగా కొనసాగాలని, కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులతో కలిసి ఆనందంగా కలకాలం వర్ధిల్లాలని హృదయపూర్వకంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగసాని గురు మోహన్, నియోజకవర్గ బూత్ కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్ రెడ్డి, రాష్ట్ర విభజన సంయుక్త కార్యదర్శి చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రంలో సుపరిపాలన

## ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం యర్రబల్లె చెరువుకు నీళ్లు నింపాం పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం సుపరిపాలన దిశగా ముందుకు సాగుతుం దని, ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి వాగ్దా నాన్ని నెరవేర్చుకుంటూ వస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, ఇటీవల జరిగిన జడ్పిటిసి ఎన్నికల్లో యర్రబల్లె చెరువుకు నీళ్లు నింపు తామని చెప్పడం, ఈరోజు యర్రబెల్లి చెరువుకు నీళ్లు నింపడం జరిగిందని, దీంతో రైతులు ఆనందంగా ఉన్నారని పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ నీటి సంఘాల ఎన్నికలలో 32 కు 32 టిడిపినే కైవశం చేసుకోవడం జరిగిందన్నారు. తుంగభద్ర హెచ్ ఎల్ సి చైర్మన్ గా మారెడ్డి జోగిరెడ్డి ఎన్నిక కావడం జరిగింది అన్నారు. వైకాపా నాయకులు పులివెందుల ప్రాంతంలో తాగునీటి సమస్య ఉందని ఆర్డీవోకు వినతిపత్రం ఇవ్వడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.

40 సంవత్సరాల నుండి జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, చైర్మన్లు, ఎమ్మె ల్యే, ఎంపీలు మీరే ఉండి నీటి సమస్య గురించి ఈరోజు మాట్లాడడం విడ్డూ రంగా ఉందన్నారు. ప్రతి ఇంటికి తాగునీటిని అందించడమే కూటమి ప్రభుత్వము లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. పులివెందులలో ఆగిపోయిన కొన్ని పనుల గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటిని కూడా పూర్తి చేస్తామన్నారు. క్రీడాకారులకు సంబంధించి క్రికెట్ స్టేడియం పెండింగ్లో ఉన్న పనులను కూడా పూర్తి చేస్తామని ఈ విషయాన్ని క్రీడా శాఖ మంత్రి కి కూడా చెప్పడం జరి గిందన్నా రు. నేను ఏదైనా అభివృద్ధి చేస్తాను అంటానే వెంటనే వైకాపా వారు స్పందించి ఆ పనిని వారే చక్క పెడుతున్నారని ఆయన అన్నారు.

ఈ విధంగా అభివృద్ధి చేసుకుంటూ పోతే నాకు ఎటు వంటి ఇబ్బంది లేదని మేము కూడా సహకరిస్తామ న్నారు. వైసిపి వారు అరటి రేట్లు తగ్గాయని రాద్ధాంతం చేశారని తాము కొద్ది రోజుల్లో రేట్లు పెరుగుతాయని చెప్పడం జరిగిందన్నారు. ఈరోజు అరటి ధర 20000 పలుకుతుందన్నారు. రేట్లు తగ్గితే ఈ గవర్నమెంట్ ఉన్నంత వరకు రేట్లు పెరగవని రైతులను భయభ్రాంతులకు వైకాపా నాయకులు గురి చేయడం మంచి పద్ధతి కాదన్నా రు.

టైలింగ్ పాండ్ క్రింద ఉన్న కేకే కొట్టాల గ్రామ ప్రజల భూములను తీసుకొని అధికారులతో మాట్లాడి ఒప్పించడం జరిగిందన్నారు.యర్రబల్లె చెరువుకు నీళ్లు రావడంతో బోర్లలో 40 అడుగుల లోపలనే నీళ్లు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో పాడా నిధులు కోట్ల రూపాయలు దుర్వినియోగం చేయడం జరిగిందన్నారు. అంకాలమ్మ గూడూరు లో ఒక ఉద్యోగి రైతుల డబ్బు వాడుకుంటే 15 లక్షల పైన సొంత డబ్బులు రైతులకు చెల్లించడం జరిగిందన్నారు.ఈ సంవత్సరం కాలమంతా పాలన చాలా సంతృప్తిగాజరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో లింగాల మండల ఇంచార్జ్ దేవి రెడ్డి సంజీవరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్, అంబక పల్లె మునయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవతకు ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాను ప్రకాష్

ప్రజాభూమి,పులివెందుల

మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాను ప్రకాష్ అన్నారు. పులివెందులలో ఆదివారం మానవతా సంస్థ అధ్యక్షులు జి.చం ద్ర శేఖర్ రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మానవ తా తోడ్పాటు, విద్యా ధరి సంస్థల పేరుతోనే తాను ఎదిగి నట్లు ఆయన చెప్పారు. తాను మానవతా సంస్థ అభివృద్ధికి ఎల్లవేళలా అందుబా టులో ఉంటా నని ,భాను ప్రకాష్ తో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు చవ్వా కృష్ణారెడ్డి తెలిపారు. జిల్లా సమావేశాలకు కానీ, ఇతర మానవతా కార్యక్రమాలకు తన వాహనము సమ కూ రుస్తానని తెలిపారు. గౌరవ అతిథి రిటైర్డ్ ఎంఈఓ డి సదాశివరెడ్డి గారు, సంస్థ చైర్మన్ డి వి కొండారెడ్డి గారు, కౌన్సిల్ సభ్యులు చెవ్వా కృష్ణారెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు జి చంద్రశేఖర్ రెడ్డి, ఎం.వి శేషయ్య మాట్లాడుతూ మానవతా ఇదివరకు చేపట్టిన కార్యక్రమాలు తీరుతున్నల గురించి వివరించారు. అంధ యువకు నికి ఆర్థిక సహా యం_పులివెందల



మానవతా సంస్థ అనిల్ అనే అంధ యువకునికి వైద్య నిమిత్తమై రూ 5వేల ఆర్థిక సహాయం చెక్కును అందించడం జరిగింది. జిల్లా కౌన్సిల్ సభ్యులు చెవ్వా కృష్ణారెడ్డి వ్యక్తిగతంగా 1000 రూపాయలు అంద జేశారు. మానవత సమావేశంలో మానవతా సభ్యులు రాఘవరెడ్డి, లక్ష్మీనారాయణ, రాజేశ్వర్ రెడ్డి తదితరులు ప్రసంగిం చారు. సమావేశానికి హాజరైన సభ్యులకు అల్పాహా రాన్ని రిటైర్డ్ ఎంఈఓ దేవి రెడ్డి సదాశివారెడ్డి గారు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్ర మంలో పలువురు మానవతా సభ్యులు పాల్గొన్నారు.

## శ్రమజీవుల పాలిట విబిరామ్ జీ వరం- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



శ్రమజీవుల పాలిట విబిరామ్ జీ ఉపాధి హామీ చట్టం, ఓ వరం లాంటిదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం కర్షకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని 100 నుంచి 125 రోజులకు పని దినాలు పెంచడం శుభపరిణామన్నారు. దీంతో గ్రామీణ ప్రజలకు వేతనాలతో పాటు మౌలిక సదుపాయాలకు అనుసంధానం జరుగుతోందన్నారు. దొంగ మస్టర్లు వేసి జేబులు నింపేందుకు చెల్లుచీటి పడి పారదర్శకంగా ఉపాధిహామీ పనులు జరుగుతాయన్నారు. భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా ప్రపంచంలోనే నాల్గో స్థానంలో ఉంటే కాంగ్రెస్ మాత్రం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై బురద చల్లడమే ధ్యేయంగా పనిపెట్టుకుందన్నారు. అలాగే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆర్థికాభివృద్ధికీ శ్రమిస్తుందన్నారు.

## దివ్యాంగులతో ప్రభుత్వం చలగాటం. మాజీ .పి .ఆర్ & ఆర్. డి. ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్లకు ముందు 3000 వేల రూపాయలు ఇస్తున్నటువంటి పెన్షన్లను 4000 ఇస్తామని చెప్పి. ఉన్న వాటిని.5.09767 వికలాంగుల పెన్షన్లను . వృద్ధుల పెన్షన్లను తొలగించి 4వేల రూపాయలు ఇస్తున్నారని. వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్రంలో 39 .లక్షల మందికి మాత్రమే పెన్షన్లను. ఇస్తున్నారని. జగన్ మోహన్ రెడ్డి అధికారం.5 సంవత్సరాల కాలంలో 61.34 605 పెన్షన్లను ఇవ్వడం జరుగుతుండేదని. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన. వచ్చిన ఈ .19 నెలల్లో ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయలేదని. దివ్యాంగుల పెన్షన్లను 90 శాతం 80% ఉన్నటువంటి వాళ్లను కూడా తొలగించడం జరిగిందని ఈ 19 నెలల్లో ఎన్నిసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న ప్రయోజనం లేదని. దివ్యాంగులు. వృద్ధులు వాపోతున్నారని. అర్హత ఉన్నప్పటికీ . ఉపయోగం లేకుండా మారిన సదరన్ సర్టిఫికెట్లు. వెబ్ సైట్ ఓపెన్ అయ్యేది ఎప్పుడు. దరఖాస్తు చేసుకునేది ఎప్పుడు. పెన్షన్ వచ్చేదెప్పుడు అని. నిరుపేదలు ఎదురుచూస్తున్నారు అని. వైయస్ జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎప్పటికప్పుడు . కొత్త పెన్షన్లను మంజూరు చేసేదని. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని. కొత్త పెన్షన్లను ఇవ్వకపోగా ఉన్న పెన్షన్లను తొలగించడం మరీ దారుణమని. ఎలక్షన్లకు ముందు చంద్రబాబు 50 సంవత్సరాలకు .ఎస్సీలకు ఎస్టీలకు బీసీలకు . అర్హత కలిగిన అందరికీ పెన్షన్లు కొత్తగా మంజూరు చేస్తామని చెప్పి. ఏ ఒక్క రికి ఇవ్వకపోగా. ఉన్న వాటిని తొలగించడం. దివ్యాంగుల పరిస్థితి మరి దారుణంగా ఉందని. వారి బాధలు వర్ణనాతీతమని. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్లు తెరిచి అర్హత కలిగిన. వికలాంగులకు. వృద్ధులకు. పెన్షన్లను మంజూరు చేయాలని నాగార్జునరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

## శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయంలో మూడు రోజులపాటు వైకుంఠ ఏకాదశి దర్శనాలు

### దేవస్థానం చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందులలో వెలిసిన మధ్య రంగా ప్రసిద్ధి చెందినటువంటి శ్రీ రంగనాథ స్వామి దేవాలయం లో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని మూడు రోజులపాటు వైకుంఠ ఉత్తరద్వార దర్శన కార్యక్ర మాలను ఏర్పాటు చేసినట్లు రంగనాథ స్వామి దేవస్థానం చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, కార్య నిర్వాహణాధికారి కె.వి.రమణలు వెల్లడించారు. డిసెంబర్ నెల 30వ తేదీన స్వామివారి పుట్టల ద్వారా దర్శన కార్యక్రమాలు ప్రారంభమై 2026 ఒకటవ తేదీ వరకు కొనసాగుతాయని ఆయన వెల్లడించారు. 31వ తేదీన శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణం అన్నప్రసాద కార్యక్రమాలు ఉంటాయన్నారు. 2026 జన వరి ఒకటో తేదీన స్వామివారి కి ప్రత్యేక అభిషేకాలు, పూజలు అలాగే సాయంత్రం నూతనంగా నిర్మిం చిన కోనేరు నందు శ్రీ రంగనాథ స్వామి వార్ల తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

**జనవరి 14న శ్రీ రంగనాథస్వామి గోదాదేవిల కళ్యాణం**

పులివెందులలో వెలిసిన మధ్యరంగంగా ప్రసిద్ధి కెక్కిన శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయంలో భోగి పండుగ నాడు అనగా జనవరి 14న శ్రీ రంగనాథ స్వామి, గోదాదేవి అమ్మవార్ల కళ్యాణోత్సవం ఉంటుందని ఆయన వెల్లడించారు. అనంతరం అన్నప్రసాద వితరణ, తీర్థ ప్రసాద కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు ఈ కార్యక్రమాల విరివిగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసినట్టు ఆయన వెల్లడించారు.

## ఘనంగా టిడిపి నేత షబ్బీర్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె స్థానిక పట్టణంలో టిడిపి సీనియర్ నాయకుడు, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ పుట్టిన రోజు వేడుకలు కార్యకర్తలు, ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. టిడిపి శ్రేణులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహమ్మద్ షబ్బీర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ప్రార్థించారు. తెలుగుదేశం పార్టీ క్యాడర్ బలోపేతానికి, పటిష్టతకు ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పివి.రమణ, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు యాసిన్, తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మాబు షరీఫ్, భాస్కర్, శివయ్య, మోహన్, సాదక్, పూల బక్షు, గంగరాజు, గంగాధర్, తాజు, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

ప్రజాభూమి పోరుమామిళ్ల ;

కలసపాడులోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు 1988 నుండి 1993 మధ్యకాలంలో ఆరు నుండి పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సమ్మేళనానికి సుమారు నూరు మంది పూర్వ విద్యార్థులతో పాటు,అప్పటి ఉపాధ్యాయులైన బి.సిద్దయ్య టి.మాలకొండయ్య, ఎం.ఏసుదాసు, ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వి.రమణయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గురువులను మెయిన్ గేటు నుండి పూలు చల్లుతూ పూర్వ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. తదనంతరం వేదిక పైన భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులందరూ కార్యక్రమంలో బాల్యం నాటి మధుర స్మృతులను నెమరు వేసుకుంటూ పరిచయం చేసుకోవడం జరిగినది.తమ అభివృద్ధిలో ఉపాధ్యాయులు చేసిన కృషి,వారు నేర్పిన విద్యాబుద్ధులు, క్రమశిక్షణ ఎప్పటికీ మరువలేమన్నారు.పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ బ్యాచ్ లోని విద్యార్థిని,విద్యార్థులు చదువులో బాగా రాణించి,ఉన్నత స్థానాలలో స్థిరపడినందుకు చాలా సంతోషిస్తున్నామన్నారు.32 సంవత్సరాల తర్వాత జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రాలు,జిల్లాలు దాటి పాల్గొన్న విద్యార్థులకు ఆశీస్సులు తెలియజేశారు. తదనంతరం పాఠశాలకు సుమారు 50వేల రూపాయల విలువచేసే బీరువాలు,మైక్రోస్కోప్ ప్రధానోపాధ్యాయులు ఎన్.వి. రమణయ్య,సైన్స్ ఉపాధ్యాయులు జి.చెన్నారెడ్డి,డి.గురప్ప లకు అందజేయడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వి.రమణయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహకారం మరువలేనిది అన్నారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో కూడా పూర్వ విద్యార్థులు తమ వంతు సహకారం అందించాలన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉల్లాసంగా,ఉత్సాహంగా విద్యార్థులందరూ పాల్గొనడం జరిగినది.ఈ బ్యాచ్ లోని పూర్వ విద్యార్థులైన ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కాకర్ల వెంకటరామిరెడ్డి,ఎస్టియు రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి,ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ బి.వి.రాజకిషోర్, హైకోర్టు సీనియర్ న్యాయవాది కాకర్ల చెన్నారెడ్డి,ఉపాధ్యాయుడు కేజే ప్రవీణ్ కుమార్, పూర్వ విద్యార్థులు తిరుపాల్ రెడ్డి,లక్ష్మి,సునంద,విజయలక్ష్మి రాజేశ్వరి,రోషిరెడ్డి,మార్కారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, మౌలాలి, ఓబయ్య,అబ్దుల్ ఖాదర్, బి.శేఖర్,నాయబ్ రసూల్, జెడ్.శ్రీనివాసులు,వెంకట సుబ్బారెడ్డి, రంగయ్య,బాలుడు, సదానంద్, సింగరయ్య, వెంకట్రామయ్య,జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

ప్రజాభూమి, పులివెందుల




అహోబిలాపురం పాఠశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. నాగేంద్రమ్మ ఆధ్వర్యం లో యోగా గురువు వెంకట రామిరెడ్డి విద్యార్థినిలకు యోగా పైన అవగాహన కల్పించారు అనంతరం శారీరక,మానసిక ఆరోగ్యం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రముఖ సర్జన్ డా.సుకన్య మాట్లాడుతూ బాలికా దశ నుండే మంచి ఆహారపు అలవాట్లతో విద్య లో రాణించాలని, తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా ఆశయ సాధన లక్ష్యం గా ఉన్నత స్థాయికి చేరుకో వాలని ఆమె ఆకాంక్షించారు. అలాగే స్త్రీ లకు కలిగే వివిధ రకాల రుగ్మతులు వాటి నివారణ ఉపాయా లను వాలంటీర్లకు ఉత్తమమైన అవగాహన కల్పించడం జరిగింది. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ బాలికలు, మహిళలు మానసిక ఒత్తిడికి లోను కాకుండా చదువు తో పాటు ఆట పాటలలో రాణించి, శారీరకంగాను, మానసికంగాను దృఢం గా ఉండాలని తద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు.ఈ విధంగా ఐదవ రోజు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.




## పోరుమామిళ్లలో భారీ స్థాయిలో జరిగిన హిందూ సమ్మేళనం అలరించిన కోలాట బృందాలు విద్యార్థుల వేషధారణలు




ప్రజాభూమి పోరుమామిళ్ల :

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఆర్.ఎస్.ఎస్.100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందువులలో ఉన్న అనైక్యతను, కుల భేదాలను, కుల వివక్షతను పోగొట్టి, సుసంఘటితం చేయడమే లక్ష్యంగా జరుగుచున్నవి. కడప జిల్లా పోరుమామిళ్లలో జరిగిన హిందూ సమ్మేళనం కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ శివరామానంద సరస్వతి ప్రసంగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల ప్రాంతం ప్రజలు సుమారు 4000 మంది ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లా డుతూ సమాజంలో మార్పుకోసం సామాజిక సమరసత, పర్యావరణ సంరక్షణ, కుటుంబ ప్రభోదనము, స్వదేశీ జీవన విధానము, పౌర విధులను కలిపి పంచ పరివర్తనను సమాజానికి అర్థం చేయించడం జరుగుతుంది.ప్రజా సంఘాలు. కోలాటం బృంధాలు అనేక మంది హిందూ దేవుళ్ళు, భరతమాత వేశాధారణలతో పోరుమామిళ్ల పట్టణం పులకించిపోయిందిఅందులో భాగంగా మన పోరుమామిళ్ల ఉపమండలానికి సంబంధించిన హిందూ సమ్మేళనం పోరుమామిళ్ల పట్టణంలో అంగరంగవైభవంగా జరిగింది మొదటగా మల్లకతవ ఆంజనేయస్వామి గుడి దగ్గరనుండి 100 మంది విద్యార్థులు భరతమాత వేషధారణలో, సీతారామలక్ష్మణులు, పరమ శివుడు, ఛత్రపతి శివాజీ రాణి రుద్రమదేవి, స్వామి వివేకానంద, ఝాన్సీ లక్ష్మి బాయి వంటి వారి వేషధారణలతో, 20 కోలాట బృందాలతో పట్టణ పుర ప్రముఖులు, చుట్టుపక్కల గ్రామాలనుండి వచ్చిన హిందూ బంధువులతో, పోరుమామిళ్ల చరిత్రలో కని విని ఎరుగని రీతిలో భారీ శోభాయాత్ర పద్మావతి కళ్యానమండపం వరకు సాగింది. అనంతరం పద్మావతి కళ్యాన మండపంలో హైందవ సమ్మేళన సభ జరిగినది, ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయితీ పారిశుధ్య కార్మికులకు సన్మానం చెయ్యడము జరిగింది.కార్యక్రమం అనంతరం విందు భోజనాలు ఏర్పాటు చేశారు.







# పాడేరు డిఎస్పీ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన అభిషేక్

ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డీఎస్పీ గా రావూరి రామ వెంకట సదా సాయి అభిషేక్ (రావూరి అభిషేక్) బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ప్రముఖ న్యాయవాది చాచా కుమారుడు అభిషేక్. ఈమేరకు ఆయన స్థానిక విలేకర్లకు ఈ విషయాన్ని తెలిపారు. కాగా డిఎస్పీ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన అభిషేక్ కు పలువురు అభినందనలు తెలిపారు.

# ప్రపంచానికి వెలుగు క్రీస్తు జననం....

ప్రేమ, దయ, త్యాగమే నిజమైన మార్గదర్శకం: మంత్రి రామానాయుడు

ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలోమంత్రి నిమ్మల ఇంట అంబరాన్నంటిన క్రిస్మస్ సంబరాలు

ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు



ఏసుక్రీస్తు జననం ప్రపంచానికి ఒక వెలుగు వంటిదని, ఆయనలోని ప్రేమ, దయ, త్యాగ గుణాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో శనివారం సాయంత్రం తన నివాసం వద్ద ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ ఆరాధన మహోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, పట్టణంలోని అన్ని వార్డుల నుంచి వేలాదిగా క్రైస్తవ సోదరసోదరీమణులు హాజరయ్యారు. ముందుగా మంత్రి రామానాయుడు క్రిస్మస్ కేకును కట్ చేసి అందరితో పంచుకున్నారు. ఈ సందర్భంగా వందమందికి పైగా పాస్టర్లను కుటుంబ సమేతంగా సత్కరించి నూతన వస్త్రాలు బహుకరించారు.భారీ సెట్టింగ్, డిజిటల్ లైటింగ్ ఎఫెక్ట్స్తో గంటన్నర పాటు 70 మంది కళాకారులు ప్రదర్శించిన క్రీస్తు జననం నాటిక మంచి సందేశం తో అందరినీ ఆకట్టుకుంది. కళాకారులు తమ పాత్రలో లీనమయ్యారు.ప్రముఖ సినీ గాయకురాలు ఎం.ఎం. శ్రీలేఖ ఆలపించిన క్రైస్తవ గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాస్టర్ల సందేశాలు, భక్తిగీతాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. మంత్రి రామానాయుడు తన ప్రసంగంలో పవిత్ర బైబిల్ గ్రంథంలోని "నీ మంచిని, ప్రేమని మాటల్లోనే కాదు, నీ చేతల ద్వారా కూడా చూపించుకో అప్పుడే నీవు నిజంగా క్రీస్తు మార్గాన్ని అనుసరిస్తున్నట్టు" అనే వాక్యాన్ని గుర్తు చేశారు. ఏసుక్రీస్తు చూపిన త్యాగ గుణాలు, అనురాగాలు ప్రజల జీవనశైలిని శాంతియుత సమాజంగా మార్చాయని తెలిపారు. క్రీస్తు మార్గం అనుసరణీయమని, ఆదరణీయమని అన్నారు.ప్రజల కొరకు ఏసుప్రభు ప్రాణత్యాగం చేశారని, అందుకే ప్రపంచ దేశాలన్నీ ఆయనను ఆరాధించి ప్రేమిస్తున్నాయని పేర్కొన్నారు. ఏసుప్రభును స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా పనిచేయాలన్నారు. క్రీస్తు మార్గంలో క్రైస్తవ సంస్థలు, మిషనరీ సంస్థలు ఉచితంగా విద్య, వైద్యం, సామాజిక సేవలు అందించడం అభినందనీయమన్నారు.. క్రిస్మస్ వేడుకలను ప్రపంచమంతా ఘనంగా జరుపుకుంటుం దన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంగర రామ్మోహన్, కూటమి నాయకులు బోణం చినబాబు, ఉన్నమట్ల కబర్ది, ఎర్రంశెట్టి పద్మారావు, పెచ్చెట్టి వెంకట నరసింహారావు, తులా రామలింగేశ్వరరావు, పాస్టర్లు గోవేదు యేసు కృపా శాంసన్, బత్తుల దేవదానం, జివిస్ కుమార్, విప్పర్తి విజయరత్నం, ఎస్ ఎబినైజర్, రాపాక రత్నం రాజు, దానియేల్ , కార్యక్రమసంధానకర్తలుగా పాముల రజిని కుమార్, ఫౌండేషన్ కన్వీనర్ ఆర్ వి అప్పారావు లు వ్యవహరించారు. ఫౌండేషన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరసోదరీమణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు. అందరికీ ప్రేమ విందును ఏర్పాటు చేశారు.

# రోజు రోజుకు పెరుగుతున్న చికెన్.. గుడ్ల ధరలు...

అధిక వినియోగమే ప్రధాన కారణం

ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా



తెలుగు రాష్ట్రాల్లో నిత్యావసరాల ధరలు భగ్గుమంటున్నాయి. వంటింట్లో కుంపటి పెట్టాలంటేనే దడుసుకునే పరిస్థితి నెలకొంది. ఉప్పు, పప్పులతోపాటు కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇక ఇదే బాటలో చికెన్, గుడ్ల ధరలు కూడా ఆకాశానికి ఎగబాకుతున్నాయి. ప్రస్తుతం మార్కెట్లో కిలో చికెన్ 280 నుంచి రూ.300 వరకు పలుకుతుంది. ఇక గుడ్డు ధర ఏకంగా రూ.8..8:30 చేరింది. కేవలం వారంలోనే కిలో చికెన్ పై 50 రూపాయలు పెరిగింది. కార్తీకమాసం ముగిసినప్పటి నుండి చికెన్ ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. ఇలా క్రమంగా వారం వారం కిలో చికెన్ పై 10 నుంచి 20 రూపాయల వరకు పెరుగుదల కనిపిస్తుంది. ప్రస్తుతం కేజీ స్కిన్ చికెన్ 260 కాగా.. స్కిన్ లెస్ చికెన్ కేజీ రూ.280 నుండి 300 పలుకుతుంది. ఆదివారం కావడంతో మాంసం ప్రియులు అధిక ధరలు చెల్లించి చికెన్ ముక్క కొనలేక గుటకలు వేస్తున్నారు. వచ్చే నెలలో సంక్రాంతి ఉండటంతో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంటున్నారు. మరోవైపు గుడ్ల ధరలు కూడా పెరగడంతో మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు సైతం అందించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఒక్కో గుడ్డుకు కేవలం రూ. 6 మాత్రమే చెల్లిస్తోంది. కానీ మార్కెట్లో హోల్సేల్ ధర రూ. 7.50 ఉంది. రిటైల్ ధర రూ. 10 పలుకుతోంది. ఈ క్రమంలో విద్యార్థులకు వారానికి మూడు సార్లు అందించవల్సిన గుడ్లను రెండు సార్లు మాత్రమే అందిస్తున్నారు.

**ప్రధానంగా రెండు కారణాలు..** కాగా గత కొద్దిరోజులుగా కోడిగుడ్లు, చికెన్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దీనికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. కార్తీక మాసం ముగియడం, వరుస పండుగలు రావడంతో చికెన్కి ఒక్కసారిగా గిరాకీ పెరిగింది. డిమాండ్కు తగ్గట్టుగా పౌల్ట్రీ ఉత్పత్తి లేకపోవడంతో సరఫరా దెబ్బతిని ధరలు పెరిగినట్లు చెబుతున్నారు. మొత్తం వచ్చే పండగ నెలలోనూ చికెన్ రేట్లు కిలో రూ.350 నుంచి రూ.400 వరకు పలికే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఇలా రేటు పెరుగుతూ పోతే పౌల్ట్రీ ఫారం వారికి, విక్రయదారులకు కాసుల పంట పండినట్లే.

# ప్రపంచంలో విద్య ఒక్కటే అభివృద్ధికి రాజమార్గం

కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్

నరసాపురం ప్రజా భూమి ప్రతినిధి



నరసాపురం మండలం పెదమైనవాని లంక గ్రామంలో ఆదివారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో యూనియన్ బ్యాంకు వారి సహకారంతో రూ.18 లక్షలు విలువచేసే కంప్యూటర్లు, సైన్సు ల్యాబ్లు, తదితర మౌలిక సదుపాయాలు ప్రారంభించి, కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ విద్యార్థులకు అంకితం చేశారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రితో పాటు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి.వి.యస్.మాధవ్, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, తణుకు ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఏపిఐఐసి ఛైర్మన్ మంతెన రామరాజు, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థిని, విద్యార్థులతో మమేకమై వారితో కొద్దిసేపు కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ముచ్చటించారు. కొన్ని ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టారు. డిజిటల్ క్లాసులు ద్వారా ప్రపంచలో జరుగుచున్నదాని, ఉన్నత విద్యా ప్రమాణాలు చక్కగా తెలుసు కోవచ్చునని, ప్రతి విద్యార్థి హాజరు అయ్యేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తీరప్రాంత యువతీ, యువకులు ఉన్నత చదువులు చదివి దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలు అందించాలని అన్నారు. తీర ప్రాంతానికి ఏమి కావాలన్నా చెయ్యటానికి సిద్ధంగా ఉన్నామని, మీరు బాగా చదవాలి అని అభివృద్ధి, సంక్షేమం మేము చూసుకుంటామని అన్నారు. చదువుతోపాటు క్రీడల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రపంచ స్థాయిలో మన భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చేది విద్య, క్రీడలు తోనే సాధ్యమవని విద్యార్థులు ఆలోచనతో ముందుకు సాగి దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత కూడా మీయువతదేనని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసి రాజు, డియస్పి డా.జి.శ్రీవేద, యూనియన్ బ్యాంకు యండి ఆశీస్ పాండే, యస్ యల్ బిసి సి.వి.యస్.భాస్కర్, రీజనల్ హెడ్ మన్మథం, యస్ యల్ బిసి ఏజియం శ్రీనివాస్, యల్డియం ఏ.నాగేంద్రప్రసాద్, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, నరసాపురం టీడీపీ ఇంచార్జి పొత్తూరి రామరాజు, జిల్లా బిజెపి అధ్యక్షులు అయినంపూడి శ్రీదేవి, కేంద్రమంత్రి ప్రతినిధి పేరాల మోహన్, బ్యాంకు అధికారులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచి కొల్లాటి కనకదుర్గ, హెచ్ యం యం.డి. ఇబ్రహీమ్, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ సి.హెచ్. నరసింహస్వామి, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, విద్యార్థిని,విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ పెట్టుకుంటే జుట్టు ఖాళీ అవుతుందా?

నిపుణులు చెప్పిన రియల్ ఫ్యాక్ట్స్

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా



బైక్ నడిపే ప్రతి ఒక్కరికీ ఉండే అతిపెద్ద భయం..హెల్మెట్ పెట్టుకుంటే జుట్టు రాలిపోయి బట్టతల వస్తుందేమో అని, ప్రాణ రక్షణ కోసం హెల్మెట్ తప్పనిసరి అని తెలిసినా జుట్టు మీద ప్రేమతో చాలామంది దానిని పక్కన పెడుతుంటారు.నిజంగానే హెల్మెట్ ధరించడం వల్ల జుట్టు ఊడిపోతుందా? లేక ఇదంతా కేవలం ఒక అపోహ మాత్రమేనా? ఈ విషయంపై చర్మ, కేశ సంరక్షణ నిపుణులు చెబుతున్న అసలు నిజాలేంటో జుట్టు రాలకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.హెల్మెట్ ధరించడం వల్ల నేరుగా జుట్టు రాలదు, కానీ మనం పాటించే కొన్ని తప్పుడు పద్ధతుల వల్ల జుట్టు దెబ్బతినే అవకాశం ఉంది. దీనిని వైద్య పరిభాషలో 'ట్రాక్షన్ అలోపేసియా' అంటారు. అంటే హెల్మెట్ చాలా బిగుతుగా ఉండటం వల్ల జుట్టు కుదుళ్లపై ఒత్తిడి పడి అవి బలహీనపడతాయి.అలాగే, తల చెమట పట్టడం వల్ల హెల్మెట్ లోపల తేమ చేరి బ్యాక్టీరియా లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంటుంది. ఇది చుండ్రుకు, తద్వారా జుట్టు రాలడానికి దారితీస్తుంది. కాబట్టి సమస్య హెల్మెట్లో లేదు హెల్మెట్ లోపల పేరుకుపోయే చెమట, అపరిశుభ్రతలో ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రాణం కంటే జుట్టు ముఖ్యం కాదు, కాబట్టి హెల్మెట్ వాడటం ఎట్టి పరిస్థితుల్లోనూ మానవద్దు. అయితే జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే హెల్మెట్ లోపల ఒక శుభ్రమైన కాటన్ రుమాలు లేదా స్కార్ఫ్ కట్టుకోవడం వల్ల చెమటను పీల్చుకుని కుదుళ్ల సురక్షితంగా ఉంటాయి.అలాగే వారానికి ఒకసారి హెల్మెట్ లోపలి భాగాన్ని శుభ్రం చేయడం జుట్టు తడిగా ఉన్నప్పుడు హెల్మెట్ పెట్టుకోకపోవడం వంటి చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే మీ జుట్టు ఒత్తుగా, సురక్షితంగా ఉంటుంది. భద్రత మరియు అందం రెండూ ముఖ్యమే కాబట్టి సరైన జాగ్రత్తలతో మీ ప్రయాణాన్ని సాగించండి. గుర్తుంచుకోండి, హెల్మెట్ మీ తలకే కాదు మీ కుటుంబ భవిష్యత్తుకు కూడా రక్షణ కవచం వంటిది. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని గుర్తించాలి.

# గ్రామీణ ప్రాంతాల్లో ఏఐ ఆధారిత నైపుణ్యాభివృద్ధి ద్వారా యువత, మహిళలకు సాధికారత లక్ష్యం

నిర్మలా సీతారామన్

పశ్చిమ గోదావరి ప్రజా భూమి ప్రతినిధి



గ్రామీణ ప్రాంతాల్లో ఏఐ ఆధారిత నైపుణ్యాభివృద్ధి ద్వారా యువత, మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం పెదమైనవానిలంక డిజిటల్ భవన్లో ఏర్పాటు చేసిన 'సైయెంట్ ఏఐ %డ% ఫ్యూచర్ స్కిల్స్ హబ్'ను ఆదివారం ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, సైయెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని మోడల్ గ్రామీణ నైపుణ్య, జీవనోపాధి కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా, వికసిత భారత్%-%2047 వంటి జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా ఈ హబ్ పనిచేస్తుందని, ప్రభుత్వ మౌలిక సదుపాయాలను సిఎస్ఆర్ భాగస్వామ్యాల ద్వారా బలోపేతం చేయడానికి ఇది మంచి ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు.ఈ కేంద్రం ద్వారా యువత, మహిళలు, రైతులు, స్వయం సహాయక బృందాలు, స్థానికులకు భవిష్యత్ అవసరాలకు తగిన ఏఐ ఆధారిత నైపుణ్యాలు అందిస్తామని ఆమె చెప్పారు. ఇక్కడ ఆధునిక ఏఐ సాంకేతికతతో కూడిన స్మార్ట్ తరగతి గదులు, 40 కంప్యూటర్లతో ల్యాబ్, డ్రోన్ శిక్షణ పరికరాలు, హైస్పీడ్ ఇంటర్నెట్, లైసెన్స్ పొందిన, ఓపెన్ సోర్స్ ఏఐ టూల్స్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన పాఠ్యాంశాలతో ఏఐ ఆధారిత డిజిటల్, ఐటీ నైపుణ్యాలు, డిజిటల్ మార్కెటింగ్, ఈ-కామర్స్, అగ్రి టెక్, ఆక్వా టెక్ (డ్రోన్ ఆపరేషన్స్) వంటి శిక్షణలు అందించనున్నట్లు తెలిపారు. 12 వారాల శిక్షణలో ఎక్కువ భాగం ఆచరణాత్మక అభ్యాసంపై ఉండి, సర్టిఫికేషన్, ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధికి తోడ్పాటు కల్పిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, సైయెంట్ వ్యవస్థాపక ఛైర్మన్ డా. బివిఆర్ మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు, అధికారులు పాల్గొన్నారు. సైయెంట్ వ్యవస్థాపక ఛైర్మన్ డా. బివిఆర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, దేశ డిజిటల్, ఏఐ ఆధారిత అభివృద్ధిలో గ్రామీణ సమాజం భాగస్వామ్యం కావాలనే సంకల్పంతో ఈ హబ్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సైయెంట్ ఫౌండేషన్ ఇప్పటికే 120కు పైగా ప్రభుత్వ పాఠశాలలను డిజిటలైజ్ చేసి, 35 వేల మందికి పైగా విద్యార్థులకు డిజిటల్ అక్షరాస్యత అందించిందన్నారు.పెదమైనవానిలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూనియన్ బ్యాంకు సహకారంతో రూ.18 లక్షల విలువైన కంప్యూటర్లు, సైన్స్ ల్యాబ్లు తదితర మౌలిక సదుపాయాలను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రారంభించి విద్యార్థులకు అంకితం చేశారు. విద్యార్థులతో మమేకమై మాట్లాడిన ఆమె ఉన్నత విద్యతో పాటు క్రీడలపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. విద్య, క్రీడల ద్వారానే భారతదేశానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు, కీర్తి ప్రతిష్టలు లభిస్తాయని అన్నారు.

# ఉడిపి కృష్ణుడి గా లక్ష్మి నారాయణ స్వామి అలంకరణ

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



పాలకొల్లు దివ్యనగరం లో వేంచేసియున్న శ్రీఅవ్వ భుజలక్ష్మీనారాయణస్వామివారి సన్నిధిలో శ్రీధనుర్మాసవ్రతమహోత్సవములలో భాగంగా పదమూడవ రోజున ఆలయ అర్చకులు శ్రీ కరి పవన్ స్వామి శ్రీ స్వామివారిని ఉడిపి కృష్ణుడి గా అలంకరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు. రంగనాధ స్వామి తిరుప్పావై ప్రవచనం చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ మరియు ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ రేవాళ ప్రవీణ్ భాను, ట్రస్టు బోర్డు సభ్యులు మల్లాపు సురేష్ మరియు ధనుర్మాస కమిటీ సభ్యులు మామిడి బాబు, నున్న కోటి, మాజేటి రాంబాబు, మద్దుల లక్ష్మి ఏర్పాట్లు చేశారు.

# విద్య ద్వారానే గిరిజనుల జీవనాభివృద్ధి, ఆర్థిక స్వావలంబన సాధ్యం.

ప్రముఖ వ్యాపారవేత్త శీలంశెట్టి కిషోర్.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



గిరిజనులు విద్య ద్వారానే ఆర్థిక స్వావలంబన, జీవనాభివృద్ధి సాధించగలుగుతారని ఏలూరు కి చెందిన సుస్మిత సంస్థల అధినేత, ప్రముఖ వ్యాపారవేత్త శీలంశెట్టి కిషోర్ అన్నారు. మండలంలోని మారుమూల కొండరెడ్డి గ్రామం గోగుమిల్లికి చెందిన సుమారు 100కు పైగా గిరిజన కుటుంబాలకు ఆదివారం ఏలూరు లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శీలంశెట్టి కిషోర్ సొంత నిధులు వెచ్చించి, ప్రతి ఇంటికి రెండు రగ్గులు, స్టీలు కంచాలు విద్యార్థులకు నోటు పుస్తకాలు, తదితరాలు అందించారు. చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో శీలంశెట్టి కిషోర్ మాట్లాడుతూ గిరిజనులకు చేసే సేవ భగవంతునికి చేసే సేవ లాంటిదని అన్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన గిరిజనులకు అందించే చేయూత ఎంత చిన్నదైనా, వారికి ఎంతో ప్రయోజనాత్మకంగా ఉంటుందని తెలిపారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ న్యాయవాది ఉద్దండం ఏసుబాబు, ఏలూరు లైన్స్ క్లబ్ కు చెందిన అడపా రాఘవ, తోట ఎడ్వర్డ్, గోగుమిల్లికి చెందిన కె. బాలు రెడ్డి మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో గిరిజనులు శీతాకాలం కారణంగా తీవ్రమైన చలికి గురవుతారని, ఈ చలి భారం నుండి కాపాడుకోవడానికి ఎక్కువ సమయం చలిమంటల వద్ద గడుపుతారని, ఈసమయంలో ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాల నుండి, చలి నుండి కాపాడుకోవడానికి రగ్గులు అందించడం అభినందనీయం అన్నారు. చిన్నారుల విద్యాభ్యాసానికి తోడ్పడే విధంగా నోటు పుస్తకాలు, పౌష్టికాహారంగా బిస్కెట్లు తదితరాలు అందించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.


ప్రజాభూమి

ఏలూరు,పశ్చిమగోదావరి 4

సోమవారం 29 ,డిసెంబర్ 2025


# వేలేరుపాడు మండలంలో వేసిన ఎమ్మార్పీఎస్ మండల కమిటీని వ్యతిరేకిస్తున్నాం

మాజీ మండల అధ్యక్షుడు కొక్కెరపాటి ఇసాక్

ప్రజాభూమి, వేలేరుపాడు



వేలేరుపాడు మండలంలో ఇటీవల కాలంలో ఎంఆర్పిఎస్ పేరుతో ఇసంపల్లి సిద్ధు అనే వ్యక్తి ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ అని వెలేరుపాడు మండలానికి వచ్చి నలుగురు వ్యక్తులతో ఎమ్మార్పీఎస్ వేలేరుపాడు మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని, ఇచ్చిన స్టేట్మెంట్ను మాజీ మండల అధ్యక్షుడిగా మరియు మాదిగ సామాజిక వర్గానికి చెందిన అనేకమంది వ్యక్తులు ఈ కమిటీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షుడు కొక్కెరపాటి ఇసాక్ మాట్లాడుతూ, కనీసం వేలేరుపాడు మండలంలో ఉన్నటువంటి మాదిగ సామాజిక వర్గాన్ని కానీ,మాదిగ సామాజిక వర్గం ఎంఆర్పిఎస్ కి నాయకత్వం చేసిన నాయకులు కానీ మాజీ మండల అధ్యక్షుడు అయిన నన్ను కానీ ఎటువంటి సంప్రదింపులు లేకుండా వేలేరుపాడు మండలంలో వేసిన కమిటీని తక్షణమే రద్దుచేసి మండలంలో ఉన్నటువంటి మాదిగ సామాజిక వర్గాన్ని నాయకులని అందరిని సంప్రదించి మాదిగ సామాజిక వర్గం అందరి సమక్షంలో కొత్త కమిటీ వేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో ఇట్టి విషయాన్ని మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకువెళ్లడానికి తీసుకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నాం.ఈ సందర్భంగా రుద్రంకోట గ్రామస్తులు కొక్కెరపాటి హరినాథ్ బాబు, కొక్కెరపాటి రవీంద్ర, కొక్కెరపాటి శ్రీను, కొవ్వాల రమేష్, తుంగ పెంటయ్య, కొవ్వాల రవి, కొవ్వాల శివ కుమార్,కొవ్వాల శ్యామ్, కొవ్వాల రమేష్,కొవ్వాల శివ బాబు, కొవ్వాల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర టు తెలంగాణ గంజాయి స్మగ్లింగ్!

అక్రమార్గాలలో గంజాయిని తరలిస్తూ కోట్లు గడిస్తున్న ముఠాలు!

జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ మా రవాణాపై నిఘ .

ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు!

పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి





గంజాయిని ఏ విధంగా తరలించిన పోలీసులు పకడ్బందీగా నిఘా ఏర్పాటు చేసి పట్టుకుంటున్నారని పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు చెప్పారు. ఆంధ్ర తెలంగాణ ప్రాంతంలోని సరిహద్దు మండలమైన జీలుగుమిల్లిలో నిఘాను మరింత పటిష్టపరుస్తున్నట్లు చెప్పారు. అక్రమ రవాణా ఏ విధంగా జరిగిన తమ సిబ్బంది చాకచక్యంగా పట్టుకుంటున్నారని అభినందించారు. గంజాయి ముఠాలు పైన నిఘా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆయన కథనం ప్రకారం జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా పై పోలీసులు సమర్ధవంతంగా దాడి చేసి 10.150 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే ఈరోజు ఉదయం సుమారు 11.00 గంటలకు జీలుగుమిల్లి ఎస్ఐ తమ సిబ్బందితో కలసి జంగారెడ్డిగూడెం -అశ్వరావుపేట జాతీయ రహదారి ఎన్ హెచ్ -516 డి పై వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక మోటారు సైకిల్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించారు. అనుమానం కలిగి వారిని నిలిపివేసి మధ్యవర్తుల సమక్షంలో తనిఖీ చేయగా మోటార్ సైకిల్ సీటు లోపల గంజాయి దాచినట్లు గుర్తించారు.పట్టుబడిన నిందితులు 1) రాజ్ పుత్ కమల్ సింగ్ (67స")-ఎల్లిపూరు గ్రామం కామారెడ్డి జిల్లా తెలంగాణ 2) ఆకుల వంశీకృష్ణ (29స")–గొట్టిముక్కల గ్రామం దోమకొండ మండలం కామారెడ్డి జిల్లా తెలంగాణ. విచారణలో వారు ఒడిస్సా బోర్డర్ పరిసర ప్రాంతం నుంచి గంజాయిని కొనుగోలు చేసి కామారెడ్డి వైపు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు వెల్లడయింది. రెవెన్యూ అధికారుల సమక్షంలో తూకం వేగా మొత్తం 10.750 కిలోల గంజాయి ఉండగా ప్యాకింగ్ అనంతరం పంచినామ అనంతరం 10.150 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. హీరో గ్లామర్ మోటార్ సైకిల్ (టీజీ 17ఏ 1355)రెండు మొబైల్ ఫోన్లు నిందితులపై ఎన్ డి పి ఎస్ యాక్ట్–1985 ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. గంజాయి అక్రమ రవాణాను అదుపుకున్నందుకు పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు జీలుగుమిల్లి సీఐబి వెంకటేశ్వరరావు,వి క్రాంతి కుమార్ ఎస్సై మరియు సిబ్బందిని ఏలూరు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు ఇలాంటి చర్యలు మరింత బలోపేతం చేయాలని సూచించారు.

# సమరశీల పోరాటాల ద్వారానే కార్మిక హక్కులను రక్షించుకుందాం

ఐఎఫ్టియు నాయకులు కార్మిక వర్గం పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా



ఇఫ్టు అనుబంధ ఏలూరు జట్టు కార్మిక సంఘం 21వ, వార్షికోత్సవ సభ మర్చ్ అండ్ చాంబర్ హాలులో యూనియన్ కార్యదర్శి గడాల రాంబాబు అధ్యక్షతన సభ జరిగినది. సభకు ముందు వై ఎం హెచ్ హాలు వద్ద ఉన్న స్తూపం దగ్గర జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని హమాలి ముఠా అధ్యక్షులు దూళ్ళ వీరనాయుడు తో జండా ఆవిష్కరణ చేయడం జరిగినది. యూనియన్ స్తూపం వద్ద జెండా ఆవిష్కరణ చేసిన్ది అక్కడి నుండి ప్రదర్శనగా చాంబర్ వద్దకు వెళ్లటం జరిగినది. తదనంతరం సభ జరిగినది. ఈ సభను ఉద్దేశించి బద్దా వెంకట్రావు ఐఎఫ్టియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడులను ప్రవేశపెట్టినారు. ఇప్పటికే ఏ హక్కు లేనటువంటి అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలి ముఠా కార్మికులకు పని లేదు, ఉన్న పనికి భద్రత లేదు, హమాలి ముఠా కార్మికుల రక్షణ కోసం ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఆంధ్రప్రదేశ్లో బాబు సర్కార్ ముఠా కార్మికుల రక్షణ కోసం ప్రత్యేక రాయితీలు ఏర్పాటు చేస్తాం అని ఎలక్షన్లో హామీ ఇచ్చినారు. బాబు సర్కార్ ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేసే దిశగా ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఏలూరు నగరంలో ఉన్న పరిశ్రమలను పూర్తిగా మూసివేసినారు కార్మికులను చెట్టుకొక్కరు, పుట్టకొకలుగా వీధిన పడ్డారు. వారిని రక్షించవలసినటువంటి బాధ్యత ప్రభుత్వం పాలకవర్గాలపైన ఉంది. తక్షణం నగరంలో ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించవలసిన బాధ్యత పాలకవర్గ మీద ఉన్నదని గుర్తు చేసినారు. అదేవిధంగా బాబు సర్కార్ ఎనిమిది గంటలు కాదు 10 గంటలు పని చేయాలని సర్కులర్ జారీ చేశారు. కార్మిక వర్గంపై పెను దాడి చేస్తున్నారు. అసలే పనిలేదు, ఉపాధి లేదు ఉద్యోగ భద్రత లేదు అనేక ఇబ్బందుల వలయములో కార్మిక వర్గం ఉంటే నాలు లేబర్ కోడులను అమలు చేసే దిశగా ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం అంత ఐక్యమై సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని వెంకట్రావు తెలియజేస్తున్నారు. ఈ సభను ఉద్దేశించి ఐ. ఎఫ్. టి.యూ.అనుబంధ ఏలూరు మార్కెట్ యార్డ్ హమాలి వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఏ ప్రభుత్వాలు పాలనలోకి ప్రవేశిస్తారో వారు కార్మిక వర్గం కోసం ఆలోచన చేయాలని ఉపాధి కల్పించే విధంగా ఉండాలని, ఆ కోణంలో ప్రభుత్వ విధానాలు ఉండాలని, అలా కాకుండా శ్రమను కష్టాన్ని పెట్టుబడిదారి వర్గానికి అప్పు చెప్పే విధంగా ఆలోచన చేయకూడదని ప్రభుత్వాలకు గుర్తు చేసినారు. ఈ సభ కార్యక్రమంలో కోశాధికారి ముగం అప్పారావు సంవత్సరం నాటి రిపోర్టును చదివి వినిపించినారు, ఈ కార్యక్రమానికి హాజరైన వారు పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు కాకినాని మాట్లాడినారు, మరియు జగ్గరపు రమణ, అన్నవరం, గునుపూడి నాగేశ్వరరావు, జనార్దన్, ఈశ్వరరావు, విష్ణు, తిరుపతిరావు, తదితరులు నాయకత్వం వహించినారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



**అమలాపురం, ప్రజాభూమిప్రతినిది.**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) రాహుల్ మీనా ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లను స్టేషన్లకు పిలిపించి వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిరోధించా లని రౌడీ షీటర్లు పాత నేర చరిత్రను విడిచిపెట్టి, మంచి జీవనం గడిపేలా వారికి మార్గనిర్దేశం చేసారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే, కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంగా హెచ్చరించారు.నేరాలకు దూరంగా ఉంటూ గౌరవప్రదమైన జీవనోపాధిని ఎంచుకోవాలని వారికి సూచించడం జరిగింది.ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ, "జిల్లాలో ఎలాంటి అసాంఘీక శక్తులు, రౌడీయిజం, గూండాయిజంలకు తావు లేకుండా చూస్తాము. నేరాలకు పాల్పడే వారిపై, పాత నేరాలను పునరావృతం చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోము. ఈ కౌన్సిలింగ్ ద్వారా వారు తమ ప్రవర్తనను మార్చుకుంటారని ఆశిస్తున్నాము," అని తెలిపారు.

## నేడు యధావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కలెక్టర్

ఆర్. మహేష్ కుమార్.

అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.



నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ కార్యక్రమం జిల్లాస్థాయిలో స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు యధావిధిగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కా రానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టను న్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చునని ఆయన ప్రకటనలో తెలిపారు.

## కోటిపల్లి - ముక్తేశ్వరం రోడ్ బ్రిడ్జి పై మంత్రి దృష్టి పెట్టాలి



**బిజేపి శ్రేణులు మంత్రి సుభాష్ కు వినతి.**

**రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి**

రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు జిల్లాలు విడదీసినప్పుడు తమ నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలపమని డిమాండ్ తీసుకోచ్చినా ప్రభుత్వం ఆదిశగా ఏ విధమైన చర్యలు తీసుకోలేదని కనీసం కోటిపల్లి- ముక్తేశ్వరం రోడ్ బ్రిడ్జి కోసమైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించాలని పలువురు బిజెపి శ్రేణులు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాష్ ని కోరారు.ఈమేరకు ఆదివారం రామచంద్రపురానికి చెందిన పలువురు బిజెపి శ్రేణులు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు జిల్లా విభజన విషయంలో అన్యాయమే జరిగిందని అన్నారు.ఈ అన్యాయాన్ని, దూర భారాలను తగ్గించాలంటే ఇక మిగిలిన మార్గం కోటిపల్లి టు ముక్తేశ్వరం రోడ్డు వంతెన నిర్మాణం చేయడమే. కాబట్టి నియోజకవర్గ ఎమ్మెల్యేగా, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా సుభాష్ విషయంపై శ్రద్ధ పెట్టి ముఖ్యమంత్రి దృష్టికి ఈ రోడ్డు మార్గము వంతెనను నిర్మాణానికై ప్రయత్నం చేయాలని కోరారు.ఇందుకోసం నిధులను కేటాయింపు చేయించి ముఖ్యమంత్రి చేత ఒక ప్రకటనను చేయిస్తే ప్రజలకు నమ్మకంగా, ధైర్యంగా ఉంటుందని తమ అభిప్రాయాలు తెలియజేశారు కోటిపల్లి టు ముక్తేశ్వరం రైలు వంతెన నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది. దీనికి 80% నిధులు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని మిగిలిన 20 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉందన్నారు. ఆ నిధులు ఇవ్వకపోవడం వల్లే ఆ నిర్మాణం మధ్యలో ఆగిపోయిన విషయం అందరికీ తెలిసినదే నాని పేర్కొన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే ఆ బ్రిడ్జి మొదలైందని గుర్తు చేశారు. మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వమే వచ్చింది కాబట్టి ఈ విషయాన్ని కూడా మంత్రిగ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని పట్టణ బిజెపి కమిటీ మంత్రి సుభాష్ ని ఈసందర్భంగా కోరింది.

## కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి పునాదులు.

**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే మన లక్ష్యం కావాలి .**

**చురుకైన కార్యకర్తలకు మరింత ప్రోత్సాహం.**

**ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేసిన మంత్రి సుభాష్, ,సత్యం.**

**రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి .**



కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ పునాదులని, కష్టపడుతూ చురుకుగా పనిచేసే కార్యకర్తలకు తగిన ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాల పంపిణీ జరిగింది. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి నందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ప్రశంసా పత్రాలు ఇచ్చి మరింత ప్రోత్సహించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఆదివారం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పాలనను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించడంలో నాయకులు, కార్యకర్తలు పోటీ పడాలన్నారు.భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో కొనసాగాలని ప్రోత్సహిస్తూ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జి లతోపాటు పలువురు కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల మన్ననలు పొందామన్నారు. ఇదే స్ఫూర్తితో అందరినీ సమన్వయం చేసుకుని పార్టీ బలోపేతంకు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ ని శిష్టా

## కుటుంబరావు ప్రమాణస్వీకారం మహోత్సవానికి ఆహ్వానం

**ప్రజాభూమి ప్రతినిధి అమలాపురం**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంకోనసీమ తిరుమల గా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ ని ఆహ్వానించారు. భారతీయ జనతా పార్టీ నుంచి ధర్మకర్తల మండల సభ్యులుగా ఎన్నికైన సీనియర్ నాయకులు శిష్టా కుటుంబరావు అమలాపురంలో నల్లా పవన్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వాడపల్లి వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేసి ప్రమాణస్వీకారం మహోత్సవానికి రావలసిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నల్లా పవన్ మాట్లాడుతూ సీనియర్ నాయకులుగా శిష్టా కుటుంబరావు కి ధర్మకర్తల మండలి సభ్యులుగా ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామిని అనేకమంది భక్తులు ఏడు వారాలు ఏడు ప్రదక్షిణలు చేసి దర్శనం చేసుకుంటారని, ఈ ప్రమాణస్వీకారానికి జిల్లా బీజేపీ శ్రేణులు హాజరై, స్వామివారిని దర్శించుకోవాలని కోరుతున్నానని తెలిపారు.

## నకిలీ ఇసుక వే బిల్లుల పట్టివేత

**ప్రక్కిలంకలో తెల్లవారుజామున సంయుక్త తనిఖీలు రెండు వాహనాలు స్వాధీనం**

**ఎడి మైన్స్ డీ ఫణి భూషణ్ రెడ్డి**

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



జిల్లా గనులు భూగర్భ శాఖ, జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం సంయుక్తన్గా ప్రక్కిలంక లో నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో నకిలీ వే బిల్లులతో అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక లారీలు శనివారం రాత్రి పట్టు బడ్డాయని జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఈ తనిఖీల్లో ఇసుకను తరలిస్తున్న ఏ.పి 39 టి.క్యూ 0007, ఏ.పి 37 టి.ఈ 6979 నంబర్లతో ఉన్న రెండు వాహనాలను గుర్తించి తనిఖీ చేయగా, డ్రైవర్లు చూపిన వే బిల్లులపై ఉన్న క్యూ.ఆర్ కోడ్లను 'విజిలెన్స్ యాప్ ఫర్ సాండ్ బిల్స్' ద్వారా స్కాన్ చేయగా, యాప్‌లోను, ఆంధ్రప్రదేశ్ ఇసుక నిర్వహణ వ్యవస్థ పోర్టల్‌లోను ఎటువంటి డిస్పాచ్ వివరాలు లభించలేదనీ గుర్తించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా, వే బిల్లులపై ముద్రించిన ఫాంట్ శైలి, డిస్పాచ్ యాప్ ద్వారా జారీ చేసే అసలు వే- బిల్లుల ఫాంట్‌కు భిన్నంగా ఉండటంతో, సంబంధిత వే బిల్లులు నకిలీవిగా నిర్ధారణ చేయడం జరిగిందనీ తెలిపారు. ఈ నేపథ్యంలో సదరు రెండు వాహనాలను స్వాధీనం చేసుకొని, తాళ్ళపూడి పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు భద్ర పరచుటకు అప్పగించామన్నారు.అలాగే, ప్రక్కిలంక-1 డిసిల్టేషన్ రీచ్‌లో డిసిల్టేషన్ చేసి ఇసుక రవాణాకు ఏజెన్సీగా ఎంపికైన 'ది గణేష్ బోట్స్మెన్ సాండ్ వర్కర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్' సంస్థ నకిలీ ఇసుక వే బిల్లులు జారీ చేసినట్లు గుర్తించడంతో, చట్ట ప్రకారం తగిన సెక్షన్ల కింద చర్యలు తీసుకునేందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తాళ్ళపూడి పోలీస్ స్టేషన్ అధికారులను కోరారు. తదుపరి చర్యగా, సదరు సొసైటీకి కేటాయించిన శాండ్ సప్లై పాయింట్ లాగిన్ ఐడీ ని పోర్టల్‌లో బ్లాక్ చేయడం జరిగింది.ఇకపై ఏ ఇసుక రీచ్ ఏజెన్సీలు అయినా నకిలీ వే బిల్లులు జారీ చేసినట్లు తేలితే, సంబంధిత ఏజెన్సీని రద్దు చేయడమే కాకుండా, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా గనులు,భూగర్భ శాఖ అధికారి హెచ్చరించారు.ఈ సంయుక్త ఆపరేషన్‌లో జిల్లా గనులు, భూగర్భ శాఖ సర్వేయర్ పట్నాల శ్రీనివాస్, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఎస్ఐ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.



**ఎస్ఐ నాగేశ్వరరావు.**

**రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.**

వాహనాలు నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని రామచంద్రపురం ఎస్ఐ నాగేశ్వరరావు హెచ్చరించారు.ఈమేరకు ఆదివారం రామచంద్రపురం పట్టణం రాజగోపాల్ సెంటర్లో వేగంగా వాహనాలు నడుపుతూ, సైలెన్సర్ మార్చి వేరోక సైలెన్సర్లు పెట్టి , సైలెన్సర్ లేకుండా తీవ్రమైన ధ్వని చేసుకుంటూ మెయిన్ రోడ్లో వేగంగా వెళుతున్నా వాహనాల్ని అదుపు చేసే క్రమంలో భాగంగా ఒక మోటార్ సైకిల్ ను రాజగోపాల్ సెంటర్ లో అదుపులో తీసుకొని ఆ వాహనానికి రూ 11,500 రూపాయలు జరిమానా విధించారు. ఎవరైనా సరే రామచంద్రపురం పరిధిలో వాహనాలను అతివేగ నడపడం గాని లేదా సైలెన్సర్లు తీసి నడపడం గాని లేదా వేరొక సైలెన్సర్ లో వాహనానికి తగిలించి వేగంగా వాహనాలు నడిపి ప్రజల యొక్క స్వేచ్ఛ జీవితానికి ఇబ్బంది కలిగే విధంగా తీవ్రమైన ధ్వనీతో ఇబ్బంది పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు.

## ప్రపంచ తెలుగు మహాసభలకు తండ్రి తనయులుకు ఆహ్వానం,

**అమలాపురం,ప్రజాభూమి ప్రతినిధి**



తెలుగు వారి అనురాగ సంగమం పేరుతో ప్రజా గాయకులుఆంధ్రసారస్వతపరిషత్తు అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ పర్యావేక్షణలో 2026 జనవరి 3,4,5తేదీలలో, విజయవాడ అమరావ తిలో, శ్రీ సత్యసాయి విద్య విహార్



ప్రాంగణంలో మూడోవ ప్రపంచతెలుగు మహాసభలు అంగరంగ వైభవంగా జరగ బోతున్నాయి. ఈ నభలకు ప్రియంతవా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, వివిధ రాష్ట్రాల గవర్నర్లు,ఎంతో మంది సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు కవులు కళాకారులు పాల్గోనున్నారు ,తెలుగు తల్లికి సహ్రస కవిత నీరాజనం పేరుతో వేయి మంది కవులుతోజరగబోయే కవి సమ్మేళ నంలోఎస్.సంసోనుకూలుతున్న ఖరాలు,ఎస్.కావ్య"నేనుఅమెరికా పోను నాన్న"ఎస్ కీర్తన" చిదిమే స్తున్నా బాల్యం" అనే కవితలు వినిపించ బోతున్నారు.స్థానిక శ్రీ వేంకటేశ్వర డిగ్రీకళాశాలలో పనిచేస్తున్న ఎస్.సంసోను,కర్సపాడెంట్,కె.నరసింహారావు, ప్రిన్సిపాల్ మనోహర్,సేవారత్న కరాటం ప్రవీణ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ హైస్కూల్ హెచ్ ఎమ్, విజయకుమారితదితరులు ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు,

## తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుంది

**డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు.**

**రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి.**



తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని ప్రతి ఒక్కరూ కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.ఈమేరకు చీడిగ గ్రామంలో ఉన్న సత్యవతి హైట్స్ అపార్ట్మెంట్లో ఇటీవల కాకినాడ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించబడిన కరప మండల అధ్యక్షులు శ్రీ దేవ్ వెంకన్నకి పితాని జయరాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉచిత రీతిని సత్కరించారు .మరో విశిష్ట అతిథి మాజీ జెడ్పిటిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పార్టీకి వెంకటేశ్వరరావు కుటుంబం గత 30 సంవత్సరాల నుంచి ఎంతగానో కష్టపడుతుందని వారు తండ్రి సర్పంచ్ గా కూడా పనిచేశారని ఎప్పుడూ పార్టీ కార్యక్రమాలకి విలువ ఇస్తూ కృషి చేస్తూ వస్తున్నారని ఆయనకి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఇవ్వడం హర్షణీయమని తెలియజేశారు. కార్యక్రమంలో బాబురావు వాసంశెట్టి శ్రీనివాసరావు కృష్ణారావు బలిరెడ్డి సతీష్, రాజీవ్, బావవరం మాజీ సర్పంచ్ సుందరపల్లి వీర వెంకట సత్యనారాయణ కోటమ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రాధాకృష్ణకు సత్కారం.



**రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి.**

రామచంద్రపురం మండలం ద్రాక్షారామం కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ నరాల రాధాకృష్ణకు కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు వారు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఐ బ్యాంక్ 19వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఐ బ్యాంకు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జే. నరసింహ నాయక్, జిల్లా అందత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ వి .శ్రీవిద్య, ఐ బ్యాంకు చైర్మన్ డాక్టర్ దామెర విజయలక్ష్మి, ఐ బ్యాంక్ సెక్రటరీ డాక్టర్ బాదం బాలకృష్ణ ల చేతుల మీదుగా రాధాకృష్ణను దుశ్శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. నేత్రదానం ప్రోత్సహించడానికి చేసిన కృషిని ఈసందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ఐ బ్యాంకు కోశాధికారి దాసరి సాయి కృష్ణ, ట్రస్టీలు సీమకుర్తి పాపారావు, ప్రజల పార్టీ కనకరాజు, డాక్టర్ రావుల శ్రీరామ్, చెలికాని వెంకట సూర్యారావు, పైడా వెంకటనారాయణ, తేతలి రామకృష్ణారెడ్డి, పైడా సోమేశ్వరరావు, నేత్రదాతల కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి మహోత్సవానికి సర్వం సిద్ధం

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**



రెండో భద్రాద్రిగా పేరుగాంచిన, శబరి గోదావరి సంఘమ తీరమున శ్రీ రామగిరి గ్రామం వద్ద కొండపై వెలసియున్న శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి ఆలయం వద్ద ముక్కోటి ఏకాదశి మహోత్సవానికి సర్వం సిద్ధమైందని, ఆలయ చైర్మన్ పెందుర్తి సుదర్శనరావు, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ తెలిపారు. ఆదివారం శ్రీరామగిరి కొండపైన ఆలయ ప్రాంగణాన్ని వారు సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై అధికారులతో, ఆలయ అర్చకులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనాలు, పూజా కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పవిత్ర శబరి గోదావరి సంగమంలో లాంచీపై నిర్వహించనున్న తెప్పోత్సవ కార్యక్రమం ఈ ఏడాది ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని, దైవ దర్శనంతో పాటు గోదావరి తీరంలో జరిగే తెప్పోత్సవాన్ని తిలకించడం భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుందని వివరించారు. ఈ నెల 29వ తేదీన పవిత్ర వైకుంఠ ఏకాదశి, 30వ తేదీన ఉత్తర ద్వార దర్శనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్తర ద్వారం గుండా దర్శనం చేసుకునే ప్రతి భక్తుడి మనసులోని కోరికలు నెరవేరుతాయని, స్వయంభూ శ్రీ సీతారాముల స్వామివారి ఆశీస్సులు వారి జీవితాలకు వెలుగులు నింపుతాయని భక్తుల గాఢ విశ్వాసంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, ఉపసర్పంచ్ దుర్గారావు, బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ, ప్రధాన కార్యదర్శి పాయం రామారావు, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బీరక సూర్యప్రకాశ్ రావు, ఎస్టీ సెల్ నాయకులు సవలం రాజేంద్రప్రసాద్తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## కొత్తపేట డివిజన్ డిప్యూటీ ఏవో గా వెంకటేశ్వర్ రావు

**అమలాపురం ప్రజా భూమి ప్రత**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏపీటీఎఫ్ 1938 జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొత్తపేట డివిజన్ డిప్యూటీ ఈవో గా బాధ్యతలు చేపట్టిన కె. వెంకటేశ్వర రావు ని అమలాపురంలో కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. పాఠశాలల విద్యాభివృద్ధికి ఏపీటీఎఫ్ 1938 జిల్లా శాఖ తమకు పూర్తిగా సహకరిస్తుందని అలాగే ఉపాధ్యాయుల సమస్యల పట్ల పాఠశాలల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అధ్యక్షులు ఎస్ ఎన్ మునేశ్వరరావు తెలియ జేశారు,ప్రస్తుతం విద్యా శాఖలో ఉపాధ్యాయులపై పని భారం పెరిగిందని దాని ఫలితంగా విద్యా ర్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని దీనిని సరి చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని రాష్ట్ర కౌన్సిలర్ జీవివి సత్యనారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి జి. వెంకటే శ్వరరావు జిల్లా ఉపా ధ్యక్షులు ఎం. రాజశేఖర్ , జిల్లా కార్యదర్శి శ్రీ కే. వెంకటేశ్వరరావు,అల్లవరం మండల అధ్యక్షులు కే ,రత్నం రాజు ,అమలాపురం మండల అధ్యక్షులు పి.మోహన రావు, ముమ్మిడివరం ప్రధాన కార్యదర్శి పి.రాంబాబు తదితరులు పాల్గొని డిప్యూటీ ఈవో కి శుభాకాంక్షలు తెలియ జేశారు.

## ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

**ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.**



ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పై ఎమ్మెల్సీ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, అటువంటి వ్యాఖ్యలు మానుకోవాలని, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ అన్నారు. ఎమ్మెల్యే పై ఎమ్మెల్సీ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఈ మేరకు మండల టీడీపీ నాయకులు స్తానిక విఆర్ పురం పోలీస్ స్టేషన్లో ఆదివారం పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్సీ రంపచోడవరం నియోజకవర్గం ఎస్టీ ఎమ్మెల్యే అయినటు వంటి మిరియాల శిరీషదేవి పై తరచూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, ఆయన చర్యల వలన ప్రభుత్వ ప్రతిష్టకు కూడా భంగం కలిగిస్తున్నారని, ఆయన మాటలు ద్వారా నియోజకవర్గంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా భావోద్వేగాలను రెచ్చగొడుతూ అలజడులు వాతావరణం సృష్టిస్తున్నారానీ, ఇదంతా కేవలం గిరిజన మహిళన్న చులకన భావంతో తరచూ ఇలా మాట్లాడుతూ పురుషాధిపత్యం ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా సభలు సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తూ నియోజకవర్గంలో యుద్ధ వాతావరణానికి పురిగొలపుతున్నాడనీ, ఈయన ప్రవర్తన ద్వారా ప్రజల్లో భయకంపితులిగా ఉన్నారనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, ఎంపిటిసి వాళ్ల వెంకటేశ్వరరెడ్డి, బీరపు సూర్య ప్రకాశరావు, ముత్యాల సిద్దు, పాయం రామారావు, గొంది చంద్రయ్య, సవలం రాజు, జంగాల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ ను మర్యాద పూర్వకంగా కలిసిన

## మాజీ ఎంపీ చింతా అనురాధ



**అమలాపురం ప్రజాభూమిప్రతినిధి**

రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ని రామచంద్రాపురం, హస్నాబాద్ లోని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసిన అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ అనురాధ వెంట మోటూరి సత్యం కాపు అంబికా శ్రీను ఉన్నారు ,

## ఉద్భవ్ రత్న అవార్డు అందుకున్న నవ తేజ

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**

యూత్ గేమ్స్ కౌన్సిల్ ఇండియా ఆధ్వర్యంలో డిసెంబర్ 24, 2025న న్యూఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో వై జి సి ఐ నేషనల్ స్పోర్ట్స్ అవార్డ్స్ 2025 ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మాజీ కేంద్ర మంత్రి నాగమణి కుష్వాహా జీ ప్రత్యేక అతిథిగా, అలాగే బిహార్ ప్రభుత్వం దిషా కమిటీ సభ్యుడు డా. రాజన్ సింగ్ గౌరవ అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తూర్పు




గోదావరి జిల్లాకు చెందిన బ్యాడ్మింటన్ క్రీడాకారుడు నవతేజ అనసూరి, తండ్రి అనసూరి రవికిరణ్, తల్లి అనసూరి హేమమాలిని కుమారుడు, తన అత్యుత్తమ ప్రతిభ, నిరంతర ప్రదర్శనకు గాను "ఉద్భవ్ రత్న" అవార్డును అందుకున్నారు. బ్యాడ్మింటన్ క్రీడలో ఆయన చూపిన క్రమశిక్షణ, అంకితభావం మరియు విశేష ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డు ప్రదానం చేయబడింది.గ్రామీణ స్థాయి నుంచే ప్రతిభను గుర్తించి జాతీయ స్థాయిలో గౌరవించడమే వై.జి.సి.ఐ. లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. నవతేజ అనసూరికి లభించిన ఈ గౌరవం ఆయన కుటుంబానికి, తూర్పు గోదావరి జిల్లాకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి 6
సోమవారం 29 ,డిసెంబర్ 2025

# కొండెక్కిన కూరగాయల ధరలు...!!

**-మార్కెట్ లో మాయ**
**-దళారుల చేతుల్లో దగా పడుతున్న రైతులు**
**-కొనలేక పోతున్న సామాన్యులు**



**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

వ్యవసాయ మార్కెట్ వ్యవస్థలో అనేక మాయలు దాగి ఉన్నాయి. కష్టపడి పంట పండించిన రైతులకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. మరోవైపు అదే పంట వినియోగదారుడి చేతికి చేరేసరికి ఆకాశాన్ని అంటిన ధరలతో కనిపిస్తుంది. ఈ వ్యత్యాసానికి ప్రధాన కారణం మార్కెట్ లో రాజ్యమేలుతున్న దళారీ వ్యవస్థే.... కూరగాయల ధరలు రోజు రోజుకు ఎగబాకుతున్నాయి. ఏ కూరగాయలు కొందామన్న కేజీ రూ. 60కి తక్కువ రావడం లేదు. బీరకాయలు, బీన్స్, బీట్ రూట్, చిక్కుడు కాయలు, టమోటా తదితర కూరగాయలు సెంచరీ కొడుతున్నాయి. కూరగాయల ధరలు పెరుగుదలకు ప్రకృతి వైపరీత్యాలతో పాటు సీజన్ అంశాలు కారణమవుతున్నాయి. ఇటీవల ముంతా తుఫాను ప్రభావంతో వందలాది ఎకరాల్లో కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. నూతన సంవత్సరంతో పాటు సంక్రాంతి పండుగ వస్తున్న నేపథ్యంలో కూరగాయల వినియోగం అధికంగా ఉండడంతో ఇదే అదునుగా వ్యాపారులు అధిక ధరలకు కూరగాయలను విక్రయిస్తున్నారు. ఆరుగాలం కష్టపడి కంటికి రెప్పలా తన పంటను రైతులు కాపాడి మార్కెట్ కు తీసుకొస్తే అక్కడ నిజమైన ధర నిర్ణయించే అధికారం అతనికి ఉండడం లేదు. దళారులు, మధ్యవర్తులు కలిసి మార్కెట్ లో మాయను సృష్టించి, ధరలను కృత్రిమంగా తగ్గించి రైతులు నష్టపరుస్తున్నారు. పంట కోసం వెచ్చించిన పెట్టుబడులు అప్పులు చేయడంతో గిట్టుబాటు ధర రాకపోయినా తప్పనిసరిగా తక్కువ ధరలకే పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఫలితంగా రైతు శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదు. ఇక అదే పంట పట్టణాల్లో ఉన్న వినియోగదారులు, మార్కెట్ కు చేరే సరికి ధరలు అనేక రెట్లు పెరుగుతున్నాయి. ముఖ్యంగా కూరగాయల ధరలు సామాన్యుడి బడ్జెట్ ను దాటిపోతున్నాయి. రైతు తక్కువకు అమ్మిన టమోట, ఉల్లి, మిర్చి వంటి కూరగాయలు వినియోగదారుడికి చేరేసరికి విలాస వస్తువులుగా మారుతున్నాయి. ఈ ధరల పెరుగుదలకు సరైన నియంత్రణ లేకపోవడం, నిల్వలు, కృత్రిమ కొరతలు సృష్టించడం వంటి కారణాలు దీనికి ప్రధాన కారణం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 30 వేల ఎకరాల్లో కూరగాయలు సాగవుతున్నాయి. వీటిలో



క్యాబేజీ, బెండకాయలు, దొండకాయలు, వంకాయలు, టమాటా, అనపకాయలు, చిక్కుడుకాయలు, తోటకూర, ముల్లంగి మునగకాయలు, మిరప తదితర రకాల కూరగాయలు ఇక్కడే పండిస్తున్నారు. కూరగాయల సాగు దిగుబడి బాగానే ఉన్నా తరుణంలో ఇటీవల వచ్చిన మొంథా తుఫాను రైతులకు తీవ్రంగా దెబ్బతీసింది. దీంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి సమయంలో మంచు ఎక్కువగా కురవడంతో దీని ప్రభావం పంటలపై సైతం పడుతున్నది. తుఫాను, వర్షాలు, మంచు ను సాకుగా చూపి వ్యాపారులు అధిక ధరకు విక్రయిస్తున్నారు. మరోవైపు దళారుల హవా కొనసాగుతుండడంతో ధరలు దిగి రావడం లేదు. రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి, వాటిని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. పక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రం నుంచి ఎక్కువగా కూరగాయలు వస్తున్నాడంతో దళారులు, వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇక్కడ ఎక్కువ ధరకు అమ్మి లాభాలు పొందుతున్నారు.

**పాలకులు... అధికారుల నిర్లక్ష్యంతో మూతబడిన రైతు బజార్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్న సమయంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులు పండించిన పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయించుకునే విధంగా రైతు బజార్ వ్యవస్థను తీసుకొచ్చింది. హిందూపురం పట్టణంలో రైతు బజార్ మార్కెట్ ను సైతం నిర్మాణం చేశారు. అయితే పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో రైతు బజార్ మూత పడిపోయింది. అదే స్థలాన్ని కూరగాయల టోకు వ్యాపారులకు కేటాయించారు. చుట్టుపక్కల ఉన్న గ్రామాల రైతులు వారు పండించిన పంటను అర్ధరాత్రి సమయంలో చలిలో వణుకుతూ తెల్లవారుజామున మార్కెట్ కు తీసుకొచ్చి దళారుల చేతుల్లో పెడుతున్నారు. వారు నిర్ణయించింది ధర... ఇచ్చిందే డబ్బు అన్న తరహాలో రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రైతు బజార్ లు వినియోగంలోకి తీసుకొచ్చి, రైతులు నేరుగా వ్యాపారులు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తే రైతులకు మంచి ధరతో పాటు వినియోగదారులకు తక్కువ ధరకే కూరగాయలు అంది అవకాశం ఉంది.

**వ్యాపారులు మూడు రకాలుగా దోపిడీ**

కూరగాయల విషయంలో వ్యాపారులు మూడు రకాలుగా దోపిడీ సాగిస్తున్నారు. రైతుల నుంచి టోకుగా తక్కువ ధరకు కొని వినియోగదారులకు అధిక ధరకు అమ్ముతున్నారు. అదేవిధంగా కమిషన్ పేరుతో రైతుల నుంచి దోచుకుంటున్నారు. దీంతో రైతులకు గిట్టుబాటు ధర రాకపోవడంతో పాటు వారి నెత్తిన కమిషన్ పేరుతో దళారులు దోచుకుంటున్నారు. ఇటు వినియోగదారులపై అధిక భారం పడుతుంది. మరో వైపు తూకంలో మోసగిస్తున్నారు. అధికారులు ఎవరు మార్కెట్ వైపు కన్నెత్తి చూడకపోవడంతో వ్యాపారులు చెప్పింది ధర ఇచ్చిందే తూకం అన్నట్టుగా సాగుతున్నది.

**రైతుబజార్ ధరలు:** కూరగాయ రకం కిలో ధర ,వంకాయలు రూ.30, టమోట రూ.70, బెండకాయలు రూ. 60, కాకరకాయలు రూ.60, బీరకాయలు రూ.60, క్యాబేజి రూ.40, చిక్కుడు రూ.100, క్యారెట్ రూ.100, దొండకాయలు రూ.80, బీట్ రూట్ రూ.60, ఉల్లిపాయలు రూ.40, బంగాళదుంపలు రూ.40, అల్లం రూ.80, పచ్చిమిర్చి రూ.100, వెల్లుల్లి రూ.200, గోరుచిక్కుడు రూ.80, మునగకాడలు రూ.400, క్యాప్సికం రూ.80, కీరదోసకాయలు రూ.30, కందదుంపలు రూ.60, అలసందులు రూ.60 వంతున ధరలు పలుకుతున్నాయి.

# క్రీడలతో ఆత్మవిశ్వాసం

**-జూడో పోటీల్లో హిందూపురం కేజీబీవీ ఓవరాల్ ఛాంపియన్**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



క్రీడలను అభ్యసనం చేయడం వల్ల ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపుతాయని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం హిందూపురంలో తొలిసారిగా అనంతపూర్ జూడో లీగ్%-%పెనుకొండ జోనల్ స్థాయి జూడో ఛాంపియన్‌షిప్ 2025%-%26ను పట్టణంలోని మహాత్మా గాంధీ మునిసిపల్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ప్రారంభించారు. ఈ జోనల్ స్థాయి జూడో పోటీల్లో కేజీబీవీ సి.కె. పల్లి, కేజీబీవీ హిందూపురం, ఎం.జె.పి.ఏ.పి.బి.సి.డబ్ల్యూ.ఆర్ పాఠశాల పేరూరు, జెడ్పీహెచ్ఎస్ యాలేరు, జెడ్పీహెచ్ఎస్ మామిళ్లపల్లి, జెడ్పీహెచ్ఎస్ ముదిగుబ్బ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 75 మంది క్రీడాకారులు (50 బాలికలు, 25 బాలురు) తమ ప్రతిభను ప్రదర్శించారు. సమగ్రంగా అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన కేజీబీవీ హిందూపురం పాఠశాల ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుంది. ఐదు మంది విద్యార్థులు 5 బంగారు, 4 వెండి, 1 కాంస్య పతకాలు సాధించారు. ఈ గోల్డ్ మెడల్స్ సాధించిన క్రీడాకారులు సెంట్రల్ జోన్ పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. కాంపిటీషన్‌కి క్వాలిఫై అయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, క్రీడల వల్ల క్రమశిక్షణ, పట్టుదల పెరుగుతాయన్నారు. ప్రతి విద్యార్థి తమకు అవగాహన ఉన్న క్రీడలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ దిశగా తల్లిదండ్రులు సైతం ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. జూడో వంటి క్రీడలు శారీరక దృఢత్వం, మానసిక బలాన్ని అందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగాలంటే ఇలాంటి జోనల్ స్థాయి పోటీలు అవసరమని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం, ఎస్సై ప్రసన్న, టీడీపీ న్యాయ విభాగం నాయకులు శివశంకర్, మండల విద్యాధికారులు గంగప్ప, ప్రసన్నలక్ష్మి, టీడీపీ నాయకులు రామాంజినేయులు, కేజీబీవీ ప్రిన్సిపాల్ జె.మాధవి, పీఈటీ సావిత్రి, జూడో కోచ్‌లు ప్రవీణ్ కుమార్, రెడ్డప్ప, రియాజ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు షేక్ ముస్తఫా గారి జ్ఞాపకార్థం మూడు మ్యాచ్‌ల T20 సిరీస్ నిర్వహణ

**ప్రజాభూమి, హిందుపురం ప్రతినిధి**



మా మిత్రులు దివంగత షేక్ ముస్తఫా అన్న జ్ఞాపకార్థం మిత్ర బృందం సంయుక్తంగా ఈరోజు మూడు మ్యాచ్‌ల T20 క్రికెట్ సిరీస్ ను ఘనంగా నిర్వహించింది. ఈ క్రీడా పోటీల్లో షేక్ ముస్తఫా అన్నకు సన్నిహితులైన సుమారు 60 మంది ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సిరీస్‌లో ఉత్కంఠభరితంగా జరిగిన పోటీల అనంతరం రియాజ్ గారి జట్టు విజేతలుగా నిలిచింది. విజేతలకు మరియు పాల్గొన్న జట్లకు తగిన విధంగా బహుమతులు అందజేయడం జరిగింది. బహుమతుల ప్రదాన కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులు, ఉపాధ్యాయులు తమ స్నేహితుడు షేక్ ముస్తఫా అన్నతో గల అనుభవాలు, ఆయనతో ఉన్న మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఆయన స్నేహశీలి స్వభావం, క్రీడలపై ఉన్న ఆసక్తిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని షేక్ ముస్తఫా అన్న మిత్రులు కరణం గోపీనాథ్ సార్ మరియు సలీం సార్ లు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం స్నేహబంధాలను మరింత బలపరచడంతో పాటు, క్రీడల ద్వారా స్మరణాంజలి అర్పించిన కార్యక్రమంగా అందరి మన్ననలు పొందింది.

# అంతర్ జిల్లా షూటింగ్ బాల్ చాంపియన్‌షిప్ రిషి విద్యాలయ విద్యార్థిని జాతీయ స్థాయికి ఎంపిక

**ప్రజాభూమి, ధర్మవరం**



ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లా షూటింగ్ బాల్ చాంపియన్‌షిప్-2025 (సీనియర్ మహిళల విభాగం)లో రిషి విద్యాలయ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని సిరి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని యాజమాన్యం తెలిపింది. అనంతరం యాజమాన్యం నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈ పోటీలు కావలి డీబీఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించబడగా, సిరి అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఎంపికైంది అని తెలిపారు. రానున్న జాతీయ స్థాయి పోటీలు మహారాష్ట్ర సోలాపూర్‌లో జరగనున్నాయి అని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలనే లక్ష్యంతో రిషి విద్యాలయ పాఠశాల నిరంతరం ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జింకా ఉదయ్ కుమార్ పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన సహకారం, ప్రోత్సాహం వల్ల విద్యార్థినికి ఈ స్థాయి అవకాశం దక్కిందని డీన్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్ , సీఏఓ రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్ కల్యాణి, ఏ.ఓ రంగారెడ్డి సిరిని అభినందించి, జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# ఉద్యోగం పొందిన నూతన ఉపాధ్యాయులచే గురువులకు సన్మానం!

**ప్రజాభూమి, హిందూపురం ప్రతినిధి**



ఇటీవల 2025 డియస్సి లో ఉపాధ్యాయులుగా ఎంపికయిన వారు తమకు ఉచితంగా కోచింగ్ ఇచ్చిన గురువులను ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. ఉన్నత పాఠశాలకు బయాలజి సబ్జెక్ట్ కు ఎంపిక అయిన దేవరాజ్, ఆంగ్ల ఉపాధ్యాయుడు గా ఎంపిక అయిన తరుణ్ లు తమ తొలి వేతనం అందుకున్న నేపథ్యంలో తమకు ఉచితంగా కోచింగ్ ఇచ్చిన సలీం, బాబా, క్రాంతి, అల్లాబకాష్ లను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ, మీరు కూడా ఇలాగే భవిష్యత్ లో ఇలాగే నడుచుకుని మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. విద్యాదానం మహాదానమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరణం గోపినాథ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేత సీనియర్స్ ఆర్డీటీ జట్టు

**-షీల్డ్ లు అందజేసిన చైర్మన్**



**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

హిందూపురం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన హెచ్.ఎన్.కే. పండిట్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతగా సీనియర్స్ ఆర్డీటీ జట్టు నిలిచింది. ఎంజిఎం మైదానంలో మూడు నెలల పాటు శని, ఆదివారాలు మాత్రమే 12 జట్లతో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఫైనల్ కు చేరుకుంది. ఈ ఫైనల్ మ్యాచ్ లో హిందూపురం క్రికెట్ అసోసియేషన్ ఆర్.డి.టి. సీనియర్స్, హిందూపురం యునైటెడ్ క్రికెట్ క్లబ్ జట్లు ఫైనల్ కి చేరుకున్నాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, టాలెంట్ హంట్ క్రికెట్ అకాడమీ నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటును హిందూపురం లో క్రీడా అభిమానులకు క్రికెట్ వినోదాన్ని అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. మంచి క్రీడా వినోదాన్ని అందించి, ప్రతిభావంతులైన క్రికెటర్లుగా తయారు చేయడానికి ఇది ఒక వేదికగా తెలిపారు. హెచ్. ఎన్.కే పండిట్ అధ్యక్షులుగా ఉండే సమయంలో హిందూపురంలో క్రికెట్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. హిందూపురం క్రికెట్ అసోసియేషన్ ఆర్.డి.టి. సీనియర్స్ 20 ఓవర్లకు 155/9 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ చేసిన యునైటెడ్ క్రికెట్ క్లబ్ జట్టు 20 ఓవర్లకు 148/7 పరుగులు మాత్రమే సాధించింది. దీంతో అందులో హిందూపురం క్రికెట్ అసోసియేషన్ ఆర్.డి.టి. సీనియర్స్ టీమ్ విన్నర్ గా నిలిచారు. గెలిచిన విన్నర్ టీమ్ హిందూపురం క్రికెట్ అసోసియేషన్ ఆర్.డి.టి. సీనియర్స్ కు రూ.30000/- లు నగదు బహుమతి, రన్నర్ గా నిలిచిన హిందూపురం యునైటెడ్ క్రికెట్ క్లబ్ టీమ్ కు రూ.20000/- లు నగదు బహుమతి, ట్రోఫీ లను అందజేసారు. క్రికెట్ ఆడటంలో గెలుపు ఓటమీ లు సాధారణమైన విషయమని, క్రికెట్ గేమ్ క్రీడా స్ఫూర్తి తో ఆడాలని ఇరువురి జట్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కోచ్ దీపక్, కోచ్ సాయి కిరణ్, పవన్, లోకేష్, రాజు వివిధ జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# ధర్మవరం బాలికలకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్

**ప్రజా భూమి, ధర్మవరం**



ధర్మవరం పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ రామలాలిత్యా వారు మరోసారి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ను సాధించడం జరిగింది. ఈ సందర్భంగా గురువులు బాబు బాలాజీ మాట్లాడుతూ.. ఈ నెల 27 వ తేదీ హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన కూచిపూడి కళావైభవంలో తాము 25 మంది శిష్య బృందంతో పాల్గొని బృందనాట్యం చేయడం జరిగిందన్నారు. దీంతో ఆ సంస్థ వారు నాలుగుసార్లు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ను సాధించడం జరిగిందని తెలుపుతూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. గురువులు మాట్లాడుతూ రాష్ట్ర, భారత దేశంలోని పలుచోట్ల నాట్యములు ప్రదర్శించి, ఆయా రాష్ట్ర ప్రజల మండలను పొందుతూ మంచి గుర్తింపు పొందడం మా అదృష్టమని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు భారత్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ధర్మవరం పట్టణ ప్రముఖులు, కళాకారులు, బంధుమిత్రులు, అధికార అనధికార ఆఫీసర్లు గురువులకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# కసాపురం దేవస్థాన అభివృద్ధికి నా వంతు కృషి



**ఎంపీ అంబిక ప్రజాభూమి**
**అనంతపురం ప్రతినిధి**

అనంతపురం పట్టణంలోని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం కసాపురం దేవస్థానం (గుంతకల్) కార్యనిర్వాహణ అధికారి విజయరాజు మర్యాదపూర్వకంగా కలుసుకొని, వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కసాపురం దేవస్థానం అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో చర్చించారు. జిల్లా స్థాయిలో దేవస్థానం మరింత మంచి స్థానం సంపాదించుకునేలా అభివృద్ధి చేయాలని, ఎంపీ నిధుల ద్వారా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేవాలయంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంపీ అంబికా మాట్లాడుతూ ఇప్పటికే గ్రామం దేవాలయానికి బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తున్నామని, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు నా వంతు కృషి చేస్తానని ఎంపీ అంబికా తెలిపారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు దేవాలయానికి అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడతామని, బస్ షెల్టర్, నక్షత్రవనం, రహదారులు, నీటి వసతి, గది వసతులు, ఆర్చ్, పార్కింగ్, షెడ్స్, ఆధ్యాత్మిక వసతులు వంటి అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యంగా ఉంటానని హామీ ఇచ్చాను. ఈ సమావేశంలో కసాపురం దేవస్థానం అధికారులు, ప్రధాన అర్చకుల బృందం, ఆలయ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ విడుదల

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



అఖిల గాండ్ల సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం విడుదల చేశారు. హిందూపురం పట్టణంలోని వైద్యులు వెంకటరమణ స్వగృహంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆ భగవంతుని ఆయురారోగ్యాలు కలగాలని కోరారు. ఆ సంఘం నాయకులు నూతన సంవత్సర క్యాలెండర్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంఘం నాయకులు నరసింహులు, రంగయ్య, గంగప్ప, ఉత్తన్న, చలపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాభూమి, హిందూపురం ప్రతినిధి**



పట్టణంలోని ఎంజిఎం పాఠశాలలో 2000వ సంవత్సరం పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం ఎంజీఎం పాఠశాలలో ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగనాయకులు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ముచ్చటించారు. అనంతరం విద్యార్థులందరూ కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దాదాపు 50 మంది పాల్గొన్నారు.

# ఈ ఒత్తిడికి ఉపశమనం ఎప్పుడు ?

**ప్రజాభూమి ,ఎన్ పి కుంట**



విద్యాశాఖను అత్యవసర శాఖ గా, పాఠశాలలను ప్రయోగశాలలుగా మారుస్తూ పూటకో నిర్ణయం,రోజుకో ఉత్తర్వు తీసుకొస్తూ ఉపాధ్యాయులను తీవ్రమైన ఒత్తిడికి గురిచేయడం మంచి పరిణామం కాదని, ఒత్తిడి తగ్గించి ఉపశమనం కల్పించాలని జిల్లా అధ్యక్షుడు గజ్జల హరిప్రసాద్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఆర్ అండ్ బి భవనం నందు ఎస్టియు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పాఠశాల స్థాయిలో బోధనేతర కార్యక్రమాలను రద్దు చేసి ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేస్తామని చెప్పి నేడు రోజుకో బోధనేతర కార్యక్రమం ఉత్తర్వు విడుదల చేస్తూ బోధన తప్ప అన్ని కార్యక్రమాలను చేయమంటూ ఉపాధ్యాయుల పై ఒత్తిడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండి యోగాంధ్ర, మెగాపిటీఎం, విద్యా శక్తి కార్యక్రమాలతో పాఠశాలల్లో బోధన కుంటు పడుతున్నదని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించాలని సంకల్పంతో పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అటు విద్యార్థులను ఇటు ఉపాధ్యాయులను తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తుందని తెలిపారు. విరామం లేని విద్యా బోధన వలన ఉత్తమ ఫలితాలు సాధించగలమన్న ప్రభుత్వ నిర్ణయం మనస్థత్వ శాస్త్ర నిరుద్ధమని తెలిపారు. రెండవ శనివారాలు, ఆదివారాలు, సంక్రాంతి సెలవుల్లో సైతం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని షెడ్యూలు విడుదల చేయడం తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. పండగ పూట, సెలవు దినాల్లో కుటుంబంతో ఉపాధ్యాయులు గడిపే స్వేచ్ఛను హరించడం అన్యాయం అన్నారు. తక్షణం కార్యచరణ ప్రణాళికలో సెలవు రోజులను మినహాయించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకమైన వాతావరణ పరిస్థితులకు దృష్ట్యా ఉదయం ఎనిమిది గంటలకు పాఠశాలలకు హాజరు కావడం, సాయంత్రం వేళల్లో మారుమూల ప్రాంతాలకు వెళ్లే పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పరీక్షలు నిర్వహించి వెను వెంటనే మరుసటి రోజు కల్లా మార్కులు నమోదు చేయాలనడం ఎంతవరకు సమంజసమని, ఇది ఉపాధ్యాయులను మానసిక ఒత్తిడికి గురిచేయడం తప్ప మరోటి కాదని తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పాఠశాల స్థాయిలో బోధనేతర కార్యక్రమాలను రద్దు చేసి, ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేసి, ఈ మానసిక ఒత్తిడి నుండి విముక్తి కల్పించాలని తెలిపారు. లేనిపక్షంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం ప్రక్షాళన ఉద్యమ కార్యకరణ ప్రకటించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులు యాదవ్, రాష్ట్ర కౌన్సిలర్ దొడ్డం రవీంద్ర, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు లక్ష్మీ ప్రసాద్, జాఫర్ హుస్సేన్, రవి నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, ఆంజనేయులు, కార్యదర్శులు వీర మహేశ్వర, ఎన్వీఎన్ ప్రసాద్, జిల్లా మైనార్టీ కన్వీనర్ ఖలీల్ రెహమాన్, మండల నాయకులు శ్రీనివాసులు, రమేష్, రామాంజులు, జగదీష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**




మున్సిపాలిటీ పరిధిలోని కొట్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని రుకియా భాను రాష్ట్ర స్థాయి కౌశల్ పోటీల్లో ప్రతిభకనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ తెలిపారు. తిరుపతిలోని సంస్కృత విద్యాపీఠంలో జరిగిన రాష్ట్ర స్థాయి కౌశల్ పోటీల్లో పోస్టర్ విభాగంలో పాల్గొన్న విద్యార్థిని రుకియాబాను రాష్ట్ర స్థాయిలో 4వ స్థానంలో నిలిచిందన్నారు. వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ విద్యార్థినికి ప్రోత్సాహక నగదు బహుమతి, జ్ఞాపిక అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినితో పాటు గైడ్ టీచర్ విజయభార్గవిని హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

## జంతుబలులు, రక్తతర్పణాలు ప్రారంభించిందే తెలుగుదేశం పార్టీ

**టీడీపీ నేతలకు గతంలో తమ కార్యకర్తల జంతు బలులు కనిపించలేదా?**
**ఒకే ఘటనకు టీడీపీకి ఒక న్యాయం .. వైయస్ఆర్‌సీపీకి మరో న్యాయమా?**
**రాష్ట్రంలో విచ్చలవిడిగా మహిళలపై దాడులు**
**అయినా నోరు విప్పని హోంమంత్రి**
**రాష్ట్రంలో రాజ్యమేలుతున్న రాక్షస పాలన**
**పాలనలో మార్పు కోరుతున్న ప్రజలు**
**తగిన బుద్ది చెప్పడం ఖాయం**
**మాజీ మంత్రి తానేటి వనిత**
**ప్రజా భూమి ప్రతినిధి తాడేపల్లి**



జంతు బలులు, రక్తతర్పణాలు చేసే వారిని రాష్ట్రం నుంచి బహిష్కరించాలన్న హోం మంత్రి వంగలపూడి అనిత ప్రకటనపై మాజీ హోంమంత్రి తానేటి వనిత మండిపడ్డారు. జంతుబలులు, ఫ్లెక్సీలకు పొట్టేల తలకాయల దండల వేలాడదీస్తూ.. అసలు ఈ సంస్కృతికి తెరతీసిందే తెలుగుదేశం పార్టీ అన్న సంగతి మర్చిపోవద్దని హెచ్చరించారు. తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... బాలకృష్ణ సినిమా విడుదల సందర్భంగా పొట్టేళ్ల తలలతో దండ కట్టినప్పుడు మీ చట్టాలు ఎక్కడికి పోయాయని నిలదీశారు. అప్పుడు న్యాయంగా కనిపించింది.. ఇప్పుడు అన్యాయమైందా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎప్పటిలాగే చంద్రబాబు తన డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా వైయస్.జగన్ పుట్టిన రోజు వేడుకలకు తెరపైకి తీసుకొచ్చి, ఆ సందర్భంగా ఫ్లెక్సీలు వద్ద పొట్టేల తలలు నరికి రక్త తర్పణం చేశారని నిందిస్తున్నారని, అలాగే లేనిపోని ఆరోపణలతో వైయస్ఆర్‌సీపీ శ్రేణులపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని తప్పుపట్టారు. వైయస్సార్సీపీ నేతలు, కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు నిలబడవని, ప్రభుత్వం చేస్తున్న కక్షసాధింపు చర్యలకు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. వైయస్సార్సీపీ ప్రతి కార్యకర్తకు వైయస్.జగన్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇంకా ఆమె ఏమన్నారంటే..మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైయస్ . జగన్ ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు, ప్రజా సంఘాలు, పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా పాల్గొని కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అదే విధంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు బిడ్లు రాకపోవడంతో ఆత్మరక్షణలో పడిన ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ కు తెరతీసింది. అందులో భాగంగానే ఫ్లెక్సీల్లో వివాదస్పద వ్యాఖ్యలని, వాటి వద్ద పొట్టేళ్ల తలలు నరికారంటూ లేనిపోని ఆరోపణలతో వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతోంది. ఇటీవల గోపాలపురం నియోజకవర్గం నల్లచర్ల మండలం చోడవరం గ్రామంలో జగనన్న పుట్టిన రోజు సందర్భంగా సంబరాలు చేసుకున్న చిన్నపిల్లలు, కార్యకర్తలపై కూడా తప్పుడు కేసులు నమోదు చేసి, థర్డ్ డిగ్రీ ప్రయోగించి శారీరకంగా, మానసికంగా హింసించారు. కోర్టులో ప్రవేశపెట్టే ముందు థర్డ్ డిగ్రీ విషయాన్ని చెప్పవద్దంటూ పోలీసులే బెదిరించడం దారుణం. కార్యకర్తలను టెర్రరిస్టుల్లా చిత్రీకరిస్తూ, నల్లచర్ల మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు నడిరోడ్డుపై నడిపించడం దారుణం.ఇవాళ హోం మంత్రిని ఒకటే ప్రశ్నిస్తున్నాను. జంతు బలులు, రక్త తర్పణం చేసే వారిని రాష్ట్రం నుంచి బహిష్కరించాలని మీరు మాట్లాడుతున్నారు. అయితే ఈ సంస్కృతికి తెరలేపింది ఎవరు? దీన్ని ప్రారంభించింది ఎవరు? హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణ సినిమా విడుదల సందర్భంగా 20 పొట్టేళ్ల తలలు నరికి వాటిని దండలా కుట్టి కటౌట్‌కు వేసిన ఘటన మీ ప్రభుత్వంలోనే జరిగింది కదా. ఆ రోజు ఎవరూ ఖండించలేదు, ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అంటే మీ కార్యకర్తలకు ఒక న్యాయం, వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలకు మరో న్యాయమా? ఇదేనా ప్రజాస్వామ్యం? ఆ రోజు కనిపించని రాక్షసత్వం, ఆరాచకం, అక్రమ కేసులు ఇవాళ మాత్రం ఒక్క ఘటనను బూచిలా చూపించి మా పార్టీ నాయకులు, కార్యకర్తలను నడిరోడ్డుపై నడిపిస్తూ, స్టేషన్‌లో చిత్రహింసలకు గురి చేయడమేనా? ఈ ఘటనకు ముందు హోం మంత్రి అనిత ప్రెస్‌మీట్‌లో 'ట్రీట్మెంట్' ఇస్తామంటూ మాట్లాడారు. ఆ ట్రీట్మెంట్ అంటే థర్డ్ డిగ్రీనే అని అందరికీ తెలుసు. మా పార్టీ వాళ్లను కొట్టమని హోం మంత్రి బహిరంగంగానే ఆదేశాలు ఇస్తున్నారు. థర్డ్ డిగ్రీ సమయంలో వీడియోలు తీయడం, నడిరోడ్డుపై ప్రదర్శన చేయించడం, ముందుగానే టీడీపీ సోషల్ మీడియాలో పోస్టులు రావడం చూస్తే..పోలీసులు స్థానిక టీడీపీ నాయకుల కనుసన్నల్లో పనిచేస్తున్నారని స్పష్టమవుతోంది. చంద్రబాబు గెలిచిన వెంటనే పొట్టేలు తల నరికించి ఫోటోకు రక్తతర్పణం చేసినప్పుడు చట్టాలు గుర్తుకు రాలేదా? కూటమి నేతలు ఏం చేసినా కరెక్ట్, వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలే తప్పు అన్నట్టుగా వ్యవహరించడం ఈ ప్రభుత్వ రాక్షస పాలనకు నిదర్శనం.హోం మంత్రి అనిత హుటాహుటిన వచ్చి నిన్న ప్రెస్‌మీట్ పెట్టి మా నియోజకవర్గంలో జరిగిన జంతు బలిని ఖండిస్తూ మాట్లాడినా, అదే సమయంలో కదిరి నియోజకవర్గంలో గర్భిణిని తన్నింది వైయస్ఆర్‌సీపీ కార్యకర్తేనంటూ తప్పుడు ఆరోపణలు చేశారు. అయితే గర్భిణిని తన్నిన వ్యక్తి చెల్లెలే మీడియా ముందుకు వచ్చి, తన అన్న జనసేన కార్యకర్త అని, చేతిపై పీఎస్‌కే టాటూ కూడా ఉందని స్పష్టం చేస్తూ, వైయస్ఆర్‌సీపీకి ఎలాంటి సంబంధం లేదని చెప్పింది. అయినా నిజాలు బయటకు వచ్చినప్పటికీ జగనన్నను ఉద్దేశించి రాజకీయ జీవితం అన్నట్టుగా హోం మంత్రి వ్యవహరిస్తున్నారు. తన శాఖలో జరుగుతున్న ఘోర తప్పిదాలపై ఒక్క మాట మాట్లాడకుండా, నోరు తెరిస్తే జగనన్నను కించపరచడమే పనిగా పెట్టుకున్నారు. గత 19 నెలల్లో రాష్ట్రంలో ఎంతో మంది యువతులు, బాలికలు, పసికందులు అత్యాచారాలకు, దాడులకు గురవుతుంటే హోం మంత్రి ఒక్కసారైనా బాధితుల పక్షాన నిలబడి మాట్లాడిందా?.అమరావతి రైతులకు ఎన్నో ఆశలు రేపి అధికారంలోకి వచ్చిన మీరు 19 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా అమలు చేయలేకపోయారు. అమరావతి రైతుల్లో తీవ్ర నిరాశ నెలకొంది, గుండెలు పగిలి చనిపోతున్న పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందన్న విషయం అందరూ మాట్లాడుకుంటున్నారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే, ప్రజల దృష్టిని మళ్లించేందుకు పొట్టేలు తల ఘటనను పెద్ద బూచిలా చూపిస్తూ మా నియోజకవర్గంలో జరిగిన సంఘటన ద్వారా రాజకీయ లబ్ది పొందాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. వినుకొండలో నడిరోడ్డుపై రషీద్ అనే మా పార్టీ కార్యకర్తను దారుణంగా హత్య చేసిన ఘటనలోనూ మీ ప్రభుత్వానికి చలనం లేదు. మీ పార్టీ నేతలు అమాయక మహిళల మాన ప్రాణాలు దోచుకున్న ఘటనల్లో వారిని ఎప్పుడూ ఇలా నడిరోడ్డుపై తిప్పలేదు. కానీ మా నియోజకవర్గంలో మా పార్టీ కార్యకర్తలు, చిన్న పిల్లలు తెలిసో తెలియక చేసిన తప్పిదాన్ని బూచిలా చూపిస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. రోజు మీరు చేసే ప్రతి దెబ్బకు, మాపై వేసే ప్రతి నిందకు ఒక రోజు మూల్యం చెల్లించాల్సిందే అన్న విషయాన్ని కూటమి ప్రభుత్వం మరచిపోవద్దు.కొంత మంది టీడీపీ ఎమ్మెల్యేలు, ముఖ్యంగా మా నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎక్కడైనా మార్పులు జరిగితే తనకు మంత్రి పదవి వస్తుందన్న ఆశతోనే జగనన్న గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. మీ ముఖ్యమంత్రి మీకు మంత్రి పదవి ఇస్తే మాకు అభ్యంతరం లేదు, కానీ సబ్జెక్ట్ తెలుసుకొని మాట్లాడాలి. ముఖ్యమంత్రి పదవి కోసం వైయస్ జగన్ గారు తన తండ్రి శవం పక్కన పెట్టుకొని సంతకాలు సేకరించారన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులే పలుమార్లు స్పష్టం చేశారు. ఆ సంతకాల సేకరణకు వైయస్ జగన్ గారికి ఎలాంటి సంబంధం లేదని, తమ మద్దతు తెలియజేయడానికే సంతకాలు చేశామని వారు ప్రకటించారు. అయినా పదే పదే అవాస్తవాలు చెప్పడం అలవాటుగా మారింది.2024 ఎన్నికలకు ముందు టీడీపీ నేతలు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరిట ప్రజలను మభ్యపెట్టి,వైయస్. జగన్ ప్రభుత్వం వస్తే భూములు లాగేస్తారని తప్పుడు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అదే అబద్ధాల పంథాను కొనసాగిస్తున్నారు. ఈ రోజు కూడా వైయస్ జగన్ కుటుంబంపై వ్యక్తిగత దూషణలు, నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. వివేకా హత్య కేసులో వైయస్ జగన్‌పై ఎంక్వైరీ అవసరం లేదని సీబీఐ కోర్టు తేల్చి చెప్పినప్పటికీ, సీబీఐ కోర్టు తీర్పును కూడా లెక్కచేయకుండా ఎల్లోమీడియాలో కట్టుకథలను ప్రచారం చేస్తున్నారు. వైయస్ఆర్‌సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయనే భయంతోనే పార్టీని బూచిలా చూపించి రాజకీయ లబ్ది పొందాలని కూటమి నేతలు ప్రయత్నిస్తున్నారు. ఈ రోజు మా పార్టీ నాయకులు, కార్యకర్తలకు కోర్టులో బెయిల్ రావడమే వాళ్ళు పెట్టిన తప్పుడు కేసులకు పొంతన లేదన్నది స్పష్టమైన సంకేతం. ఇకనైనా పోలీసులు అధికార పార్టీ గుప్పిట్లో ఉండకుండా ప్రజలకు అండగా నిలబడి, చట్టబద్ధంగా పని చేయాలి. వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలు ఫిర్యాదు చేసిన పోలీసులు కేసు తీసుకోవడం లేదు, అదే అధికార పార్టీ నేతలు ఫోన్ చేస్తే చాలు మా పార్టీ కార్యకర్తలను అరెస్టులు చేస్తున్నారు. పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవని పోలీసులు గుర్తు పెట్టుకోవాలి. ప్రజలకు మంచి రోజులు త్వరలోనే వస్తాయి. మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి అవుతారు, ప్రజలందరికీ న్యాయం జరుగుతుంది. వైయస్ఆర్‌సీపీ శ్రేణులందరూ ధైర్యంగా నిలబడాలని, వారికి వైయస్.జగన్, వైయస్సార్సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో ఎవరైనా ఇబ్బందులు పెట్టిన పార్టీ డిజిటల్ బుక్‌లో నమోదు చేయాలని పిలుపునిచ్చిన ఆమె... వైయస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితంగా తగిన సమాధానం చెబుతామని స్పష్టం చేశారు.

## అశోక్ కుమార్ కు మోడీ విజన్ ఆఫ్ భారత్ అవార్డు

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**




హిందూపురం పట్టణానికి చెందిన విశ్వం కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అశోక్ కుమార్ కు జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి మోడీ విజన్ ఆఫ్ భారత్ 2025 పురస్కారం అందుకున్నారు. శనివారం హైదరాబాద్ లోని ప్రేకాసి మినీ హాల్లో మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో ప్రముఖ సినిమా దర్శకులు రేలంగి నరసింహారావు, మలేషియాకు చెందిన యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్స్ అండ్ కల్చర్ ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షులు దేవులపల్లి పవన్ నుండి పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ, గతంలో సామాజిక, విద్య, రక్తదానాలు వివిధ రకాల సంఘ సేవా కార్యక్రమాలు విద్యారంగంలో శిక్షణ తరగతులు నిర్వహించడం, అనాథ వృద్ధాశ్రమం ద్వారా ఎంతోమందికీ వసతి, భోజనం ఏర్పాటు చేయడం వంటి సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి మనం ఫౌండేషన్ చైర్మన్ డా. చక్రవర్తి ఈ అవార్డుకు ఎంపిక చేసి సన్మానం చేశారన్నారు.ఈ అవార్డు ప్రదానోత్సవం లో శివ కుమార్, హైకోర్టు అడ్వకేట్ రామమూర్తి, అమ్మ ఐ అండ్ బాడీ డొనేషన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గుత్తా జ్యోష్ణ, జేవి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం హిందూపురంలో కూడా మదర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలను కొనసాగిస్తామన్నారు.

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు కే.బసవన్నపల్లి విద్యార్థులు

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**




హిందూపురం రూరల్ మండల పరిధిలోని కే. బసవన్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన 6 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కేహెచ్ రవీంద్ర రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు కే.సురేష్ కుమార్, అరుణ తెలిపారు. బాలుర విభాగంలో 9వ తరగతి విద్యార్థులు యువరాజు, వెంకటేశులు, ఎనిమిదో తరగతి విద్యార్థులు విజయ్ కుమార్, రిహాన్, బాలికల విభాగంలో 9వ తరగతి విద్యార్థినిలు ప్రవస్తి, అమ్లజ లు ఎంపికైనట్లు తెలిపారు. వీరందరూ సోమ, మంగళవారాల్లో కర్నూలు నగరంలో ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. వీరు ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పూర్వ విద్యార్థుల సంఘం అభినందన తెలిపారు. ఈ విద్యార్థుల ఎంపికకు పూర్వ విద్యార్థుల సంఘం క్రీడా పరికారాలు అందించి సహాయ సహకారాలు అందించారు.

## కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థల విధ్వంసం

**ప్రతిపక్ష వైయస్సార్‌సీపీపై అంతులేని కక్ష సాధింపు**
**వైయస్సార్‌సీపీపై నిందలు. ఆక్షేపణ. వార్నింగ్**
**అమరావతిలో మాస్ కాపీయింగ్‌లా 4 శాతానికి టెండర్లు**
**మందడం రైతు మరణానికీ వైయస్సార్‌సీపీకి ఏం సంబంధం?**
**రైతు మరణ వాంగ్మూలంపైనా సీఆర్డీయే సిగ్గు లేని ప్రచారం**
**అమరావతికి భూములిచ్చిన రైతుల్ని పునాదుల్లో కలిపేస్తారా?**
**పేర్ని వెంకట్రామయ్య నిలదీత**
**ప్రజా భూమి ప్రతినిధి తాడేపల్లి**

ఫ్లెక్సీల వద్ద జంతుబలులు, రక్త తర్పణాల జాడ్యం మొదలు పెట్టిందే టీడీపీ కాగా, ఇప్పుడు కూటమి ప్రభుత్వ పెద్దలు అనవసరంగా వైయస్సార్‌సీపీని నిందిస్తున్నారని, ఆ పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆక్షేపించారు. ఈ ప్రభుత్వ పాలనలో మొత్తం ప్రజలకు భయం కలిగే పరిస్థితులు నెలకున్నాయని, అంతా భయభ్రాంతులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. చంద్రబాబు మానసిక స్థితి చూస్తుంటే.. ఎట్టి పరిస్థితుల్లోనూ వైద్య రంగాన్ని ప్రైవేటువరం చేసేందుకు వెంపర్లాడుతున్నట్లు కనిపిస్తోందని చెప్పారు.జగన్‌గారి పుట్టినరోజు సందర్భంగా ఒకటి రెండు చోట్ల ఫ్లెక్సీల వద్ద పొట్టేళ్లు నరికి రక్తతర్పణం చేశారని, ఆ విధంగా రాష్ట్రంలో హింసా ప్రవృత్తిని ప్రేరేపిస్తున్నారని సీఎం చంద్రబాబు, హోం మంత్రి అనిత గొంతు చించుకుంటున్నారు. దాన్ని పట్టుకుని రక్తాభిషేకం అని, అలా సమాజాన్ని భయపెడుతున్నారని, వాటిని ఉపేక్షించబోమని, అవసరమైతే రాష్ట్ర బహిష్కరణ చేస్తామని చంద్రబాబు, హోం మంత్రి అనిత చెబుతున్నారు. హెచ్చరిస్తున్నారు.దీంతో మరో అడుగు ముందుకేసిన పోలీసులు.. ఆ పని చేసిన జగన్‌గారి అభిమానులను అదుపులోకి తీసుకుని.. తమ స్టైల్‌లో హింసించి, నడిరోడ్డుపై నడిపించుకుంటూ తీసుకుపోయారు. అసలు వారు ఏ నేరం చేశారు? ఆ పిల్లలు హంతకులా? దేశద్రోహులా? వారిని అంత దారుణంగా హింసించి, అవమానించాలా? బహిరంగ ప్రదేశాల్లో పొట్టేళ్ల వధ, ఫ్లెక్సీలకు రక్తతర్పణం చేస్తే, కేసులు పెడతామని ఒకరిద్దరు ఎస్పీలు ప్రకటించారు. మరి గ్రామ ఉత్సవాలు, జాతరల్లో బహిరంగంగా జంతు బలులు ఇస్తారు కదా? మరి అక్కడా వారిపై కేసులు పెడతారా?.నిజానికి ఫ్లెక్సీల వద్ద జంతుబలులు, రక్త తర్పణాల జాడ్యం మొదలుపెట్టిందే తెలుగుదేశం పార్టీ. అదే ఇప్పుడు కొనసాగుతోంది. ఈ రాష్ట్రంలో మీరు రెడ్‌బుక్ పేరుతో బెదిరింపులకు దిగడం వల్లే మా పార్టీ వాళ్లు ఆ విధంగా స్పందిస్తూ.. రప్పా రప్పా అంటున్నారు. గదిలో పెట్టి పిల్లి కూడా తిరగబడుతుంది. మీరు ఆ స్థాయిలో కక్ష సాధిస్తూ, హింసా ప్రవృత్తి కొనసాగిస్తుంటే.. ఎవరైనా ఎంత కాలం భరిస్తారు?. ఏదేమైనా వాళ్లు (టీడీపీ కూటమి) వెధవల్లా పరిపాలించారు. మనం అలా చేయాల్సిన అవసరం లేదని, కాబట్టి ఇప్పుడు తప్పులు చేయొద్దని మా పార్టీ క్యాడర్‌కు చెబుతున్నాం. ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన, తప్పులకు ఎప్పటికైనా వారు ఫలితం అనుభవించక తప్పదని గుర్తు చేస్తున్నాం.నాయకుడి పుట్టినరోజు పోస్టర్లు పెట్టి, వేడుకలు చేసుకోవచ్చు కానీ, జంతు బలి చేసి పోస్టర్లపై రక్తం చల్లడమేంటి? ఆ విధంగా సమాజాన్ని భయభ్రాంతులకు గురి చేస్తారా? అంటూ వైయస్సార్‌సీపీని విమర్శిస్తూ సీఎం చంద్రబాబు, హోం మంత్రి అనిత గురివింద గింజ కబుర్లు చెప్పారు. ఇంకా, రాజకీయాల్లో తనంత సచ్చీలుడు లేడన్నట్లు చెబుతూ.. రాజకీయ ముసుగులో రౌడీయిజం చేస్తామంటే ఉపేక్షించేది లేదని చంద్రబాబు హెచ్చరించారు. ఆయన మాటలు వింటుంటే.. 'ఎదుటి మనిషికి చెప్పేటందుకే నీతులు ఉన్నాయి' అన్న ఒక పాటలోని చరణం గుర్తుకు వస్తుంది.తమ అధినేత పుట్టినరోజు సందర్భంగా, అభిమానులు, కార్యకర్తలు ఫ్లెక్సీల వద్ద జంతుబలిని తీవ్రంగా తప్పు పడుతూ, అసలు రాష్ట్రంలో అలాంటికి ఎప్పుడూ, ఎక్కడా జరగనట్లు, అలాంటి విష సంస్కృతి వైయస్సార్‌సీపీ తెచ్చినట్లు చంద్రబాబు మాట్లాడుతున్నారు.

కానీ, నిజానికి రాష్ట్రంలో ఈ సంస్కృతి (ఫ్లెక్సీల వద్ద జంతుబలి. రక్త తర్పణం) మొదలు పెట్టిందే తెలుగుదేశం పార్టీ. గత మా ప్రభుత్వ హయాంలో విపక్షంగా ఉన్న టీడీపీకి చెందిన చాలా మంది నాయకులు, కార్యకర్తలు.. అదే పని చేశారు. చంద్రబాబు బావమరిది, ఎమ్మెల్యే అయిన నందమూరి బాలకృష్ణ సినిమా విడుదల సందర్భంగా, ఆయన అభిమానులు చేసిందేమిటి? సినిమా హాల్ వద్ద భారీ కటౌట్, ఫ్లెక్సీ పెట్టి, అక్కడ ఒకే వేటుతో మేక తల నరికి, ఆ రక్తంతో వాటికి అభిషేకం చేయలేదా? అంతెందుకు చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా 2023లో అలాగే పొట్టేలు తల నరికి, ఫ్లెక్సీకి రక్తాభిషేకం చేయలేదా?. ఆ తర్వాత ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజున చాలా చోట్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు చేసిందేమిటి? ఇలాగే పొట్టేళ్ల తల నరికి, ఫ్లెక్సీలకు రక్త తర్పణం చేయలేదా?. అవేవీ ఇదే చంద్రబాబుకు జీవహింస అనిపించలేదా? మరి వారిని రాష్ట్ర బహిష్కరణ ఎందుకు చేయలేదు?. జగన్‌గారిపై రాజకీయ అభిమానం. కానీ, అక్కడ సినీ అభిమానం. అది హద్దుమీరి, సినిమాహాళ్ల వద్ద జంతుబలి వరకు వెళ్లడాన్ని ఇదే చంద్రబాబు ఎలా సమర్థిస్తారు?. అంటే తన వారేం చేసినా తప్పు కాదు. వైయస్సార్‌సీపీలో ఎవరేం చేసినా అది పెద్ద తప్పు. వారు సంఘ విద్రోహులు. వారి వల్ల సమాజం నాశనమై పోతుంది.. ఇదే చంద్రబాబు అండ్ కో థియరీ.అమరావతిలో అన్ని టెండర్లూ మాస్ కాపీయింగ్‌లా నాలుగు శాతమే ఎందుకు వేస్తున్నారో చెప్పండి. అధికారులు, ప్రభుత్వ పెద్దలు ఏకమై మాస్ కాపీయిగ్‌లా మాస్ దోపిడీ చేస్తున్నారు. మరోవైపు అమరావతిలో మందడం రైతు రాములు మీ మంత్రి నారాయణ పెట్టిన సభలో మరణించారు. దీంతో ఆయనకు స్టంట్లు ఉన్నాయి కాబట్టి చనిపోయారని ప్రచారం చేశారు. వైఎస్సార్సీపీ రాజకీయం చేస్తోందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్ మాట్లాడుతున్నారు.తప్పుడు ఆలోచనలు కట్టిపెట్టి, రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్లు మంచి అనువైన చోట వారికి ఇవ్వాలని మాజీ మంత్రి పేర్ని నాని తేల్చి చెప్పారు.

## ట్రాఫిక్ నియమాలే నిజమైన రక్షణ ౦ ఎస్సై శుభశేఖం




**ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి:**

హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శుభ శేఖర్ ఆదివారం సాయంత్రం పెద్దకొరాయ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలు నడిపే వారికి ముందుగా హెల్మెట్ ప్రాధాన్యం తెలియజేశారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశముండటంతో హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని చెప్పారు. ప్రజల్లో బాధ్యత పెంపొందించేందుకే ప్రభుత్వం జరిమానాలు విధిస్తోందని, వాటిని ఫోన్‌పే ద్వారా అప్పటికప్పుడే చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కొంతమంది వద్ద వెంటనే చెల్లించే సదుపాయం లేకపోవడంతో వారి స్నేహితులు, బంధువుల ద్వారా ఫోన్‌పేలోనే చెల్లింపులు పూర్తి చేయించారు. హెల్మెట్ వాడకం ప్రమాదాల్లో ప్రాణనష్టం, తీవ్ర గాయాలు తగ్గించగలదని సూచిస్తూ ట్రాఫిక్ నియమాలే నిజమైన రక్షణ అని ఎస్సై శుభ శేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై వినతులు స్వీకరణ.

**ఎన్జీవో అధ్యక్షులు గుడాల హరిబాబు.**
**ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు**

30తేదీ మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు పాలకొల్లు లైన్స్ కమ్యూనిటీ హాల్ నందు పాలకొల్లుఎన్ జి జి ఓ అసోసియేషన్ పాలకొల్లు యూనిట్ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చోడగిరి శ్రీనివాసరావు. కార్యదర్శి నెరుసు రామారావు. రాష్ట్ర జేఏసీ నాయకులు ఆర్ ఎస్ హరనాథ్ విచ్చేయుచున్నారు. వివిధ క్యాడర్ల ఉద్యోగులు తమ సమస్యలపై వినతి పత్రాలు సమర్పించుకోవచ్చని. వాటిని జిల్లా స్థాయి. రాష్ట్రస్థాయి నాయకత్వం ఆధ్వర్యంలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ సంఘ నాయకులు. అన్ని ఉద్యోగ సంఘ నాయకులు. ఉద్యోగులు పాల్గొనవలసిందిగా హరిబాబు తెలిపారు.

## కోడి ఈతకు తీసుకువెళ్లి తండ్రి కొడుకులు మృతి కేసు దర్యాప్తు చేస్తున్న పోలీస్.

**ప్రజాభూమి ప్రతినిధి కూనవరం.**

మండలంలోని నరసింహగా పేటలో గ్రామంలో నివసిస్తున్న సింహాద్రి పాపారావు



(44)జస్వంత్(14)నాలుగు ఎకరాల మిర్చి చిన్న వ్యవసాయం కూలి పనికి వెళ్లి ఇద్దరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి పెద్దమ్మాయిని ఇంటర్ స్థాయి రెండో వాడైన కుమారుడు మర్రిగూడెం స్కూల్లో 9వ తరగతి చదువుతూ ఉన్నాడు తండ్రి కొడుకులు ఇద్దరు ఎక్కడికి వెళ్ళినా కలిసిమెలిసిగా స్నేహితులగా వెళ్లేవారని ఇద్దరు సంక్రాంతి సమీపిస్తుండటంతో కోడి ఈత కోసం ప్రతిరోజు వరి పొలాల నీటి కోసం తీసిన గుంతలో స్థానం చేయించి ప్రతిరోజు వచ్చేవారు కానీ ఈరోజు ఉదయం వెళ్లినవారు మధ్యాహ్నం అయినా రాకపోయేసరికి భార్య ఇరుగు పరుగు వారిని అడగసాగింది పొలంలోఉన్నాడని పొలం వెళ్లి చూడగా అక్కడ కూడా లేకపోవడంతో కోడిని ఈతకు తీసుకువెళ్తాను అని అన్నాడు అని తెలుసుకున్నవారు అక్కడికి వెళ్లి చూడగా చెప్పులు నీటిలో కోళ్లు కనబడటంతో అనుమానంతో గ్రామ ప్రజలకు సమాచారం అందించడం జరిగింది వారు వెంటనే స్పందించి పోలీస్ వారికి సమాచారం అందించగా వారు వేణువెంటనే వచ్చి పోలీసు వారు గ్రామస్తులు అగ్నిమాపక సిబ్బంది సహకారంతో సుమారు ఐదు గంటలు శ్రమించి మృతదేయాలను వెలికి తీయడం జరిగింది, అక్కడ ఉన్న కుటుంబీకులు అందరూ ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతో ఆ గ్రామంలోని విషాదఛాయలు అలముకున్నాయి ఆ కుటుంబం ఆర్తనాదాలు నిన్నంటాయి ఇంటికి పెద్ద దిక్కు పోవడంతో దిక్కు తోచని స్థితిలో ఆ కుటుంబం ఉండడంతో ఆ గ్రామస్తులు ఆ కుటుంబీకులను ఓదార్చలేక పోతున్నారు, మృతదేహాలను వెలికి తీసిన తర్వాత దీనిపై స్థానిక ఎస్ఐ బొడ్డు రామకృష్ణ కేసు నమోదు చేసి మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టంకి పంపించినట్టు తెలియజేశారు.

## వైకుంఠ ఏకాదశికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి

**ఆలయ ఈఓ సాయి**
**ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో డిసెంబర్ 30 (మంగళవారం)న జరగనున్న ముక్కోటి ఏకాదశి%-%వైకుంఠ ద్వాదశి ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి సి.హెచ్. సాయి తెలిపారు. వైకుంఠ ఏకాదశి నాడు బ్రహ్మముహూర్తంలోనే స్వామివారికి విశేష ఆరాధన, సుప్రభాత సేవతో పాటు శాస్త్రోక్త క్రతువులు ఘనంగా నిర్వహించబడతాయని, అనంతరం ఉత్తర ద్వారం ద్వారా వైకుంఠ ద్వార దర్శనం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామోత్సవం కూడా భక్తుల ఉత్సాహోల్లాసాల మధ్య వైభవంగా నిర్వహించనున్నామన్నారు. ధనుర్మాస



మహోత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన 13వ పశురాం సందర్భంగా స్వామివారికి, పరివార దైవాలకూ వేకువజామునే సుప్రభాత సేవ, స్నపన, నిత్య హోమం, తిరుప్పావై పారాయణం, అష్టోత్తర శతనామావళి అనంతరం ఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు, అనంత కృష్ణచార్యుల చేత నీరాజనం, మంత్రపుష్పాంజలి, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శన భాగ్యం పొందారు.

## గుండెపోటుతో మృతి చెందిన హోంగార్డుకు నివాళులు

**ప్రజాభూమి ప్రతినిధి ఆగిరిపల్లి**



శనివారం గుండెపోటుతో మృతి చెందిన ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ హోంగార్డు పోతర్లంక యేసు మృతదేహానికి ఆదివారం ఉదయం నూజివీడు డీఎస్పీ కె.వివి.ఎన్.వి. ప్రసాద్, ఆగిరిపల్లి ఎస్సై శుభశేఖర్ నివాళులర్పించి తక్షణ మట్టి ఖర్చుల కోసం ఎస్సై శుభశేఖర్ తన సొంత నిధుల నుంచి రూ.10,000 అందజేసి తన ఔదార్యం చాటుకున్నారు. అలాగే ఎస్పీ కార్యాలయం తరపున మరో రూ.10,000 మృతుని భార్యకు అందజేశారు. డిపార్ట్‌మెంట్ నుంచి లభించే రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా సహా అన్ని లబ్ధులు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ప్రసాద్ హామీ ఇచ్చారు. అదేవిధంగా యేసు రెండో కుమారుడు రాజేష్‌కు తండ్రి ఉద్యోగం అనుకూలంగా అందేలా చూడబడుతుందని తెలిపారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా పోలేరమ్మ, కొలితోట చెంచమ్మ దేవస్థానముల క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి - వెంకటగిరి టౌన్



తిరుపతి జిల్లా వెంకటగిరి గ్రామ శక్తి పోలేరమ్మ, డక్కిలి మండలములోని అముదూరు గ్రామ కొలితోట చెంచమ్మ అమ్మవార్ల ఆలయాల 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ లను ఆదివారం



ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేద మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వాదాలు అందజేసి తీర్థ ప్రసాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత వైసీపీ పాలనలో



రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిందని ఖజానా ఖాళీ అయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనాపరమైన అనుభవం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిలోకి తీసుకొచ్చారని చెప్పారు. ఆర్థిక నేరస్తులకు అవకాశం ఇస్తే రాష్ట్రానికి నష్టం తప్పదని వ్యాఖ్యానిస్తూ..జగన్‌మోహన్‌రెడ్డి పాలన తీరు పై విమర్శలు చేశారు. అమ్మవార్ల ఆశీస్సులతో రాష్ట్రానికి మళ్లీ అభివృద్ధి పథంలో పురోగతి సాధించే రోజులు వస్తున్నాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, ఆలయ అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు...

## కోయిల్ ఆల్వార్ తిరుమంజనం లో పాల్గొన్న మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట



తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణ సమీపంలోని స్వర్ణముఖి నది తీరాన తిమ్మాజీ కండ్రిక గ్రామం వద్ద వెలసి ఉన్న శ్రీఅభయానుగ్రహ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా చేపట్టిన కోయిల్ ఆల్వార్ తిరుమంజనం కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ



సందర్భంగా ఆయన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆలయ శుద్ధి పనులు చేపట్టారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు స్వామి వారికి పూజలు చేసి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంతో పాటు టిడిపి నేతలను ఆశీర్వదించారు. అనంతరం ఆయన వాస్తు శాస్త్ర పండితులు పద్మనాభ స్వామి నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సంచి.కృష్ణయ్య, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు...

## పెమ్మసాని బుజ్జినాయుడుకి నివాళిలు అర్పించిన కురుగొండ్ల రామకృష్ణ



ప్రజాభూమి ప్రతినిధి - వెంకటగిరి టౌన్

తిరుపతి జిల్లా వెంకటగిరి రూరల్ మండలంలోని మన్నెగుంట గ్రామము నందు తెలుగుదేశం పార్టీ నాయకులు పెమ్మసాని ధర్మానాయుడు తండ్రి బుజ్జినాయుడు ఇటీవల స్వర్గస్తులైనందున వారి కర్మక్రియల కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలు వేసి నివాళిలు అర్పించిన శాసనసభ్యులు కురుగొండ్ల.రామకృష్ణ పప్పు చంద్రమౌళి రెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు...

## అనారోగ్యంతో ఉన్న టీడీపీ సీనియర్ నేత శివరామకృష్ణకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాభూమి ప్రతినిధి - వెంకటగిరి టౌన్



అనారోగ్యంతో బాధపడుతున్న రాపూరు మండలానికి చెందిన సీనియర్ టీడీపీ నేత నువ్వుల శివరామకృష్ణను వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల.రామకృష్ణ ఆదివారం పరామర్శించారు. కండలేరు డ్యామ్ లోని శివరామకృష్ణ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చెన్నైలో చికిత్స పొందిన అనంతరం శనివారం స్వగ్రామానికి చేరుకున్న శివరామకృష్ణ అనారోగ్య కారణంగా విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ వెంటనే ఆయన నివాసానికి చేరుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. పార్టీ కోసం సేవలందిస్తున్న శివరామకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ..ఆయన ఆరోగ్యం మెరుగుపడే వరకు పార్టీ తరఫున అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు...

# గెజిట్ నోటిఫికేషన్ వచ్చేంత వరకూ పోరాటం

- జేఏసీ కన్వీనర్ బీ. దశరథరామిరెడ్డి
- ఉద్యమ స్ఫూర్తిని రగిల్చింది గూడూరు ఎమ్మెల్యే
- ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ జమాలుల్లా
- 22వ రోజుకు జేఏసీ రిలే దీక్షలు
- దీక్షల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘ నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్






గూడూరు నెల్లూరు జిల్లాలో కలిసినట్లు గెజిట్ నోటిఫికేషన్ వచ్చేంత వరకూ ఉద్యమం కొనసాగుతుందని గూడూరు జిల్లా సాధన సమితి జేఏసీ కన్వీనర్ బీ. దశరథరామిరెడ్డి అన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ దీక్షా శిబిరంలో జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు ఆదివారం 22వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక నాయకులు, సీపీఐ, బీఎస్పీ, మైనారిటీ నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శనివారం వివిధ టీవీ ఛానెల్లు, ఆదివారం పలు పత్రికల్లో వచ్చిన సమాచారం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. తుది నోటిఫికేషన్ వచ్చినంత వరకూ దీక్షలను కొనసాగిస్తామన్నారు. ఉద్యమానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జేఏసీ సెంట్రల్ కమిటీ కో - కన్వీనర్ సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ.. ఉద్యమాన్ని కొనసాగించే నిర్ణయం సరైందేనన్నారు. సమిష్టి కృషితో జిల్లా సాధించుకున్నట్లు తెలిపారు. జిల్లా సాధన సమితి ఆర్గనైజింగ్ సెక్రెటరీ జమాలుల్లా మాట్లాడుతూ.. ఈ ఉద్యమ అంకురార్పణకు గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం.సునీల్ కుమార్ స్ఫూర్తితోనేనన్నారు. గత నెల 28వ తేదిన కోటలో నిర్వహించిన ప్రజా దర్బార్లో ఆ ప్రాంత ప్రజలు గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరులో విలీనం చేయాలని ఇచ్చిన అర్జీ పై ఎమ్మెల్యే ఘాటుగా స్పందించి సంచలన వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. గూడూరును జిల్లా చేయాలని లేనిపక్షంలో నెల్లూరులో విలీనం చేయాలని సంచలన ప్రకటన చేశారు. ఎమ్మెల్యే స్ఫూర్తితోనే ఉద్యమం పురుడు పోసుకుందన్నారు. 22 రోజుల పాటు దీక్షల్లో కూర్చున్న వివిధ సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులు, దీక్ష శిబిరంలోకి అడుగుపెట్టి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ, ఉద్యమానికి సహకారం అందిం చిన దాతలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ట్రెజరర్ శంకర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ టీ. నాగేశ్వర్ రావు, వివిధ విభాగాల కన్వీనర్లు రాజేంద్ర ప్రసాద్, ఉడతా శరత్ యాదవ్, భాస్కర్ గౌడ్, అట్ల రవి, మురళీ సింగ్, రవి చంద్ర, సుబ్రహ్మణ్యం, మల్లికార్జున్ రావు, షఫీ మౌలానా, మునవ్వర్, పాణి, మురళీ, పురుషోత్తం రావు, వెంకటయ్య, విద్యార్థి సంఘ నాయకుడు మస్తాన్, ఆంధ్రప్రదేశ్ ఎలక్టిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 డివిజనల్ సెక్రెటరీ జీ.శివ శంకర్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సెక్రెటరీ సీహెచ్.శ్రీనివాసులు, కే. మహేశ్వరయ్య, జీ.నవీన్ కుమార్, కే.నటరాజా, ఆర్.శ్రీనివాస్ రాజు, విద్యుత్ ఉద్యోగులు, టీచర్లు, విశ్రాంత ఉపాధ్యాయులు, పాల్గొన్నారు...

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



141 వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ నందు సుదీర్ఘ కాలం పాటు వివిధ స్థాయిల్లో పని చేసినటువంటి సీనియర్ నాయకులు పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం.వెంకట నరసింహులుని ఘనంగా సన్మానం చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. తలపా.దామోదరం రెడ్డి మాట్లాడుతూ..140 సంవత్సరాల పాటు సుదీర్ఘ చరిత్ర కలిగినటువంటి ఘనమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ పేదల ప్రజల పార్టీ అని భారత దేశాన్ని బ్రిటిష్ వారి కబంధ హస్తాల నుండి విముక్తి కలిగించి దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువును అందించినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈనాడు ప్రజలు సుభిక్షంగా ఉన్నారంటే ఆనాడు కాంగ్రెస్ పార్టీ




తీసుకున్నటువంటి విప్లవాత్మకమైనటువంటి నిర్ణయాలేనని వాటిలో భాగంగా సాగునీటి ప్రాజెక్టులు, కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు, కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలు ఐఐటీ, ఐసర్, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, సాంకేతిక విప్లవం గ్లోబలైజేషన్, ఇస్రో వంటి వాటిని ఏర్పాటు చేసి ప్రపంచ స్థాయిలో భారతదేశాన్ని ముందుండే విధంగా నడిపించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అంటే ఉద్యమాల పార్టీ అని ఆంధ్ర రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి, జిల్లాలో డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు అధ్యక్షతన పార్టీకి పూర్వ వైభవం సంతరించుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కోసం నిత్యం శ్రమిస్తూ..ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పై పోరాడుతున్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు జ్యోతీశ్వర్ నాయక్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోని వార్లకు దుశాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అజిత్, నాగరాజు, అరుణ్, మహేష్, చరణ్, మాస్ తదితరులు పాల్గొన్నారు...

## తిరుచానూరులో అన్యమత ప్రచారాలు, మద్యం, మాంసాలు నిషేధించాలని నిరసన

### జీవో నంబర్లు 746, 747 ప్రకారం ప్రభుత్వం, టిటిడి చర్యలు తీసుకోవాలి-తిరుచానూరు హిందూ ధర్మ పరిరక్షణ సమితి డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు



పరమ పవిత్రమైన శ్రీపద్మావతి అమ్మవారు కొలువైన తిరుచానూరు క్షేత్రంలో అన్యమత ప్రచారాలు జరుగుతున్నాయన్న ఆరోపణల పై హిందూ భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం తిరుచానూరు ఘంటసాల విగ్రహం వద్ద తిరుచానూరు హిందూ ధర్మ రక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం జారీ



చేసిన జీవో నంబర్లు 746, 747 ప్రకారం అమ్మవారి క్షేత్ర పరిధిలో ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం, మాంసాహారం, అన్యమత ప్రచారాలు మరియు వాటికి సంబంధించిన చిహ్నాలు ఉండరాదని స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని ప్లకారులు ప్రదర్శిస్తూ.. గుర్తు చేశారు. గత కొన్ని కొన్ని రోజులుగా పవిత్రతకు భంగం కలిగించే చర్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ ఘంటసాల సర్కిల్ వద్ద నుంచి అమ్మవారి పసుపు మండపం వద్ద, పవిత్రమైన యోగిమల్లవరం ఆర్చి వద్ద భక్తులు ఆటోలు, బస్సుల కోసం నిలబడే చోట విచ్చలవిడిగా.. రోడ్డు పైకి రోడ్డు ఆక్రమణ చేసుకుని చికెన్ పకోడీ సెంటర్లు ఏర్పాటు చేసుకుని ఉన్నారు. భక్తుల మనసుకు బాధించేలా ప్రభుత్వ జీవోలకు వ్యతిరేకంగా ప్రవర్తించడం పట్ల అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అమ్మవారి బ్రహ్మోత్సవాల పది రోజులు మాత్రమే జీవో ప్రకారం నిబంధనలు పాటించి తరువాత పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. త్వరలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తున్నట్లు తెలిపారు. అనంతరం చికెన్ పకోడీ సెంటర్లు యజమానులు లేకపోవడంతో జీవో ప్రతులు అంటించి నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. తిరుచానూరు పవిత్రత, పరిరక్షణ పై పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సమితి అధ్యక్షులు ముని రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరీష్ ఆధ్వర్యంలో సమితి సభ్యులు మహేష్ దేగల, విజయ్ కుమార్, రమేష్ సింగ్, మల్లేష్, యశ్వంత్, పూర్ణ చంద్ర, రవి తదితరులు పాల్గొని ప్లకార్డులతో నిరసన తెలిపి ప్రభుత్వం, టీటీడీ వెంటనే స్పందించి జీవోలను కఠినంగా అమలు చేసి అమ్మవారి క్షేత్ర పవిత్రతను కాపాడాలని వారు డిమాండ్ చేశారు...

## టిడిపి మాజీ మండల అధ్యక్షులు పి గుణవంతరావు చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన జిల్లా టిడిపి అధ్యక్షురాలు పనబాక లక్ష్మి

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



నారాయణవనం మండల టిడిపి అధ్యక్షులు పి గిరిబాబు తండ్రి టిడిపి మాజీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి, టిడిపి మాజీ మండల అధ్యక్షులు, పి గుణవంతరావు పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం వెంకటకృష్ణ పాలెం పంచాయితీ నాగిలేరు గ్రామంలో జరిగిన పి గుణవంతరావు కర్మ క్రియల్లో తిరుపతి జిల్లా టిడిపి అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, సత్యవేడు నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి పాల్గొని పి గుణంతరావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. గిరిబాబు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ని బలోపేతం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందిన పి గుణమంతరావు టిడిపి పార్టీకి చేసిన సేవలు మరువలేనివి, ఆయన మరణం తీరని లోటు అని, తండ్రి అడుగుజాడల్లో తెలుగుదేశం పార్టీ కోసం ఎన్ని అడ్డంకులు కష్టనష్టాలు వచ్చినా పార్టీ అభివృద్ధి కోసం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నారాయణ వనం మండలంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తూ టిడిపి పార్టీని ముందుకు తీసుకెళుతున్న మండల టిడిపి అధ్యక్షులు గిరిబాబు కు తెలుగుదేశం పార్టీ అన్ని విధాల సహకరిస్తూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గ టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి జిల్లాలో కలపకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తాం

### అఖిలపక్ష పోరాట సాధన సమితి

### బస్టాండ్ ప్రాంగణంలో నిరసన, మానవహారం

ప్రజాభూమిప్రతినిధి - నగరి



జిల్లాల పునర్విభజనలో మండలాలను ఇతర జిల్లాలలో కలుపుతున్నట్లు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వస్తున్నా నగరి, నిండ్ర, విజయపురం మండలాలను తిరుపతి జిల్లాలో కలపకపోవడంపై మూడు మండలాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ మండలాలను తిరుపతి జిల్లాలో కలపకుంటే ఉద్యమాన్ని తీవ్రం చేస్తామంటూ అఖిలపక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో రోడ్డెక్కారు. ఆదివారం బస్టాండ్ ప్రాంగణంలో నిరసన ర్యాలీ, మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ ఆర్ బాబు మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానాన్ని సీఎం నిలబెట్టుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ఇదే స్థానంలో ఇచ్చిన హామీని అందరూ నమ్మి ఓట్లేసామన్నారు. అయితే ప్రస్తుత విభజనల్లో నగరి ఊసే లేకపోవడం బాధాకరమన్నారు. గూడూరులో తీసుకున్న నిర్ణయం ఎందుకు నగరిలో తీసుకోకూడదన్నారు. గేట్‌వే ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రెండు జిల్లాలుగా ఉండటాన్ని మార్చాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మూడు మండలాలను తిరుపతి జిల్లాలో కలుపుతామని హామీ ఇస్తే ప్రజలు ఓట్లేసారన్నారు. ఎన్నికల అనంతరం ఈ అంశం చర్చకు వస్తే ఎంతో సంతోషించామన్నారు. అయితే నేడు ఆవేదనకు గురౌతున్నారన్నారు. నగరి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఉన్న ఎఫ్‌సీ చేసుకునే సదుపాయాన్ని బంగారు పాళెంలో మార్చి వాహనదారులను ఇబ్బంది పెట్టడం తప్ప ఏమీ జరగలేదన్నారు.ఇతర జిల్లాలో సాధ్యమైన పని ఇక్కడ ఎందుకు సాధ్యం కాలేదన్నారు. త్రికరణ శుద్ధితో ఇచ్చిన హామీని నెరవేర్చాలని లేకుంటే రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.

# తత్కాలిక మరమ్మత్తుల పేరుతో ప్రజా ధనాన్ని వృధా చేస్తారా?

- ఇసుక బస్తాల వల్ల ప్రయోజనం సూన్యం
- కాంట్రాక్టర్ కి లాభం చేకూర్చేందుకు ప్రభుత్వ ధనానికి కణ్ణం వేస్తారా..
- పూర్తిగా పునరుద్దరించకుంటే సీపీఎం ఉద్యమిస్తుంది- దాసరి జనార్దన్




ప్రజాభూమి ప్రతినిధి – కేవీబీపురం

ఓల్లూరు రాయల చెరువు మరమ్మత్తుల కోసం ప్రభుత్వ అనుమతితో ఇరిగేషన్ అధికారులు సుమారు రూ. 40 లక్షలతో ఇసుక బస్తాల ఏర్పాటుకు టెండర్లు పనులు అప్పగించడం హాస్యాస్పదంగా ఉందని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, సత్యవేడు ఇంచార్జ్ దాసరి జనర్దన్ అన్నారు. ఈ మేరకు ఓల్లూరు రాయల చెరువును రూ.5 కోట్లతో పుణర్నిర్మిస్తా మని చెప్పి రూ. 40 లక్షలతో తాత్కాలిక మర మ్మత్తులకు పూనుకోవడం వెనుక ఆంతర్యం ఏమిటో చెప్పాలని ఆయన కోరారు. ఈ తాత్కాలిక మరమత్తు పనుల పేరుతో రూ.40 లక్షల ప్రజా ధనాన్ని కాంట్రాక్టర్లకు ముట్టజెప్పేందుకు తప్పా ఇక ఎలాంటి ఉపయోగం లేదని ఆయన మండిపడ్డారు. అధికారులు తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మళ్ళీ ప్రమాదం వాటిల్ల కుండా పటిష్ట చర్యలు తీసువాలని ఆయన డిమాండ్ చేసారు. అధికారులు, కాంట్రాక్టర్లు వాల్ల సొంత పొలాలు, ఇళ్ళ మీద ఇలాంటి ప్రయోగాలు చేయాలి తప్పా పాతపాలెం, కళత్తూరు లాంటి దళిత గ్రామాల మీద కాదన్నారు. ఇందుకు ప్రతి పక్షాలు నిందిస్తాయనే కారణం చెప్పడం వారి ధ్వంధ్ద వైఖరికి నిదర్శనమని దుయ్యబట్టారు. తక్షణ మరమ్మత్తులు చేపట్టి రైతులకు నీరు ఇవ్వడానికి ఇది వర్షాకాలం కాదన్న విషయాన్ని అధికారులు గుర్తు పెట్టుకోవాలని హితబోధ చేసారు. రైతులకు ఉపయోగంలేని పనులతో ప్రజా ప్రభుత్వ ధనానికి గండి కొట్టాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టి రాయల చెరువు నీటిని ఓల్లూరు, పాతపాలెం, సధాశివపురం, వడ్డికండ్రిగ, బొజ్జయ్య కండ్రిగ రైతులకు కూడా మేలు చేసే విధంగా పూర్తిగా పునరుద్దరించి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. లేని పక్ష్యంలో రైతులతో కలిసి సీపీఎం పార్టీ తరపున పోరాటాలకు పిలుపు నిస్తామని హెచ్చరించారు...

# వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలకు భద్రతా ఏర్పాట్లు



**-తిరుపతి జిల్లా పోలీస్ శాఖ**

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

వైకుంఠ ఏకాదశి డిసెంబర్ 30, 2025 నుండి వైకుంఠ ద్వాదశి జనవరి 8, 2026 వరకు ద్వాదశి పర్వదినాలను పురస్కరించుకొని తిరుమల, తిరుపతి నగరం అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఆలయాలు, స్థానిక ఆలయాలలో భక్తుల భద్రతకు సంబంధించి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ. ఎల్.సుబ్బారాయుడు, ఐపీఎస్. తెలిపారు. ఈ సందర్భంగా.. తిరుపతి ఎస్.ఎస్.బి కల్యాణ మండపంలో పోలీసు అధికారులు, సిబ్బందితో నిర్వహించిన భద్రతా సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల సందర్భంగా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వైకుంఠ ద్వార దర్శనానికి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సమగ్ర భద్రతా ప్రణాళికతో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిరుమలలో సుమారు 2000 మంది, తిరుపతి నగరంలో సుమారు 1500 మంది పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, జిల్లా వ్యాప్తంగా ఉన్న అనుబంధ ఆలయాలు, స్థానిక గ్రామ దేవాలయాలు, ప్రముఖ దేవస్థానాలలో కూడా ప్రత్యేక భద్రతా చర్యలు అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. వైకుంఠ ద్వార దర్శనం మొత్తం 10 రోజులు 30-12-2025 నుండి 08-01-2026 వరకు కొనసాగుతుందని డిసెంబర్ 30, 31 మరియు జనవరి 1 తేదీలలో టోకెన్లు ఉన్న భక్తులకు మాత్రమే దర్శనం ఉంటుందని తెలిపారు. ఆన్లైన్ ద్వారా సుమారు 25 లక్షల మంది భక్తులు అప్లై చేయగా.ఒక్కో రోజుకు 60,000 టోకెన్లు చొప్పున దర్శనాలు కేటాయించినట్లు వివరించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ముందస్తు ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ నిర్వహణ, సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా చేపట్టడంతో పాటు, టీటీడీ అధికారులతో సమన్వయం చేసుకొని శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. భక్తులు క్రమశిక్షణతో సౌమ్యంగా వ్యవహరించి పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. తమతో వచ్చిన పిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని విలువైన ఆభరణాలను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. టీటీడీ నిబంధనలు మరియు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు...



# పోరాటాల పుట్టిల్లు తెలుగుదేశం పార్టీ- డా.జి.దశరధాచారి, మిన్నల్ రవి

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



ఆత్మగౌరవ పరిరక్షణే ధ్యేయంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు చేతుల మీదుగా స్థాపించబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖ్యాతిని ద్విగుణీకృతం చేసేలా గడచిన నాలుగు దశాబ్దాలుగా తెలుగు నేల పై వర్ధిల్లుతున్న తెలుగుదేశం పార్టీ పోరాటాల పుట్టిల్లు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి. దశరధాచారి మరియు వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి కొనియాడారు. గత వైసిపి ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడైన రంగినేని చెంచయ్య నాయుడు ఇటీవల శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆయనకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దశరధాచారి మరియు మిన్నల్ రవి ఆధ్వర్యంలో చిరు సన్మానం చేశారు. ఇతర ప్రభుత్వ నామినేటెడ్ మరియు తెలుగుదేశం పార్టీ పదవులలో నియామకాలు పొందిన వారికి కూడా ఆత్మీయ సత్కారం చేశారు. నిబద్ధత, క్రమశిక్షణ మరియు అంకిత భావం కలిగిన నిఖార్సైన కార్యకర్తల బలంతో గడచిన నాలుగు దశాబ్దాలుగా తెలుగువారి సంక్షేమం మరియు అభివృద్ధి కొరకు చిత్త శుద్ధితో పనిచేసే తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం కలిగి ఉండటం తాము గర్వంగా భావిస్తున్నామని సన్మాన గ్రహీత చెంచయ్య నాయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ..గత వైసిపి ప్రభుత్వంలో జగన్ రెడ్డి యొక్క సైకో బృందం సాగించిన అరాచకాలను ధైర్యంగా ఎదుర్కొని దుష్ట పాలనను అంతం చేసి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి తమ మానప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన ప్రతీ ఒక్కరికి తగిన గుర్తింపు, గౌరవం దక్కేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డా.జి. దశరధాచారి, మిన్నల్ రవి, సుబ్బయ్య, కాసరం రమేష్, డా.యం.ఉమేష్ రావు, షేక్ ఖాదర్ బాషా, డి.వి.నారాయణ, బీమాల భాస్కర్ ముదిరాజ్, వజ్రం కిషోర్, షఫీ, మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, యస్వీ రమణ, కోట చంద్రశేఖర్, అనిత, నివేదిత, అనూష, గంగిరెడ్డి, కుమార్, శ్రీనివాసులు రెడ్డి, సన్నీ, రామకృష్ణ, వెంకటసుబ్బయ్య, నాగరాజు, కె.వి.ప్రతాప్, కొట్టే అనిల్, మురళీ రెడ్డి, షేక్ బషీర్, అబ్దుల్ కరీం, అస్మత్, మీర్జావలి, సంజాకుల మురళీకృష్ణ భాస్కర్, రాఘవులు యాదవ్, ప్రభాకర్, యాదగిరి, సుజిత్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు...

# కూటమి ప్రభుత్వం లో గ్రామీణ రోడ్లకు మహర్దశ- పిచ్చాటూరు లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**- రూ.12 లక్షలతో మెటల్ రోడ్డుకు ఎమ్మెల్యే భూమి పూజ**





ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :

కూటమి ప్రభుత్వం లో గ్రామీణ రోడ్లకు మహర్ధశ కలుగుతున్నట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు.ఆదివారం పిచ్చాటూరు గంగమ్మ గుడి నుండి శ్మశానం వరకు రూ.12 లక్షల తో నిర్మించ తలపెట్టిన మెటల్ రోడ్డుకు ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గ్రామీణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని సత్యవేడు నియోజకవర్గానికి పల్లె పండుగ 2.0 కార్యక్రమం కింద నియోజకవర్గానికి 148 పనులకు గాను1474 .08 లక్షల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు,అలాగే పిచ్చాటూరు మండలానికి 49 పనులకు గాను అనగా 25 లక్షలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడకు 25 లక్షలు,ముడియూరు రామగిరి ఎస్ ఎస్ బి పేట ఈ మూడు గ్రామాలకు వి హెచ్ సి కొరకు ఒక్కొక్క సెంటర్ కి 36 లక్షల వంతున మొత్తం 108 లక్షల వ్యయంతో నిర్మించనున్నట్లు, వేలూరు గ్రామ పంచాయతీకి 32 లక్షలు, కీలపూడి పంచాయతీకి గాను 7 లక్షల నిధులు మంజూరైనట్టు తెలిపారు. ఎమ్మెల్యేగా నన్ను ఎన్నుకున్న ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని వారి అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ప్రజల కోసం అధికారులతో ప్రభుత్వం చేత పనులు చేపడతానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహమ్మద్ రఫీ,పి ఆర్ డి ఈ గోపాల్, ఎస్సై రాఘవేంద్ర, విద్యుత్ శాఖ ఏఈ సుబ్రమణ్యం రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఇళంగోవన్ రెడ్డి, అధికారులు,సిబ్బందులు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏపీ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ గా రాము గుప్త

**12,798 ఓట్లతో రాము గుప్త గెలుపు – రాము గుప్తకు అభినందనల వెల్లువ**

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి



ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ గా శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన అరుణ మెడికల్స్ అధినేత సుబ్బరాము గుప్త, రాము గుప్త, అత్యధిక ఓట్లతో ఎన్నికయ్యారు. రాష్ట్ర స్థాయిలో హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్ డ్రగ్గిస్ట్ ప్యానల్ ఆరు మంది అభ్యర్థులను బలపరిచింది. కెమిస్ట్ డ్రగ్గిస్ట్ బలపరిచిన ఆరు మంది ఘన విజయం సాధించారు. వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్లో 60,937 మంది ఫార్మాసిస్టులు ఓటర్లుగా ఉన్నారు. వీరికి డిసెంబర్ 11 నుంచి 15 వరకు పోస్టల్ ద్వారా బ్యాలెట్ పేపర్లు అందాయి. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారానే వినియోగించుకోవాలి. ఈ నెల 16 నుంచి 24 వరకు రిజిస్టర్ పోస్టు ద్వారా తమ పోస్టల్ బ్యాలెట్ పేపర్ ను ఏపీ ఫార్మసీ కౌన్సిల్, విజయవాడకు పంపించారు. ఏపీ ఫార్మసీ కౌన్సిల్ విజయవాడలో ఈనెల 27 శనివారం అర్ధరాత్రి వరకు ఓట్ల లెక్కింపు నిర్వహించారు. 22,120 ఓట్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు. ఇందులో 20,320 ఓట్లు చెల్లుబాటు అయ్యాయి. శనివారం అర్ధరాత్రి వరకు జరిగిన కౌంటింగ్ లో ఏపీ కెమిస్ట్ డ్రగ్గిస్ట్ ప్యానల్ కి చెందిన ఆరు మంది ఘన విజయం సాధించారు. శ్రీకాళహస్తికి చెందిన అరుణ మెడికల్స్ అధినేత సుబ్బరాము గుప్తాకు 12,798 అత్యధిక ఓట్లతో ఘన విజయం సాధించారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి చెందిన స్నేహితులు, శ్రేయోభిలాషులు, మెడికల్ షాప్ యజమానిలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. తమ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికి సుబ్బరాము గుప్త కృతజ్ఞతలు తెలిపారు...

# బాడీ పై బర్న్ మార్క్ లా నల్ల మచ్చ కనిపిస్తే నిర్లక్ష్యం వద్దు

**-స్క్రబ్ టైఫస్ హెచ్చరిక**



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో స్క్రబ్ టైఫస్ వైరస్ వ్యాధి కేసులు ఆందోళనకర స్థాయిలో నమోదవుతున్నాయని ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా విశాఖపట్నం, చిత్తూరు జిల్లాల్లో ఈ వ్యాధి కేసులు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని డాక్టర్ హర్షిత రెడ్డి, ఎండి ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వివరించారు. డాక్టర్ తెలిపిన వివరాల ప్రకారం స్క్రబ్ టైఫస్ మొదట్లో సాధారణ జ్వరంలా కనిపించినప్పటికీ శరీరం పై బర్న్ మార్క్ కాలిన మచ్చ లాగా నల్లటి మచ్చ కనిపిస్తే అది మామూలు జ్వరం కాదని గుర్తించాలి. స్క్రబ్ టైఫస్ వ్యాధి సాధారణంగా పార్కులు, పొదలు, పంట పొలాలు, చెట్ల మధ్య ఉండే ఒక చిన్న పురుగు కుట్టడం వల్ల వ్యాపిస్తుంది. ఆ పురుగు కుట్టిన సమయంలో ఏ నొప్పి ఉండదు, కుట్టినట్టు కూడా చాలా మందికి తెలియదు. పురుగు కుట్టిన సుమారు వారం రోజుల తర్వాత అకస్మాత్తుగా తీవ్రమైన జ్వరం, చలి వణుకు, శరీర నొప్పులు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. అదే సమయంలో కుట్టిన ప్రదేశంలో నల్లటి మచ్చ బ్లాక్ మార్క్ స్పష్టంగా దర్శనమిస్తుంది. ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే వ్యాధి లంగ్స్‌కు వ్యాపించి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, ఆయాసం వచ్చే ప్రమాదం ఉందని డాక్టర్ హర్షిత్ రెడ్డి హెచ్చరించారు. ఇది లివర్, కిడ్నీలు, హృదయం సహా శరీరంలోని ఇతర కీలక అవయవాలకు వ్యాపించే అవకాశాలు కూడా ఉన్నట్లు తెలిపారు. శరీరం పై నల్ల మచ్చతో పాటు జ్వరం ఉంటే వెంటనే సమీప ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించాలి. ప్రారంభ దశలోనే చికిత్స తీసుకుంటే ఈ వ్యాధిని పూర్తిగా నియంత్రించవచ్చని వైద్యులు సూచిస్తున్నారు...

# కరాటే పోటీల్లో నగరి విద్యార్థుల ప్రతిభ



ప్రజాభూమిప్రతినిధి – నగరి

తమిళనాడు తిరువళ్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో నగరి విద్యార్థులు ప్రతిభ కనభరిచారు. నగరి పట్టణ పరిధి నుంచి కరాటే మాస్టర్ రాజ్‌కోటి ఆధ్వర్యంలో 10 మంది విద్యార్థులు ఈ పోటీలకు హాజరుకాగా వీరిలో ఐదు గురు ప్రథమ స్థానాన్ని, ఇద్దరు ద్వితీయ స్థానాన్ని, ముగ్గురు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

# విజయకాంత్‌కు ఘననివాళి



ప్రజాభూమిప్రతినిధి – నగరి

తమిళ సినీనటుడు, డీఎండీకే పార్టీ వ్యవస్థాపకుడు దివంగత విజయకాంత్ వర్ధంతిని ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మున్సిపల్ పరిధి కొత్తపేటలో విజయకాంత్ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పుష్పాలతో అలంకరించారు. కర్పూర హారతులు ఇచ్చి నివాళులర్పించారు. ఆయన పేదలు చేసిన సాయాన్ని ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు, డీఎండీకే పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతా మా ఇష్టం



ప్రజాభూమిప్రతినిధి – నగరి

అంతా మా ఇష్టం మమ్మల్ని అడిగేదెవరు.. ఆపేదెవరు అన్న ధోరణిలో రియల్టర్లు వ్యవహరిస్తున్నారు. వ్యాపారంలో భాగంగా వారు కొనుగోలుచేసే భవనాలను కూల్చడంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురౌతుంది, ట్రాఫిక్‌కు ఎలాంటి సమస్యలు ఎదురౌతుంది అన్న అంశాలను కూడా విస్మరించి ప్రధాన రహదారికి పక్కనే ఉన్న భవనాలను భారీ క్రేన్‌ను పెట్టి కూల్చేస్తున్నారు. నగరి ప్రకాశం రోడ్డులోని ఒక భవనాన్ని ఇలా వారు ఇష్టారాజ్యంగా కూల్చేసే ప్రయత్నంలో విద్యుత్ తీగలు, టెలిఫోన్ తీగలు తెగిపోయాయి. ఇదిగాక విద్యార్థులు ఎక్కువగా ప్రయాణిస్తున్నా లెక్కచేయక భవనాన్ని కూల్చడంలోనే అత్యధిక శ్రద్ధ చూపసాగారు. అలా రోడ్డుపై భవనం కూలితే ప్రయాణించే వారికి ప్రమాదం జరుగుతుందన్న అంశాన్ని కూడా వారు విస్మరించడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఇలా జరుగుతున్నా అధికారులు ఏం చేస్తున్నారంటూ జనం ప్రశ్నించసాగారు



# న్యూ ఇయర్ వేడుకల వేళ.. హద్దులు దాటితే కఠిన చర్యలు తప్పవు

**వెంకటగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.వి.రమణ**



ప్రజాభూమి ప్రతినిధి – వెంకటగిరి టౌన్

తిరుపతి జిల్లా వెంకటగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.వి.రమణ న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. వేడుకలను కుటుంబ సమేతంగా..ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, డీజేలు వాడితే మరియు రోడ్లు పై వెళ్ళే వారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దన్నారు. సర్కిల్ వెంకటగిరి, బాలయ్యపల్లి, డక్కిలి ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకోవాలన్నారు...

# రాజస్థాన్ భక్తులకు మిస్సైన బ్యాగ్‌ను గుర్తించి అప్పగించిన తిరుచానూరు పోలీసులు

ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు



రాజస్థాన్ రాష్ట్రం నుంచి తిరుచానూరుకు దర్శనార్థం వచ్చిన భక్తులకు చెందిన బ్యాగ్ మిస్సవ్వగా..వారు తిరుచానూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే స్పందించిన తిరుచానూరు పోలీసులు అప్రమత్తంగా చర్యలు చేపట్టి తక్కువ సమయంలోనే మిస్సైన బ్యాగ్‌ను గుర్తించారు. ఆ బ్యాగ్‌లో ఉన్న నగలు, నగదు సహా అన్ని వస్తువులు యథాతథంగా భక్తులకు తిరిగి అప్పగించారు. పోలీసుల వేగవంతమైన స్పందన, నిజాయితీతో కూడిన సేవకు భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ.. తిరుచానూరు పోలీసులను అభినందించారు. భక్తుల భద్రతకు, వారి రక్షణకు తిరుచానూరు పోలీసులు ఎప్పుడూ ముందుంటారని ఈ సంఘటన మరోసారి రుజువు చేసింది...

# సేంద్రియ సాగు వైపు రైతుల అడుగులు....

**- వేలూరు గ్రామంలో కుమార్ సేంద్రియ వ్యవసాయ క్షేత్రానికి రైతుల క్షేత్ర సందర్శన**



ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :

మండలం లోని వేలూరు గ్రామంలో ఆదివారం కుమార్ సేంద్రియ వ్యవసాయ క్షేత్రంను రైతులు సందర్శించారు. సేంద్రియ ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం రైతులకు ఉపయోగకరంగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహకులు డాక్టర్ గంగాధరం మాట్లాడుతూ విచక్షణ లేకుండా రసాయన ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల భూమి ఆరోగ్యం దెబ్బతింటోందని, ఖర్చులు పెరిగి ఆరోగ్యమైన దిగుబడులు సాధించడం కష్టమవుతోందని అన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. బీజామృతం, జీవామృతం, ఘనజీవామృతం, జీవ క్రిమి-కీటక నాశినులు, నీమాసరం, బ్రహ్మాస్త్రం, అగ్నాసరం వంటి ద్రావణాలను రైతులే స్వయంగా తయారు చేసుకుని ఖర్చులు తగ్గించుకోవచ్చని వివరించారు. అలాగే వేరుశనగ సాగు చేస్తున్న రైతులు వేపపప్పు ద్రావణం, చేపలు-బెల్లం ద్రావణం పంటపై ఉపయోగిస్తే ఖర్చులు తగ్గి ఆరోగ్యమైన దిగుబడులు సాధించవచ్చని సూచించారు. క్షేత్ర యజమాని కుమార్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయాన్ని అందిపుచ్చుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. తన క్షేత్రంలో వివిధ పంటల సాగును చూపిస్తూ, ఆవుపేడ ఆధారంగా పంచతత్వ ఎరువుల తయారీని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఈ క్షేత్ర సందర్శన కార్యక్రమంలో నారాయణవనం, పిచ్చాటూరు, నాగలాపురం మండలాలకు చెందిన పలువురు రైతులు పాల్గొని సేంద్రియ సాగుపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

ప్రజాభూమి
జనరల్
సోమవారం, డిసెంబరు 29, 2025 10

# హిందువులందరూ ఒకటే తాటిపై నిలబడాలి

### హిందూ ధర్మం దేశంలో జన్మించిన ఒక ఆధ్యాత్మిక సంప్రదాయం
### హిందూ సమాజాన్ని మేల్కొల్పేందుకు హిందూ సమ్మేళనం
### పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కమలానంద భారతి

ప్రజాభూమి,పులివెందుల

హిందువులందరూ ఒకటే తాటిపై నిలబడాలని, హిందూ ధర్మం భారతదేశంలో జన్మించిన ఒక ఆధ్యాత్మిక సాంప్రదాయం అని శ్రీ భువనేశ్వర పీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కమలానంద భారతి అన్నారు. ఆదివారం స్థానిక రోటరీ పురం లో ఉన్న వాసవి ఫంక్షన్ హాల్ లో హిందూ సమ్మేళన నిర్వాహ సమితి సభ్యుల



కార్యక్రమానికి హాజరైన హిందూ బంధువులు

ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగాశ్రీ భువనేశ్వర పీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కమలానంద భారతిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పులివెందుల పట్టణం పురవీధులు కాషాయ జెండాలతో నిండిపోయాయి.ముందుగా స్థానిక పాత బస్టాండ్ వద్ద నుంచి హిందువు బంధువులు జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ పులివెందుల పురవీధు ల గుండా హిందూ సమ్మేళన కార్యక్రమం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి కమలానంద భారతి మాట్లాడుతూ ఎక్కువ హిందూ జనాభా ఉన్న దేశం భారతదేశం అన్నారు. భారతదేశంలో ఉండే హిందువులు ఒక్కసారి తామంతా హిందువులం అని గర్జిస్తే హిందువులకు ఎటువంటి సమస్యలు ఉండవన్నా రు. ఆలయాలలో దేవునికి ప్రాణం ఉంటుందని ప్రాణంతో ఉండే దేవుణ్ణి పూజించే ఏకైక మతం హిందూమతం మాత్రమే అన్నారు కొందరు నిజాయితీగా పూజలు చేస్తారని మరికొందరు దేవాలయ దర్శనం అలవాటు చేసుకోవడమే మరిచిపోయా రన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి హిందువు కర్తవ్యం అన్నారు. హిందూ సాంప్రదా యం ప్రకారం దేవాలయ దర్శనం నిజజీవితంలో ఒక భాగం కావాల న్నారు. హిందూ సమాజమును మేల్కొనేందుకు హిందూ సమ్మేళనం కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

హిందువులందరూ ఒకటే తాటిపై నిలబడాలి

హిందువులందరూ ఒకే తాటిపై నిలబడాలని హిందూ సమ్మేళనా కార్యక్రమానికి హాజరైన వక్తలు తపస్మి అకాడమీ కంటెంట్ డెవలప్మెంట్ హెడ్ కంచర్ల జాహ్నవి రెడ్డి, అనంతపూర్ విభాగ్ కార్యవాహ జగదీశ్వర ప్రసాద్, విశ్రాంత ఎంపీడీవో విజయ రాఘవ రెడ్డి లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నూరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశంలోని దాదాపు 81 వేల హిందూ సమ్మేళనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పాఠశాల యజమా న్యాలు బొట్టు, కాలికి పట్టీలు పెట్టుకోవద్దు అని విద్యార్థులకు సూచించినపుడు విద్యార్థులు తాము హిందూ సాంప్రదాయాన్ని గౌరవిస్తామని తాము బొట్టు పెట్టుకునే పాఠశాలకు వస్తామని ముక్తకంఠంతో చెప్పాలన్నారు. హిందూ సమాజాన్ని అనగదొక్కేందుకు కొందరు హిందూ మతాలను రెచ్చగొట్టి మన మధ్య విభేదాలను సృష్టిస్తున్నారని వారు గుర్తు చేశారు. అనంతరం ఈ హిందూ సమ్మేళన కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



పివిఎల్ సమావేశంలో మాట్లాడుతున్న పీఠాధిపతి కమలానంద భారతి



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ సోదరులు

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

హిందూ సమ్మేళన కార్యక్రమంలో సాంస్కృతిక సాంప్రదాయాలు అద్దం పట్టేలా విద్యాధరి, నారాయణ, పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అలాగే మహిళల కోలాటాలు నృత్యాలు ఆకర్షణగా నిలిచాయి.

# ఆపదలో ఉన్న వారికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేయూత నివ్వాలి

- మానవత మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు

ప్రజాభూమి, వేంపల్లె



ఆపదలో ఉన్న వారికి చేయూత నివ్వడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి సమీపంలో ఓ మతిస్థిమితం లేని, నడవలేని, అపస్మారక స్థితిలో ఉన్న ఓ మనిషిని గుర్తించి మానవతా సభ్యులు మానవత్వంతో ఆదరించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు చల్లా బాలాజీ, సుభాష్ సహాయంతో డాక్టర్ యోగీశ్వర బాబు ప్రభుత్వ ఆసుపత్రిలో తక్షణమే వైద్య చికిత్స చేయించారు. అనంతరం అతనికి స్నాన మాచరించి నూతన వస్త్రాలు ధరింపచేశారు. అనంతరం అతని వివరాలు సేకరించి వారి బంధువులకు సమాచారం చేరవేసి, అతనిని వారి బంధువుల చెంతకు చేర వేసేందుకు సహయ, సహకారాలు అందజేశారు. దీంతో పట్టణంలోని పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి చేయూత నివ్వడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ భవిష్యత్తులో ఇటువంటి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని యోగీశ్వర బాబు తెలిపారు.

## పనిభారం పెంచాలనే ఆలోచన విరమించాలి

- జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి
- ఏఐటియూసి నేతలు




ప్రజాభూమి, వేంపల్లె

కార్మిక ఉద్యోగుల వేతనాలు పెంచాలని కోరితే, వీటిని పట్టించుకోకుండా పనిభారం పెంచాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని ఏఐటియూసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ బాదుల్లా, ఏపి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు లు డిమాండ్ చేశారు. వచ్చేనెల 25, 26,27 తేదిల్లో కడపలో జరిగే జిల్లా మహాసభలకు సంబంధించి కరపత్రాలను ఆదివారం విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తుంటే భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం జరిగి ఏమి మిగలదన్నారు. ప్రభుత్వ రంగం బలపడితేనే పేద, మధ్య, బడుగు బలహీన వర్గాల కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రైవేట్ రంగా న్ని ప్రోత్సాహించే విధానాలపై యావత్ ప్రజానీకం సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను సమూలంగా మారుస్తూ పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తుందని మండిపడ్డారు. అంతేకాకుండా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం ప్రకారం బెనిఫిట్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బ్రహ్మం, బాలాజీ, నాగేశ్వరరావు, ఫకృద్దీన్, రత్నమయ్య, బాబ్జాన్, మల్లేష్, అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి ఏర్పాట్ల పై సమావేశం

సర్వాంగ సుందరంగా ఏర్పాట్లు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పులివెందుల పట్టణంలో కొలువై ఉన్న శ్రీ పద్మావతి సమేత వెంకటరమణ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఏర్పాట్ల సమావే శాన్ని ఆలయ అధ్యక్షుడు మిట్ట శ్రీహరి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్తర ద్వారం దాత బి విఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి వి సుబ్బా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈనెల 30వ తేదీ నాడు మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన చేపట్టబోవు పూజా కార్యక్ర మాలు, అన్న ప్రసాద కార్యక్రమాలు, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండాచర్యలు చేపట్టాలని వారు చర్చించారు.ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని భక్తులు దర్శించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. తెల్లవారుజామున నుండి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని కావలసిన క్యూలైన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ముక్కోటి ఏకాదశి పర్వదినాన బి వి సుబ్బారెడ్డి స్వామి వారికి గజమాల కావలసిన పూజ సామాగ్రి ఏర్పాటు చేయాలని ఆయనకు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్స్ పుల్లగూర గోవింద రాజా, కొప్పరపు సుబ్బారావు, మిట్ట కరుణాకర్, కుప్పం సురేష్ ,మిట్ట గోపాల్ , మిట్ట రామ్మోహన్రావు ,మిట్ట పద్మనాభం ,నక్క లక్ష్మీనరసింహ, ఆలయ ప్రధాన అర్చకులు వరదాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంకాలమ్మ తల్లికి ధనుర్మాస ప్రత్యేక పూజలు

ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అంకాలమ్మ తల్లి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం ధనుర్మాస ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్త మాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనా మార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటు వంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగ కుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు.

అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి సంబరాలు ముందే వచ్చాయా అనేలా పూర్వ విద్యార్థుల కలయిక

కష్టమొచ్చినా.నష్టమొచ్చినా తోడుగా నిలబడేది స్నేహబంధం

ప్రజాభూమి,పులివెందుల

సంక్రాంతి సంబరాలు ముందే వచ్చేయా అనే విధంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు పట్టణంలోని రింగ్ రోడ్ సమీపంలో ఉన్న విజయ గార్డెన్ లో రవీంద్రనాథ పాఠశాల (అంకాలమ్మ బడి)లో 1993- 94 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వపు విద్యార్థుల సమ్మేళన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి చదువుకునేటప్పుడు చేసిన చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. ఒకరునొకరు ఆలింగనం చేసుకుని, ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు.కష్టమొచ్చినా.నష్టమొచ్చినా తోడుగా నిలబడేది స్నేహబంధం అనే విధంగా ఒకరి సమస్యలు ఒకరు తెలుసుకొని పరిష్కార మార్గాలు వెతుకుతాం అని ప్రణాళికలు రూపొందించుకున్నారు. ప్రతి ఏటా పూర్వపు విద్యార్థులు కలుసుకొని స్నేహితులందరం సేవా కార్యక్రమా లను చేపట్టుదాం అని తీర్మానం చేశారు.

## ఘనంగా గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో షబ్బీర్ జన్మదిన వేడుకలు



ప్రజాభూమి, వేంపల్లె

తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం టిడిపి శ్రేణులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటివి మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతున్ని ప్రార్థించారు. టిడిపి క్యాడర్ బలోపేతానికి, పటిష్టతకు మహమ్మద్ షబ్బీర్ ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, మంజు, నరసింహ, జకీర్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## దోర్నాల ఎస్ఐ వెంకటరమణయ్యను సన్మానించిన కిరాణా,ఫ్యాన్సీ అసోసియేషన్

పెద్ద దోర్నాల ప్రజాభూమి

పెద్ద దోర్నాల మండలం, దోర్నాల కిరాణా,ఫ్యాన్సీ అసోసియేషన్ దోర్నాల ప్రెసిడెంట్ యక్కలి.యోగి నారాయణ సెక్రెటరీ మొగిలి. గుప్తాల ఆధ్వర్యంలో ఆదివారం ఎస్ఐ వెంకటరమణయ్యను పూలమాలలతోశాలువలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కిరాణా ఫ్యాన్సీ అసోసియేషన్ దోర్నాల ప్రెసిడెంట్ యక్కలి.యోగి నారాయణ,సెక్రెటరీ మొగిలి గుప్తా,మొగిలి లక్ష్మీనారాయణ రావి క్రింది సుబ్బారావు




నాగేంల్ల వెంకటేశ్వర్లు( వెంకీ)య క్కలి వాసు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన అపర భగీరధుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి

### 2025 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదు
### బీటెక్ రవి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిది:వైకాపా నాయకులు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల ప్రాంతానికి నీళ్లు తెచ్చిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దే అని, కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, నాగెళ్ల సాంబశివా రెడ్డి,బయపు రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, మాజీ చైర్మన్ రసూల్ లుఅన్నారు. ఆదివారం జగన్ క్యాంపు కార్యాలయంలో విలేక రుల సమావేశంలో వారు మాట్లాడుతూఈ ఏడాది వేముల, వేంపల్లి మండలాల్లో అక్రమ మైనింగ్ యథేచ్ఛగా సాగిందని,దాదాపు కోట్ల విలువ చేసే ముగ్గురాయిని రాత్రికి రాత్రే దోచుకొని కూటమి నాయకులు పంచుకోవడం జరిగింది అన్నారు. ఎక్కడ చూసిన జూదస్థావరాలు,దొంగతనాలు చివరకు ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం కూడా అక్రమంగా రవాణా చేసుకొని ప్రజాధనాన్ని దోపిడీ చేయడం జరుగుతోందన్నారు. 2025 వ సంవత్సరం సాక్షాత్తు కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన జాతీయ వైద్య కమీషన్ పులివెందుల మెడికల్ కళాశాల కు ఇచ్చిన 50 సీట్లను కూడా రద్దు చేసి తమ జేబులు నింపుకోవడానికి కళాశాలను ప్రైవేట్ పరం చేయాలని కూటమి ప్రభుత్వం చూస్తుందన్నా రు.కొన్ని వందల మంది రాయలసీమ విద్యార్థుల కడుపు కొట్టిన ఘనత కూటమి ప్రభుత్వం దే అన్నారు.ప్రజలకు తాగునీటి సరఫరా అనేది నిరంతర ప్రక్రియ, ప్రతి 6 నెలలకు ఒకసారి వైఎస్సార్ నిర్మించిన నక్కలపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి పంపింగ్ చేసే మోటార్ లు మరమ్మ త్తులు గురికావడం జరుగుతుందన్నా రు. మళ్లీ వాటిని పునరుద్ధరించడం సహజం వీటన్నిం టికి పరిష్కారంగా పులివెం దుల పట్టణం తో పాటు ప్రతి ఒక్క గ్రామానికి త్రాగు నీరు అందించాలనే ఉద్దేశంతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టడం జరిగిందన్నారు. ఆయన హయాం లో దాదాపు 60 శాతం పనులు, 90 శాతం మెటీరియల్ సరఫ రా చేసిన పులివెందుల ఇంటిగ్రేటెడ్ వాటర్ ప్రాజెక్ట్ ను 2025 సంవత్సరం లో కూడా పూర్తి చేయకపోవడం దురదృష్టకరమన్నారు.వైయస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన తరువాత అసలు అరటి పంట ధరలే పడిపోలేదు జగన్ రాజకీయ స్టంట్ అని ప్రెస్ మీట్ లోచెప్పిన నువ్వు ఇప్పుడు నార్త్ కు, జమ్ముకశ్మీర్ కు హార్టిక ల్చర్ అధికారులను పంపి ధరలు పెరిగేట్లు చేసినాము అని చెప్పడం నీ అవివేకానికి నిదర్శనం అన్నారు.ఈ 2025 వ సంవత్సరం లో టీడీపీ దళారుల చేతి వాటం వలన రైతులు ఏ పంట వేసిన మార్కెట్ లో ధరలు లేకపోవడం, ప్రభుత్వం నుంచి మద్దతు ధర లేకపోవడంతో అరటి, టమో టా, ఉల్లిపాయలను దిబ్బలు గా పడేసిన దుస్థితి వచ్చింది అని గుర్తు చేశారు . కొన్ని వేల హెక్టార్ లలో అరటి పంట నష్టం జరిగి రైతులు దిక్కుదోచని స్థితిలో ఉంటే ఈ ప్రభుత్వం కేవలం దెబ్బ తిన్న పంటను పరిశీలించే యాత్రలు తప్ప ఒక్క రూపాయి ఇవ్వలేదు అన్నారు.జగన్ మోహన్ రెడ్డి దాదాపు కోటి నలభై లక్షల రూపాయలు సొంత నిధులు రైతులకు అందించారు అని వారు గుర్తు చేశారు.పులివెందుల జెడ్పీ ఎన్నికల్లో ప్రజలను బయటకు రాకుండా వారి ఓట్లను పక్క నియోజకవర్గాల నుంచి వచ్చిన టీడీపీ రౌడీ మూకలతో అక్రమంగా దోపిడీ చేసుకుని ప్రజల నుంచి అప్రతిష్ట మూటగట్టుకోవడం జరిగింది వాస్తవం కాదా అన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి రైతులకు సంబంధించిన 15 లక్షల డబ్బులు తీసుకువెళ్తే వాటిని మీరు కట్టినామని చెప్పుకోవ డం ఎంత మటుకు వాస్తవమని, అతనితో మళ్ళీ రికవరీ చేయ కుండా ఉంటారా అని వారి ప్రశ్నించారు. టీడీపీ జెండాలు పీకారనే నెపం తో ముక్కుపచ్చలారని చదువుకునే మైనర్ బాలుర పైన పాశవికంగా ప్రవర్తించి వారిపై అక్రమంగా హత్యాయత్నం కేసులు పెట్టించి జువైనల్ కారాగారానికి పంపిన ఘటన ఈ ఏడాది లో జరిగింది అని వారు గుర్తు చేసారు .పాడా నిధులతో నిర్మితం అవుతూ మీరు అధికారం లోకి రాగానే అర్ధాంతరంగా ఆగిపోయిన భవనానికి బీటెక్ రవి మాటిచ్చావు నిధులు ఇప్పిస్తావు ఉద్ధరిస్తావు అనే 20 నెలలు గా వేచి చూసి బేజారెత్తి మళ్లీ ఎంపీ అవినాష్ రెడ్డి దగ్గరకి వస్తే గత నెల ఎంపీ నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు .గతం లో ఏమీ మాట్లాడావో ఇప్పుడు ఏం మాట్లాడుతున్నావో తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది అని వారు హెచ్చరించారు. బీటెక్ రవి నీ స్నేహి తుడు ఇచ్చిన స్క్రిప్ట్ చదివితే ప్రజల ముందు అపహాస్యం అవుతావని , సలహాలు ఇచ్చే నీ మిత్రుడు అన్ని విధాలా సంవృద్ధిగా ఉన్నా డంటే అది వైయస్ కుటుంబం చలువే అని వారు తెలియజేశారు. బీటెక్ రవి ఏదైనా మాట్లాడేటప్పుడు నిజానిజాలు తెలుసుకొని వాస్తవాలు మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు కార్తీక్, రవికుమార్, విజయ్ కుమార్, ఈశ్వరయ్య, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677